

19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

మంగళవారం 10-02-2026 పేజీలు : 24


# గ్లోబల్ సిటీగా విశాఖ

➤ దశాబ్ది కాలం తర్వాత నగరంలో ఐఎఫ్ఆర్, మిలాన్ విన్యాసాలు ➤ 60కి పైగా దేశాల నావికాదళాలు రాక ➤ 4 వేల మంది విదేశీ ప్రతినిధులు పాల్గొనే అవకాశం ➤ రూ.150 కోట్లతో నగర బ్యూటిఫికేషన్ పనులు



2వ పేజీలో




## పూర్వ వైభవం దిశగా విశాఖ ఉక్కు

- రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్



6వ పేజీలో

## టౌన్ ప్లానింగ్ అలసత్వంపై జిల్లా కలెక్టర్ తీవ్ర అసంతృప్తి

➪ ప్రజా సమస్యల పట్ల స్పందించే తీరు మారకపోతే చర్యలు తప్పవు

➪ పీజీఆర్ఎస్‌లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ హెచ్చరిక

➪ రెవెన్యూ క్లినిక్ కు 94, సాధారణ పీజీఆర్ఎస్ కు 289 వినతుల సమర్పణ




6లో

## పోర్ట్ లో పర్యటించిన శిక్షణలో ఉన్న ఐఏఎస్ లు




2వ పేజీలో

# ఆక్వా రంగానికి పెరిగిన గిరాకీ..



➪ ఊరటనిచ్చిన టారీఫ్ ల తగ్గింపు ➪ రొయ్యి ఎగుమతి దారులకు మేలు కానున్న నిర్ణయం ➪ అంతర్జాతీయ మార్కెట్ లో భారతీయ ఉత్పత్తులకు గిరాకీ ➪ 75శాతం వాటా కలిగి ఉన్న రాష్ట్ర ఆక్వా రంగం ➪ విశాఖ నుంచి కూడా భారీగా ఎగుమతులు ➪ జోరు అందుకున్న వ్యాపారం..!



2లో

## డయల్ యువర్ సీఎండీకి విశేష స్పందన

3లో



వినియోగదారులతో మాట్లాడుతున్న సీఎండీ ఇమ్మడి పృథ్వీతేజ్

# కబ్జా కోరల్లో విలవిలాడుతున్న మక్కువ

■ కోట్ల రూపాయల విలువ చేసే ఆర్ అండ్ బి స్థలాలు ఆక్రమణకు గురైన పట్టించుకునే నాథుడే కరువాయే.?

■ ఆస్తులు కబ్జాకు గురవుతున్న చోద్యం చూస్తున్న రోడ్లు భవనాలు శాఖ

■ ఓట్ల కోసం రాజకీయ నాయకులు కబ్జాదారులకు వత్తాసు (వార్త 3వ పేజీలో)



# ఆక్వా రంగానికి పెరిగిన గిరాకీ..

(పెద గంట్యాడ : మేజర్ న్యూస్)

ఏపీ ఆక్వా రంగానికి అమెరికా ప్రభుత్వం పెద్ద ఊరటనిచ్చింది. భారతీయ సముద్ర ఆహార ఎగుమతులపై ఇప్పటివరకు ఉన్న 25 శాతం టారిఫ్‌ను 18 శాతానికి తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందంలో భాగంగా తీసుకున్న ఈ నిర్ణయం మన రాష్ట్ర ఎగుమతిదారులకు, ముఖ్యంగా రొయ్యల రైతులకు ఎంతో మేలు కానుంది. గతంలో 25 శాతం టారిఫ్‌తో పాటు ఇతర అదనపు పన్నులు కలిపి మొత్తం 50 నుంచి 58 శాతం వరకు భారం పడేది. దీనివల్ల 2025 ఏప్రిల్ నుంచి నవంబర్ మధ్య కాలంలో ఎగుమతులు బాగా తగ్గిపోయాయి. ఎగుమతుల పరిమాణం 15 శాతం తగ్గి 2.01 లక్షల మెట్రిక్ టన్నులకు పడిపోయింది. ఎగుమతుల విలువ 6.3 శాతం తగ్గి 1.72 బిలియన్ డాలర్లకు పరిమితమైంది.ముఖ్యంగా ఫ్రోజెన్ ష్రింప్ (ఘనీభవించిన రొయ్యల) వ్యాపారం తీవ్రంగా దెబ్బతింది.ఇప్పుడు టారిఫ్ 18 శాతానికి తగ్గడంతో అంతర్జాతీయ మార్కెట్లో భారతీయ ఉత్పత్తులకు మళ్ళీ గిరాకీ పెరగనుంది. నిలిచిపోయిన కొత్త ఆర్డర్లు మళ్ళీ రావడం మొదలయ్యాయి.రాబోయే నెలల్లో ఎగుమతులు 10 నుంచి 15 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది.గతంలో 5 శాతానికి పడిపోయిన ప్రాసెసర్ల లాభాలు, ఇప్పుడు మళ్ళీ 7 నుంచి 8 శాతానికి చేరుతాయని అంచనా వేస్తున్నారు.దేశంలోనే సముద్ర ఆహార ఉత్పత్తిలో ఏపీ అగ్రస్థానంలో ఉంది. తాజా నిర్ణయంతో రాష్ట్రంలోని మత్స్యకారులు, ఆక్వా రైతులకు ఆదాయం స్థిరంగా ఉండనుంది. అలాగే కేంద్ర బడ్జెట్–2026లో ప్రాసెసింగ్ రంగానికి ఇచ్చిన రాయితీలు కూడా తోడవ్వడం ఈ రంగానికి అదనపు బలాన్ని ఇవ్వనుంది.అమెరికాతో పాటు చైనా, రష్యా, యూరోపియన్ యూనియన్ వంటి దేశాలకు కూడా మన ఎగుమతులు స్థిరంగా సాగనున్నాయి.మొత్తానికి ఈ ఏడాది దేశవ్యాప్తంగా సముద్ర ఆహార ఎగుమతులు 14–15 లక్షల మెట్రిక్ టన్నులకు చేరుతాయని ఎంపీకఈడీఏ అంచనా వేస్తోంది.

### ఆంధ్రా నుంచి అమెరికాకు ఎక్కువగా ఎగుమతులు..

అమెరికాకు ఆంధ్రప్రదేశ్ నుండి రొయ్యల ఎగుమతులు భారీగా జరుగుతున్నాయి. ఇది రాష్ట్ర ఆక్వా రంగంలో సుమారు 75 శాతం వాటాను కలిగి ఉంది. అయితే, 2025లో ట్రంప్ ప్రభుత్వం విధించిన అధిక సుంకాల (టారిఫ్‌లు) కారణంగా, ఎగుమతులు 80 శాతం వరకు తగ్గి, రైతులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొన్నారు. ఇటీవల 2026లో సుంకాలు 25 శాతం నుండి 18 శాతానికి తగ్గడంతో రొయ్యల ఎగుమతులు మళ్లీ పుంజుకుంటాయని, ఆక్వా రంగానికి ఊరట లభిస్తుందని ఆశిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాల్లోని సుమారు 10 లక్షల కుటుంబాలు ఈ రొయ్యల సాగుపై ఆధారపడి ఉన్నాయి. 2025లో అమెరికా ప్రభుత్వం విధించిన అదనపు టారిఫ్‌ల వల్ల ఆంధ్ర రొయ్యల ఎగుమతులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇదిలా ఉండగాఅమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకునేందుకు ఆస్ట్రేలియా, ఇతర దేశాల మార్కెట్లను కూడా పరిశీలిస్తున్నారు. 18 శాతం టారిఫ్ ఇప్పటికీ ఎగుమతులకు సవాలుగా ఉన్నప్పటికీ, ఈ తగ్గుదల ఆక్వా రంగానికి కొంత ఊపిరి పోసిందనే చెప్పొచ్చు.నిన్న మొన్నటి వరకు అంతర్జాతీయ మార్కెట్‌లో ఉన్న డిమాంతో.. మీసం మెలేసిన రొయ్యలు ఒక్కసారిగా దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొన్నాయి. విదేశీ మార్కెట్లలో గట్టి డిమాండ్‌తో, ఆకాశాన్ని తాకిన ధరలతో డాలర్ల వర్షం కురిపించిన ఆక్వా రంగం ఇప్పుడు సుంకాల తుఫాన్‌లో చిక్కుకుని ఊపిరి పీల్చుకోలేక ఇబ్బంది పడటం జరిగింది. భారత్– రష్యా చమురు ఒప్పందంపై అసంతృప్తిగా ఉన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎగుమతులపై 50 శాతం సుంకం విధించడంతో, ఆ ప్రభావం నేరుగా సముద్ర ఉత్పత్తుల రవాణాపై పడింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ పై ఈ ప్రభావం చూపింది.



### పుంజుకుంటున్న విశాఖ సముద్ర ఉత్పత్తుల రంగం..

మెరైన్ ఉత్పత్తుల ఎగుమతుల విభాగంలో విశాఖపట్నం పోర్టు దేశంలోనే వరుసగా రెండుసార్లు నెంబర్--1 స్థానాన్ని కైవసం చేసుకుంది. 2024 వాణిజ్య సంవత్సరంలో దేశవ్యాప్తంగా రూ.60,523.89 కోట్ల విలువైన 17.81 లక్షల మెట్రిక్ టన్నుల సముద్ర ఉత్పత్తులు ఎగుమతి కాగా, అందులో రూ.17,983 కోట్ల విలువైన 3.14 లక్షల మెట్రిక్ టన్నులు విశాఖ పోర్టు ద్వారా రవాణా కావడం విశేషం. గతేడాది ఇదే పోర్టు ద్వారా రూ.16,877 కోట్ల విలువైన 2.64 లక్షల మెట్రిక్ టన్నుల ఎగుమతులు జరిగాయి. మౌలిక వసతుల అభివృద్ధి, జెట్టీలు, కంటైనర్ టెర్మినల్ విస్తరణ, రవాణా ప్రాజెక్టులు శరవేగంగా జరుగుతుండటంతో ఎగుమతులను మరింతగా పెంచాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. కానీ, అమెరికా సుంకాల పెంపు ఆ ప్రగతికి పెద్ద అడ్డంకిగా మారింది. సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో అగ్రస్థానాన్ని దక్కించుకున్న విశాఖపట్నం పోర్టు, ఈ సుంకాల ప్రభావంతో ఆ స్థానాన్ని కోల్పోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. ముఖ్యంగా రొయ్యల ధరలు భారీగా పడిపోవడంతో ఎగుమతిదారులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఒకప్పుడు అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ పెరిగి, ధరలు రైతులకు, వ్యాపారులకు ఊపిరి పోసిన వేళ, ఇప్పుడు సుంకాల భారంతో ఆ ఉత్సాహం చల్లారిపోయింది.అయితే ఇప్పుడు టారిఫ్ ల తగ్గింపుతో విశాఖ నుంచి సముద్ర ఉత్పత్తులు రంగం మరింత పుంజుకోనున్నట్లు తెలుస్తుంది.

### టారిఫ్ లతో కుదేలైన రంగం..

మొదట 25 శాతం సుంకం విధించినప్పుడు అమెరికాలోని కొనుగోలుదారులు ఆ భారాన్ని భరించేందుకు సిద్ధపడ్డారు. అయితే, తాజాగా 50 శాతం సుంకం పెంపు ప్రకటించగానే వారు వెనక్కి తగ్గారు. దీంతో, ఎగుమతిదారులు స్థానికంగా రొయ్యల ధరలను తగ్గించక తప్పలేదు. సుంకాల ముందు వరకు 20 కౌంట్ రొయ్య కిలో ధర రూ.640 ఉండగా, తర్వాత రూ.590కు పడిపోయింది. 30 కౌంట్ రూ.470 నుంచి తగ్గి రూ.430--450 మధ్యకు, 40 కౌంట్ రూ.380 వరకు పడిపోయింది. వనామీ రొయ్య 100 కౌంట్ ధర రూ.240 నుంచి రూ.220కు తగ్గింది. సగటున కిలోకు రూ.40 తగ్గడం అంటే, టన్నుకు సుమారు రూ.4 లక్షల నష్టం అనే అంచనా వేస్తున్నారు.

### అక్వారంగానికి కలిసి వచ్చే అంశం..

ఒక కంటైనర్‌లో 16 టన్నుల రొయ్యలు ఎగుమతి అవుతుంటాయి. వీటి విలువ సుమారు రూ.1.28 కోట్ల వరకూ ఉంటుంది. గతంలో 5 శాతం సుంకం ప్రకారం ఎగుమతిదారులు రూ.6.40 లక్షలు చెల్లించేవారు. కానీ 50 శాతం సుంకంతో అది రూ.64 లక్షలకు పెరిగింది. ఇంత భారీ భారం భరించలేక ఎగుమతులు నిలిచిపోయాయి. వ్యాపారులు కూడా ఈ సుంకాల వల్ల తాము ఆర్థికంగా నిలబడలేకపోతున్నామని, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని ఉపశమన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం కూడా జరిగింది.ఈ పరిస్థితుల్లో, ఒకప్పుడు విశాఖ పోర్టును నెంబర్--1 స్థానంలో నిలిపిన ఆక్వా రంగం భవిష్యత్తు అనిశ్చితిలో పడింది. సుంకాల సమస్య పరిష్కారం కాకపోతే, రొయ్యలు మళ్లీ పాత కీర్తిని దక్కించుకోవడం కష్టమేనని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి. అయితే ఈ క్రమంలోభారతీయ సముద్ర ఆహార ఎగుమతులపై ఇప్పటివరకు ఉన్న 25% ఉన్న టారిఫ్ ను 18 శాతానికి తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం ఆక్వా రంగానికి కలిసి వచ్చే అంశంగా చెప్పుకోవచ్చు.

# గ్లోబల్ సిటీగా విశాఖ

**విశాఖపట్నం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** భారతదేశ రక్షణ సత్తాను ప్రపంచానికి చాటిచెప్పే మహోత్తర ఘట్టానికి విశాఖపట్నం వేదిక కాబోతోంది. దాదాపు దశాబ్దం కాలం తర్వాత, విశాఖ నగరం ఐఎఫ్ఆర్, మిలాన్, ఐయాన్ వంటి ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సదస్సులకు ఆతిథ్యమిస్తోంది. ఈ నెల 15 నుండి 25వ తేదీ వరకు వరుసగా జరగనున్న ఈ వేడుకల కోసం నగరం విద్యుత్ కాంతులతో మెరిసిపోనుంది, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త పర్యవేక్షణలో వీఎంఆర్‌డీఏ, జీవీఎంసీ యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నాయి. విశాఖను కేవలం పరిశ్రమలకే కాకుండా, అంతర్జాతీయ పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ సుందరీకరణ పనులు సాగుతున్నాయి.

### రూ. 150 కోట్లతో బృహత్తర సుందరీకరణ

ఈ అంతర్జాతీయ స్థాయి ఈవెంట్ కోసం దాదాపు రూ. 150 కోట్ల భారీ బడ్జెట్‌తో నగర ముఖచిత్రాన్ని మారుస్తున్నారు. ఇందులో సింహభాగం మౌలిక వసతుల కల్పనకే కేటాయించారు. విమానాశ్రయం నుండి నగరం లోపలికి వచ్చే ప్రధాన మార్గాలు, నేవల్ బేస్ పరిసరాలు, బీచ్ రోడ్డు ఆధునీకరణ కోసం సుమారు రూ. 60 నుండి 70 కోట్లు ఖర్చు చేస్తున్నారు. నగరంలోని ప్రధాన కూడళ్ల అభివృద్ధి, ఐలాండ్ల సుందరీకరణ, ఫుట్‌పాత్‌ల మరమ్మత్తుల కోసం మరో రూ. 20 కోట్లు వెచ్చిస్తున్నారు. విదేశీ ప్రతినిధులు, ప్రముఖులు ప్రయాణించే మార్గాలన్నీ ఇప్పుడు సరికొత్త హంగులతో మెరిసిపోతున్నాయి.

### వెలుగుల నగరి - పచ్చదనానికి పెద్దపీట

నగరానికి వచ్చే అతిథులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు విద్యుత్ దీపాలంకరణ మరియు గ్రీనరీ పై ప్రత్యేక దృష్టి సారించారు. బీచ్ రోడ్డులోని విద్యుత్ స్తంభాలకు ప్రత్యేక ఎల్ఈడీ లైటింగ్, ఫ్లై ఓవర్ల కింద, పార్కులలో డైనమిక్ లైటింగ్ సిస్టమ్ కోసం సుమారు రూ. 20 కోట్లు ఖర్చు చేస్తున్నారు. రాత్రివేళ విశాఖ సాగరతీరం ఒక స్వర్గధామాన్ని



తలపించనుంది. రూ. 10 కోట్లతో విమానాశ్రయం డివైడర్ల నుండి ఐఎన్ఎస్ కురుసుర వరకు రంగురంగుల పూల మొక్కలు, విదేశీ రకాల గడ్డిని ఏర్పాటు చేస్తున్నారు. ఫ్లై ఓవర్ పిల్లర్లకు వర్టికల్ గార్డెనింగ్ అలంకరించి నగరానికి సరికొత్త లుక్ తెచ్చారు.

### పర్యాటక ప్రాంతాల ఆధునీకరణ

విశాఖలోని ఐకానిక్ పర్యాటక ప్రాంతాలైన కైలాసగిరి, కురుసుర సబ్‌మెరైన్ మ్యూజియం, టీయూ--142 విమాన మ్యూజియంలను మరింత ఆకర్షణీయంగా మార్చారు. పర్యాటకుల సౌకర్యార్థం రూ. 10 కోట్లతో పారిశుధ్య పనులు, అత్యాధునిక మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారు. తీరం వెంబడి చెత్త పేరుకుపోకుండా ఉండేందుకు ప్రత్యేకంగా బీచ్ క్లీనింగ్ మెషీన్లను రంగంలోకి దించారు. ఈ పనులన్నింటినీ వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ స్వయంగా పర్యవేక్షిస్తూ అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారు. ఈ విన్యాసాల ద్వారా విశాఖకు లభించే అంతర్జాతీయ గుర్తింపు పర్యాటక రంగాన్ని ఊతమిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# పోర్ట్ లో పర్యటించిన శిక్షణలో ఉన్న ఐఏఎస్ లు




**విశాఖపట్నం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** వింటర్ స్టడీ టూర్‌లో భాగంగా 2025 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ శిక్షణా బృందం సోమవారం విశాఖపట్నం పోర్ట్ ను సందర్శించారు.శిక్షణలో ఉన్న అధికారులను పోర్ట్ అధికారులు హృదయపూర్వకంగా స్వాగతించి, పోర్ట్ ఆధునిక మౌలిక సదుపాయాలు మరియు నిర్వహణా సామర్థ్యాలను వివరించారు.ఈ సందర్భంగా మౌలిక సదుపాయాలు మరియు కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యం ఆధునీకరణ మరియు యాంత్రీకరణ కార్యక్రమాలుకవర్డ్ స్టోరేజ్ సదుపాయాలుసోలార్ పవర్ ప్లాంట్ మరియు పరిశ్రమల కోసం ఎస్టీపీ ద్వారా స్థిరమైన నీటి శుద్ధి వ్యవస్థపెట్టుబడి అవకాశాలు ఇటీవల అభివృద్ధి చేసిన అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్ మరియు ట్రక్ పార్కింగ్ టెర్మినల్ వీపీఏ ద్వారా దిగుమతి--ఎగుమతి కార్యకలాపాలను మెరుగుపరచే అవకాశాలు వివరించారు పోర్ట్ లో జరుగుతున్న కార్యక్రమాలను సమగ్ర సమాచారాన్ని అందించినందుకు, అలాగే పోర్ట్ యాజమాన్యం ఇచ్చిన ఆతిథ్యానికి ట్రైనీ ఐఏఎస్ లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో వీపీఏకి చెందిన విభాగాధిపతులు మరియు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో విలవిలాడుతున్న మక్కువ

- ప్రధాన రోడ్డు విస్తరణ ముందు 100 అడుగులు అన్నారు.? ఇప్పుడు 80 అంటున్నారు.?
- ఖాళీ స్థలాలపై గద్దల్లా వాలిపోతున్న ఆక్రమణదారులు
- సువర్ణముఖి నది నుండి బైర సాగరం వరకు అన్ని ఆక్రమణలే ..?
- అధికార పార్టీ జెండా పట్టుకొని ఆక్రమణ లకు తెరలేపుతున్న చోటా నాయకులు
- మక్కువ ప్రధాన రహదారి విస్తరణంలోనైనా ఆక్రమణలు తొలగిస్తారా.?
- సిపిఎం నాయకులు తుది వరకు పోరాటం సాగిస్తారా..?



**మక్కువ, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా ,సాలూరు నియోజకవర్గం రాజకీయ భవిష్యత్తుకు మూల స్తంభమైన మక్కువ మండల కేంద్రం కబ్జాదారుల కోరల్లో విలవిలాడుతుంది. గట్టు , పుట్ట, చెట్టు , చెరువు, రోడ్డు అన్న తేడా లేకుండా ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ ఆక్రమణదారులు గద్దల్లా వాలిపోయి ఆక్రమించుకు పోతున్నారు. మండల కేంద్రమైన మక్కువలో ఇటు సువర్ణముఖి నదీ గర్భం, అటు బైరసాగరం చెరువు గర్భం తప్ప.! దాదాపు అంతా ఆక్రమణకు గురైందనే చెప్పక తప్పదు.! కబ్జాదారులు అతి తెలివి



ప్రదర్శిస్తున్నారు. ఏ పార్టీ అధికారులో ఉంటే.? ఆ జెండా పట్టుకొని అతి విలువైన ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుంటూ పోతున్నారు. నిన్న మొన్నటి వరకు వైసిపి జెండా పట్టారు. నేడు తెలుగుదేశం జెండా పట్టి ఆక్రమ లకు తెగబడుతున్నారు. ఓట్ల కోసం రాజకీయ నాయకులు వారి ఆక్రమణలకు వత్తాసు పలుకుతున్నారు. ఇలా పోతే మరి కొద్ది రోజులకి మండల కేంద్రంలో గోవు పాదం అంతా ప్రభుత్వ స్థలం కూడా కనిపించడం కష్టమేనని పలువురు రాజకీయ మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.! ప్రస్తుత మక్కువ రాజకీయ ముఖ చిత్రాన్ని పరిశీలిస్తే.? గత కొన్నేళ్లగా అభివృద్ధికి నేర్చుకొని రోడ్లు భవనాల శాఖ పరిధిలో గల మక్కువ ప్రధాన రహదారి విస్తరణకు మంత్రి గుమ్మడి సంధ్యారాణి చొరవతో 2.65 కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయి. స్థానిక మజ్జి గౌరమ్మ అమ్మవారి గుడి నుండి సువర్ణముఖి నది వంతెన వరకు రోడ్డు నిర్మాణం తో పాటు విస్తరణ పనులకు మంజూరైన నిధులతో చేపట్టాల్సి ఉంది. నిధులు మంజూరు కావడం తో అధికార పార్టీ నాయకులు తమ ప్రాపకాన్ని పెంచుకునేందుకు ప్రయత్నించడంలో తప్పు లేదు. అయితే స్థానిక మక్కువ చెముడు రోడ్డు జంక్షన్ నుండి వంతెన వరకు 100 అడుగులు మేరకు రోడ్డు విస్తరణ చేపడుతున్నట్టు ముందుగానే ప్రకటించడం జరిగింది. మిగిలిన తూర్పు వైపు 60 అడుగులని ప్రకటించేశారు. ఈ నేపథ్యంలో పడమరకు వంద అడుగులు, తూర్పుకు 60 అడుగులు రోడ్డు విస్తరణ పై అప్పటికే పలు ఆరోపణలు బహిర్గతమయ్యాయి.

ఇంతలో మంత్రి సంధ్యారాణి ఈనెల 7వ తేదీ శనివారము నాడు మక్కువ ప్రధాన రహదారి విస్తరణకు శంకుస్థాపన ముహూర్తం ఖరార్ చేశారు. పడమరకు సుమారు 52 ఏళ్ల క్రితం రోడ్లు భవనాల శాఖ కొనుగోలు చేసిన స్థలాలో బడా వ్యాపారులు కబ్జా చేసేసి అతి ఖరీదైన భవంతులను నిర్మించుకొని ఉన్నారు. పడమరకు రోడ్లు భవనాల శాఖ కు సంబంధించిన స్థలం 100 అడుగుల పైబడి ఉండడంతో విస్తరణలో భాగంగా 100 అడుగులు చేపడుతున్నట్టు ముందుగా ప్రకటించారు. తీరా శంకుస్థాపనికి ముందు రోజైన శుక్రవారం నాడు పడమర వైపు రోడ్ల భవనాల శాఖ స్థలాలను ఆక్రమించుకొని, అతి ఖరీదైన భవనాలు నిర్మించుకున్న బడా వ్యాపారులు తమ విన్నపాలను మంత్రికి విన్నవించుకోవడంతో పడమర వైపు 100 అడుగుల పైబడి రోడ్డు భవనాల శాఖ స్థలం ఆక్రమంలో ఉన్నప్పటికీ , 20 అడుగులు మేరకు ఆక్రమణదారులకు విడిచిపెట్టి, వారి వ్యాపారాలు దెబ్బతింటాయన్న నెపంతో 80 అడుగులకు కుదించారు. ఈ ప్రకటనపై మక్కువ మండల ప్రజలతోపాటు మండలంలో అనేక గ్రామాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకొని భవనాలతో పాటు షాపులో నిర్మించుకున్న వారిపై కనికరం చూపించడం పై విమర్శలు వర్షం గుప్పిస్తున్నాయి. గత ప్రభుత్వం హయంలో కూడా ఇదే రోడ్డు విస్తరణతో పాటు నిర్మాణానికి 7 కోట్ల రూపాయలు మంజూరైన సంగతి అందరికీ తెలిసిందే.! అప్పట్లో స్థానిక మజ్జి గౌరమ్మ గుడి నుండి సువర్ణముకి వంతెన వరకు 100 అడుగులు రోడ్డు నిర్మించేందుకు రోడ్ల భవనాల శాఖ తోపాటు రెవెన్యూ శాఖ మార్కింగ్ కూడా చేయడం జరిగింది. తదుపరి ప్రభుత్వం మారడంతో మక్కువ ప్రధాన రహదారికి మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రత్యేక దృష్టి సారించడంతో నిధులు మంజూరు చేశారు. కానీ రోడ్డు విస్తరణ చేపట్టడంలో ప్రభుత్వ భూమిని కబ్జాదారులకు విడిచిపెట్టడంపై విమర్శలు చక్కర్లు కొడుతున్నాయి. ఇకపోతే తూర్పుకు 60 అడుగులు, పడమరకు 80 అడుగులు నిర్ణయంపై కూడా విమర్శలు, ఆరోపణలతో పాటు వ్యతిరేకత ఆజ్యం పోసుకుంటుంది. తూర్పు వైపు తెలుగుదేశం పార్టీ నాయకుల గృహాలు ఉండడంతో ఈ విధమైన నిర్ణయం తీసుకున్నారన్న ఆరోపణలను అధికార పార్టీ నాయకులు మూట కట్టుకున్నారు. ప్రధానంగా డాక్టర్ వి మల్లేశ్వరరావు , చోడవరపు రామకృష్ణ గృహాలను రోడ్డు విస్తరణ నుండి తప్పించేందుకే తూర్పుకు 60 అడుగులు కుదించారన్న ఆరోపణలు నాయకులు మూట కట్టుకున్నారు. అంతేకాదు కొలతల్లో కూడా వ్యత్యాసాలు చూపించారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా.. ఓట్ల రాజకీయం కోసం కబ్జాదారులకు వత్తాసు పలకడం భవిష్యత్ తరాలకు నష్టాల దారిని చూపించే వాళ్ళమవుతామని పలువురు రాజకీయ మేధావులు సూచిస్తున్నారు.

## గంటాను కలిసిన సింహాచలం ఈఓ

**విశాఖపట్నం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** సింహాచలం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన జె. వెంకట్రావు సోమవారం ఎంవీపీ కాలనీలోని నివాసంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును మర్యాద పూర్వకంగా కలిశారు. సింహాచలం దేవస్థానం అభివృద్ధికి నిర్దిష్ట ప్రణాళిక సిద్ధం



చేయాలని ఈ సందర్భంగా గంటా పేర్కొన్నారు. ఏప్రిల్ 20 న జరగబోయే స్వామి వారి చందనోత్సవంలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పక్కా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేదపండితులు మంత్రోర్చనలతో ఎమ్మెల్యేను ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు. ఆలయ ఏఈఓ తిరుమలేశ్వరరావు, ప్రధాన అర్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## తోట గరువు లో చేపల మార్కెట్ కు శంకుస్థాపన

– ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



**ఆరిలోవ, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,10 వ వార్డు సమీపంలో గల తోట గరువు రైతు బజార్ పక్కన చేపల మార్కెట్ కు విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు సోమవారం 10వ వార్డ్ కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్, 13 వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ ,రాష్ట్ర పార్టీ ఆర్గనై?జింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సుమారు 63 లక్షలు రూపాయల జీవీఎంసీ నిధులతో చేపల మార్కెట్ కు శంకుస్థాపన చేసామని తెలిపారు. ఆరిలోవ ప్రాంత ప్రజలు చేపల కోసం దూరంగా వెళ్లవలసి వస్తుందని పరిసర ప్రాంతాల ప్రజలకు దగ్గరగా ఉండాలనే తలంపుతో ఇక్కడ ఏర్పాటు చేయవలసి వచ్చిందని అంతేకాక ఎప్పటినుంచో ఆరిలోవ పరిసర ప్రాంతాల్లో రోడ్డు పక్కన చేపల అమ్ముకునే వారికి అక్కడ షాపులు కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 10 వ వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, 9 వ వార్డు ఇంచార్జి బుడుమూరి గోవింద్ , 11వ వార్డు ఇంచార్జి రాగతి అచ్యుత రావు ,11 వ వార్డు అధ్యక్షులు ము గడ రాజారావు, 11 వార్డు టిడిపి నాయకులు కాకి గంగరాజు, 12 వ వార్డు ఇంచార్జి ఒమ్మి అప్పలరాజు , 13 వ వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, 13 వ వార్డు ఇంచార్జి పాత్ర కొండ ధర్మారావు, జిల్లా నాయకులుఒమ్మి పోలరావు, మొది అప్పారావు, మద్దిల రాజేష్, పేపర్ నాయుడు,మహిళా నాయకులు, కుందూరు కొండమ్మ, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ సీఎండీకి విశేష స్పందన

– ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి



**విశాఖపట్నం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) ప్రారంభించిన డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి తెలిపారు. సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం ఉదయం డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ కార్యక్రమాన్ని నిర్వహించారు. 48 మంది వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను నేరుగా సీఎండీ దృష్టికి తీసుకువచ్చారు. ఇందులో ప్రధానంగా విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు, రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటులో ఇబ్బందులు, ట్రాన్స్ఫార్మర్ల మార్పిడిలో జాప్యం, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల ఎస్టిమేషన్లు, విద్యుత్ లైన్ల మార్పు, విద్యుత్ బిల్లులు, విద్యుత్ లైన్లు స్తంభాల మార్పిడి, విద్యుత్ స్తంభాలపై వైర్లు వేలాడుతుండడం, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, తదితర సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా సీఎండీ పృథ్వీతేజ్ మాట్లాడుతూ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ కార్యక్రమం ద్వారా వచ్చిన సమస్యలు త్వరితగతిన పరిష్కారం అయ్యేంత వరకు కార్పొరేట్ కార్యాలయ అధికారులు పర్యవేక్షిస్తారన్నారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్ 1912 కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు 9493681912 కు చాట్ చేయడం ద్వారా కూడా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు టి.వి.సూర్యప్రకాష్, టి.వనజ, ఎస్.హరిబాబు, సీజీఎం వి.విజయలలిత, జీఎం ఎం.ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్మర్ కు అభినందన



**భీమిలి, ఫిబ్రవరి 09, మేజర్‌న్యూస్:** నేపాల్ లో జరిగిన అంతర్జాతీయ స్విమ్మింగ్ పోటీల్లో మూడు బంగారు పతకాలను గెలుచుకున్న చింతపల్లి అనితను గంటా శ్రీనివాసరావు సోమవారం జీవీఎంసీ భీమిలి జోనల్ కార్యాలయంలో అభినందించారు. భవిష్యత్ లో మరిన్ని అంతర్జాతీయ స్థాయి పతకాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.




# భూసంబంధిత సమస్యలను రెవిన్యూ క్లినిక్ ద్వారా సత్వరమే పరిష్కరించాలి

**- పి జిఆర్.ఎస్ కు-131, రెవెన్యూ క్లినిక్ కు- 197 అర్జీలు - డి.అర్వో వై.సత్యన్నారాయణ రావు**



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 09, మేజర్‌న్యూస్:** భూ సంబంధిత సమస్యలను రెవిన్యూ క్లినిక్ ద్వారా సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని. పి జి ఆర్ ఎస్ కు వచ్చే అర్జీదారుల సమస్యలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని వివిధ శాఖల జిల్లా అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యన్నారాయణ రావు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం-1 , 2 లో నిర్వహించిన పి.జి.అర్.ఎస్, రెవెన్యూ క్లినిక్ ల కార్యక్రమలలో జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారాయణ, ఎన్ ఎ ఓ బి, బి జె యు ఆర్ ఎస్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు రామమణి లు జిల్లాలో వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి తీసుకున్న అర్జీల గూర్చి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. అదేవిధంగా డివిజను, మండల, గ్రామ స్థాయిలలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి సంబంధిత అధికారులు హాజరయి ఆయా స్థాయిలోనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారులు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించి ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని ధరఖాస్తుల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించాల ని సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతి రోజు పర్యవేక్షణ చేయాలని, గడువులోపల చర్యలు తీసుకోవాలని తెలిపారు. కలెక్టరేట్ లో నిర్వహించిన పి.జి.అర్.ఎస్ లో 131 మరియు రెవిన్యూ క్లినిక్ లో 197 అర్జీలు మొత్తం 328 అర్జీలు స్వీకరించడం జరిగిందని డి. అర్వో తెలిపారుకార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి, బి జె ఆర్ ఎస్, ఎన్ ఎ ఓ బి, ప్రత్యేక ఉప కలెక్టర్లు ఎస్ సుబ్బలక్ష్మి, మనోరమ, రామ మాణి, మెప్మా, ఐ సి డి ఎస్, కె సరోజినీ, సూర్య లక్ష్మి, జిల్లా ఎక్సయిజ్ అధికారి వి సుదీర్, జిల్లా రవాణా శాఖ అధికారి జి మనోహర్, జిల్లా సర్వే మరియు భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజా తదితరులు పాల్గొన్నారు

# అనకాపల్లి అభివృద్ధి కోసం అధికారులతో ఎమ్మెల్యే కొణతాల ప్రత్యేక సమావేశం



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** అనకాపల్లి అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమిస్తున్న మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ. అనకాపల్లి నియోజకవర్గ అభివృద్ధి పై ప్రభుత్వ అధికారులతో సమీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అందుబాటులో ఉన్న అన్ని ప్రభుత్వ నిధులు ఉపయోగించి నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన పనులు చేయాలని అధికారులను కోరారు. ఎమ్మెల్యే తో సమావేశమైన వారిలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి తదితరులు ఉన్నారు.

# టీచరుగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్



**మునగపాక, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** మండలం లో పాటిపల్లి గ్రామంలో కస్తూరిబాయ.గురుకుల ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసి,విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం, సమాజంపై అవగాహన, పరీక్షలు రాయడంలో మెళుకువలు, చేతి దస్తూరిపై అవగాహన కల్పించిన నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాటిపల్లిలో కస్తూరిబాయ్ గురుకుల పాఠశాల పాఠశాలలను తనిఖీ చేశారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు లేకుండా చూసుకుని విద్యార్థులతో వారు చదివే విధానాన్ని,ప్రతీ సబ్జెక్ట్ పై వారికున్న జ్ఞానాన్ని,పట్టుని మూల్యాంకనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థి దశలో ఉన్నప్పటి నుండే సమాజం, దేశం,తమ భవిష్యత్ పై బాధ్యతలను అలవరుచుకోవాలన్నారు. ముఖ్యంగా తరగతి గదిలో కూర్చున్నప్పటి నుంచి టీచర్లు చెప్పే పాఠాలు, సామజిక అంశాలపై ప్రశ్నలు తయారుచేసుకుని, టీచర్లతో వాటికి సమాధానాలను తెలుసుకుని చర్చించాలన్నారు. అదే విధంగా ప్రతీ విద్యార్థి చేతి దస్తూరిని వృద్ధి పరిచుకోవాలని,చేతి దస్తూరి బాగున్నట్లైతే పరీక్షలలో మరిన్ని మార్కులు సాధించవచ్చని తెలిపారు.10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు తొందరలో పరీక్షలు సమీపిస్తునున్నందున సంశీలులై ఉండాలని సూచించారు. అనంతరం పాఠశాలలలో జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశిలించి, విద్యార్థులతో నాణ్యమైన ఆహారాన్ని మెనూకు తగ్గట్టుగా ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్.ఈ.ఓ లు,ప్రధాన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి అండగా మండల నాయకులు గ్రామస్తులు సిఐటియు నాయకులు ధర్నా




**అచ్చుతాపురం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం ఎర్రవరం గ్రామానికి చెందిన వ్యక్తి లు అమూల్ డైరీ ప్రమాదం జరిగింది అప్పికొండ సాయి , మృతి చెందడం జరిగింది రావడ శ్రీను, హాస్పిటల్లో వైద్యం చేస్తున్నారు న్యాయం చేయాలని ఎర్రవరం గ్రామ ప్రజలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున అమూల్ డైరీ వద్దకి చేరుకోవడం జరిగింది రోడ్డు బ్లాక్ చేసి ఆందోళన చేయడంతో స్థానిక సిఐ ఎస్ ఐ మండల గ్రామ నాయకులు పెద్దలు గ్రామ సర్పంచ్ రాము జనసేన నాయకులు భాస్కర్ రావు టిడిపి నాయకులు కనకారావు గ్రామ యువజన సంఘం నాయకులు నానాజీ మాజీ ఆర్మీ హనుమంతరావు వైసీపీ మండల అధ్యక్షులు దేశం శెట్టి శంకర్రావు జనసేన నాయకులు ప్రకాశరావు పప్పల రమణ సిఐటియు నాయకులు రాము దళిత నాయకులు లక్ష్మణరావు అమ్ములు డైరీ యాజమాన్యంతో చర్చిలు చేయడంతో ఒప్పందం ప్రకారంగా నష్టపరహారం 15 లక్షలు ప్రకటించడం జరిగింది ముందుగా అమూల్ డైరీ దగ్గర చేరుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేయడంతో చుట్టుపక్కల గ్రామాల ఉన్న ప్రజలు బాధిత కుటుంబాలకు భరోష్ గా నిలవడంతో సిఐటియు మండల కన్వీనర్ కూండ్రపు సోము నాయుడు కుటుంబ లు బాధితులు ప్రజలు పోరాటాల ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయి కొనియాడారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు అఖిలపక్ష నాయకులు పాల్గొనడం జరిగింది.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి, మరొకనికి తీవ్ర గాయాలు

**- అమూల్ డెయిరీ వద్ద బైక్ ని బలంగా ఢీకొన్న పాల వ్యాన్ అచ్యుతాపురం - పూడిమడక రోడ్డును బైటాయించి ఆందోళన చేస్తున్న ఎర్రవరం గ్రామస్థులు**






**అచ్యుతాపురం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం-పూడిమడక రోడ్డులో కోనెంపాలెంవద్ద గల అమూల్ డెయిరీ వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతిచెందగా మరో వ్యక్తి తీవ్రంగా గాయపడి ప్రాణాలతో పోరాడుతున్నాడు. సీఐ చంద్రశేఖర్ తో పాటు స్థానికులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఎర్రవరం గ్రామానికి చెందిన అప్పికొండ సాయి (26), రావాడ శ్రీను బ్రాండిక్స్ ఆవరణలో గల టీజే కర్మాగారంలో పనిచేస్తున్నారు. వీరిరువురూ ఆదివారం బి షిఫ్ట్ కి వెళ్లారు. రాత్రి పది గంటలకు విదులు ముగించుకొని రావాలి. అయితే ఎర్రవరంలో ఆదివారం రాత్రి స్నేహితుని పుట్టిన రోజు వేడుకలుండటంతో గంటముందు కర్మాగారం ప్రతినిధి నుంచి అనుమతి తీసుకొని బైక్ పై ఎర్రవరం వస్తుండగా అమూల్ డెయిరీ వద్ద పాలవ్యాన్ వీరిని బలంగా ఢీకొంది. సాయి బైక్ నడుపుతుండగా శ్రీను వెనక కూర్చున్నాడు. డెయిరీ వద్ద ఎడమవైపు నుంచి పాలక్యాసులతో వస్తున్న వ్యాను కుడివైపుకు ఒకేసారి మలుపు తిప్పాడని, అదే సమయంలో కర్మాగారం నుంచి వస్తున్న వీరి బైక్ ని బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. విషయం తెలిసిన వెంటనే ఎస్ఐ వెంకటరావు సంఘటనా స్థలానికి వెళ్లి తీవ్రంగా గాయపడిన వారిలో ఒకరైన శ్రీనుని 108లో అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించగా తీవ్రంగా రక్తస్రావం అయిన సాయిని స్థానిక ప్రవేటు ఆసుపత్రికి ప్రథమచికిత్స నిమిత్తం తీసుకువెళ్లారు. సాయి పరిస్థితి విషమించటంతో ప్రవేటు అంబులెన్స్ లో అనకాపల్లి తీసుకువెళ్తుండగా మార్గమధ్యంలో చనిపోయాడని ఆయన తెలిపారు అమూల్ డెయిరీ వద్ద ఎర్రవరం గ్రామస్థులు ఆందోళన పాలవేన్ డ్రైవర్ నిర్లక్ష్యంవల్లే తమ గ్రామానికి చెందిన ఒకరు మృతిచెందగా, మరోకరు ప్రాణాలతో పోరాడుతున్నాడని ఎర్రవరం గ్రామస్థులు ఆదివారం రాత్రి నుంచి డెయిరీ వద్ద ఆందోళనకు దిగారు. మృతుడు సాయి. కేవలం తన సంపాదన పైనే తల్లి. చెల్లిని పోషిస్తున్నాడు. సాయి తండ్రి చనిపోవటంతో సాయి సంపాదన తోనే కుటుంబం నెట్టుకొస్తున్నారు. భర్త చనిపోవటం, కొడుకు రోడ్డు ప్రమాదంలో మరణించటంతో తాము రోడ్డున పడ్డామని మృతుని తల్లి పద్మ కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది. తీవ్రంగా గాయపడి మృత్యువుతో పోరాడుతున్న శ్రీనుకి భార్య ఒక కుమార్తె ఉంది. ప్రస్తుతం శ్రీను భార్య గర్భంతో ఉంట దీంతో ఈ కుటుంబీకులు కూడా తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ చంద్రశేఖర్ తెలిపారు..

# సూర్య విజయనగరం

## ప్రశాంత జీవనం కోసం రాజయోగ మెడిటేషన్



**చీపురుపల్లి ఫిబ్రవరి 9 (మేజర్ న్యూస్) :** రాజయోగ మెడిటేషన్ సాధనతో ప్రశాంత జీవనం సాధ్యమవుతుందని బ్రహ్మకుమారీస్ ఉమ్మడి జిల్లా ఇన్‌ఛార్జి అన్నపూర్ణ పేర్కొన్నారు. పట్టణంలోని బ్రహ్మకుమారీస్ సేవా కేంద్రంలో శివజయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె మాట్లాడుతూ మనుషులలో పేరుకు పోయిన వికారాలు, వ్యసనాలు, ఒత్తిడి, అశాంతి దుఃఖం దూరం కావాలంటే ఆధ్యాత్మికతతో పాటు సహజ రాజయోగం సాధన చేయాల న్నారు. శివరాత్రి ఆధ్యాత్మిక రహస్యాన్ని వినిపించారు. కేక్ కత్తిరించి, పరమాత్ముని జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో చీపురుపల్లి బ్రహ్మకుమారిస్ కేంద్రం ఇంచార్జ్ బి.కె.శాంతి, బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు.

## తాగునీరు ఎద్దడి నివారణకే క్రాస్ ప్రోగ్రాం : ఏఈ శివబాబు



మెరకముడిదాం ఫిబ్రవరి 9 మేజర్ న్యూస్. రానున్న వేసవి కాలంలో ప్రజల మంచి నీటి దాహార్తిని తీర్చేందుకు సమ్మర్ క్రాస్ ప్రోగ్రాంను ఈ ఏడాది ముందుగానే ప్రారంభించారు. సమ్మర్ క్రాస్ ప్రోగ్రామును మండల మంచినీటి సరఫరా విభాగం ఏఈ శివ బాబు సోమ వారం చినబంటుపల్లిలో ప్రారం భించారు. మండలంలో 29 పంచాయితీలలో ఆయా షెడ్యూలు ప్రకారం నిర్వహించనున్న సమ్మర్ క్రాస్ ప్రోగ్రామును సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. సమ్మర్ క్రాష్ ప్రోగ్రాంలో భాగంగా హ్యాండ్ బోర్ మరమ్మత్తు పనులు జరుగుతాయన్నారు. గ్రామ ప్రజలకు తాగునీటి సరఫరా అంతరాయం కలగ కుండా ముందస్తు చర్యగా ఈ పనులు నిర్వహించ బడుతున్నాయ న్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ శివబాబు, పంచాయితీ కార్యదర్శి సంతోష్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ పృధ్వి, సీనియర్ బోర్ మెకానిక్ దేముడు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక పిహెచ్‌సిని సందర్శించిన ఎమ్మెల్యే



**తెర్లాం, ఫిబ్రవరి 9 (మేజర్ న్యూస్) :** స్థానిక పి. హెచ్.సి. నీ బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు సోమవారం సందర్శించారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ రెడ్డి స్వాతి పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లారు. ప్రతీ నెలా 9 వ తేదీన గర్భిణీలు ఆసుపత్రికి వచ్చినప్పుడు వారికి బోజన సదుపాయం కల్పించాలని అలాగే వారితో కలసివచ్చిన వాళ్ళు కూర్చోడానికి ఆసుపత్రి సముదాయంతో ఒక షెడ్ ఏర్పాటు చేయాలని కోరారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే బేబీ నాయన మాట్లాడుతూ తమ తండ్రి జ్ఞాపకార్థం తన సొంత నిధులు తో షెడ్ ఏర్పాటు చేస్తామని అలాగే ప్రతినెలా 9న ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు ఉచిత భోజన ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నూతన ఆసుపత్రి భవన నిర్మాణం గురించి సంభందిత మంత్రితో మాట్లాడి అవసరమైన నిధులు మంజూరు అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. అంతవరకు తాత్కాలికంగా మరమ్మత్తులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సబందిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆయనతో పాటు బొబ్బిలి ఎ.ఎం.సి. ఛైర్మన్ నర్సుపల్లి వెంకట నాయుడు సిహెచ్ఓ భాస్కర రావు టిడిపి నాయకులు మర్రాపు యుగంధర్ వైద్య సిబ్బంది ఎఎన్ఎంలు ఆశావర్కర్లు గర్భిణిలు తదితరులు పాల్గొన్నారు.

# మా భూముల జోలికి వస్తే ఖబడ్దార్

## సుందరపేట వద్ద రైతుల నిరసనలు



**భోగాపురం, ఫిబ్రవరి 10, మేజర్ న్యూస్ :** పరిశ్రమల స్థాపనకు మా భూమిలే మీకు అవసరమయ్యాయా.. ఇప్పటికీ పట్టెడన్నం తింటున్నామంటే ఉండబట్టేనన్నా ఆలోచన లేని నేటి పాలకుల తీరును రైతులు తప్పుబట్టారు. భోగాపురం మండలం సుందర పేట గ్రామ సరిహద్దుల్లో రైతులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకొని ప్లకార్డులతో నిరసనలు తెలిపారు. ఇప్పటికే మండలంలోని వేల ఎకరాలను తీసుకున్న ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తమ భూముల జోలికి రాకుండా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. విస్తారంగా పండుతున్న పంటలను నాశనం చేసేందుకు ఏసీ గదుల్లో ఉండి స్కెచ్ లు గీయడం కాదని, మమ్మల్ని దాటి మా భూముల జోలికి వస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించేది లేదంటూ వారంతా ఆందోళన బాట పట్టారు. మాభూమి మా హక్కు అనే నినాదంతో రైతు ఉద్యమ వేదిక ద్వారా నిరసనలు తెలియజేస్తున్నామని, ఇప్పటికైనా అధికారులు తమ భూములను తీసుకునేందుకు నిర్ణయం విరమించుకోవాలని వారంతా కోరారు. ఈ కార్యక్రమంలో పడాల శ్రీనివాసరావు, పల్లంట్ల జగదీశ్వరరావు, బొల్లుత్రినాధరావు, పల్ల రాంబాబు, మాత నవీన్, అడ్డగర్ల వెంకట్రావు, మహిళలు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.



## వైభవంగా సంత పేట దుర్గమ్మ తల్లి తీర్థం



**లక్క వరపు కోట ఫిబ్రవరి 9 (మేజర్ న్యూస్) :** మండలం లోని సంత పేట గ్రామము లో సోమవారం గ్రామ దేవత దుర్గమ్మ తల్లి తీర్థం వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అమ్మ వారి కి తొలి రోజు పసుపు కుంకుమలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు సాయంత్రం నిర్వహించిన గుర్రాల పందెం పోటీలు అలరించాయి ఈ పోటీలలో వివిధ ప్రాంతాలకు చెందిన గుర్రాలు పాల్గొని జాకీ ల జోరు తో పరుగులు తీయగా వీటిని చూసేందుకు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు తరలి వచ్చారు ఈ సందర్భంగా రాత్రి కి నిర్వాహకులు ఏర్పాటు చేసిన మార్టేరు డాన్స్ ప్రోగ్రాం లో నటి నటులు చేసిన సినీ నృత్యాలు చూపరులను కట్టి పడేసాయి రెండు రోజులు జరిగే ఈ తీర్థం లో పాల్గొనేందుకు ఎక్కడెక్కడో స్థిర పడిన సంత పేట గ్రామస్థులు వారి బంధువులు తరలివచ్చారు.

## స్థానిక ఎన్నికలకు సమాయత్తం కావాలి

### – మాజీ ఎమ్మెల్యే శంబంగి పిలుపు



**తెర్లాం, ఫిబ్రవరి 9 (మేజర్ న్యూస్) :** రానున్న స్థానిక ఎన్నికలకు సమాయత్తం కావాలి అని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు కార్య కర్తలకు పిలుపు నిచ్చారు. సోమవారం తెర్లాంలో వైసీపీ కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త గ్రామాల్లో గ్రామస్థాయి కమిటీలు పూర్తి చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. అలాగే ప్రభుత్వ పనితీరుపైన ప్రజలకు సవివరశీ గా తెలియజేసి వారి అవినీతిని ఎండగట్టే విధంగా చూడాలని తెలియ జేశారు. అందుకు మండల స్థాయి నాయకులు గ్రామస్థాయి కమిటీలు ఏర్పాటు చేసి వారిని చైతన్య పర్చి కార్య కర్తలను సైనికుల్లా పనిచేసే విధంగా తీర్చిదిద్దాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో జెడ్.పి.టి.సి ప్రతినిధి గర్భాపు రామారావు ఎం.పి.పి.ప్రతినిధి నర్సుపల్లి ఉమాలక్ష్మీ బాబ్జిరావు వై.సి.పి మండల అధ్యక్షులు తెంటు సత్యం నాయుడు వైస్ ఎంపీపీ చేపెన సత్యనారాయణ పలు గ్రామాల పార్టీ సర్పంచులు ఎంపిటిసిలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్షుద్ర పూజల కలకలం

## భోగాపురంలో భూ సమీకరణ వ్యతిరేక వేదిక వద్ద



**భోగాపురం, ఫిబ్రవరి 10, మేజర్ న్యూస్ :** పెళ్ళికి డప్పుకొట్టారా అంటే చావుకు సన్నాయి వాయిస్తాను అంటూ ఎనకటకి ఒకడు అనడం మనం విన్నాం.. కానీ ఇక్కడ మాత్రం నేరుగా చూస్తున్నాం. భోగాపురం మండలంలో భూములను దక్కించుకోవడానికి రైతులు నానా పాట్లు పడుతుంటే.. ఓర్వని కొందరు కళ్ళల్లో నిప్పులేసుకుని వేదిక ప్రాంగణంలో క్షుద్ర పూజలు చేయడం కలకలం సృష్టించింది. ఈ వేదిక కేవలం భూముల రక్షణ పరిరక్షణ కోసమేనని ఏ ఒక్కరి స్వార్థం కోసం కాదంటూ రైతులంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పూజలు ఎవరు చేశారన్నది ప్రశ్నార్థకంగా మారింది.

వేదిక పెట్టిన స్థలానికి పూజలు చేశారా వేదికను నీరుగారిచేందుకు చేశారా అన్నదానిపై పలువురు పలు రకాలుగా చెప్పుకుంటున్నారు. అయితే వాటినన్నింటిని అక్కడ నుండి తొలగించి కాల్చివేశారు. న్యాయం కోసం చేసే పోరాటంలో ఎన్ని క్షుద్ర శక్తులు అడ్డొచ్చిన నమ్మిన దేవుడు వాటన్నిటిని పటాపంచులు చేస్తాడంటూ రైతులంతా వేదికపై కూర్చుని యధావిధిగా నిరసనను వ్యక్తం చేశారు.

## ఎస్. మల్లిఖార్జునారావు గుండెపోటుతో మృత్తి



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం మాజీ కోచ్ ఎస్. మల్లిఖార్జునారావు (85) గుండెపోటుతో మరణించారు. వారికి కుటుంబ సభ్యులు భార్య, కుమారుడు, కుమార్తె వున్నారు. అంత్యక్రియలు ఈ నెల 10 న విశాఖ లో జరుగనున్నాయి. 1962 అక్టోబరులో వాల్తేరులో జరిగిన సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ప్రాతినిధ్యం వహించిన ఘనత ఎస్. మల్లిఖార్జునా రావుకు ఉంది. ఆయన మరణానికి . ఆంధ్ర విశ్వవిద్యాలయం మాజీ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పి.ఆర్. నారాయణస్వామి, డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ ఎన్. విజయ మోహన్, హెడ్, ఏయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ ఎ. పల్లవి, విశాఖ పట్నం ఫుట్‌బాల్ ప్లేయర్స్ ఇతరులు దివంగత ఆత్మకు నివాళులర్పించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మౌలిక పరికరాలు అందజేత



**అనందపురం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం శొంఠ్యాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సోమవారం ఫ్యాన్ ఇండియా సి ఎస్ ఆర్ కార్యక్రమంలో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమరావతి సర్కిల్, ఏ డబ్ల్యు ఏ ఆర్ ఈ గ్రూపుతో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కావలసిన మౌలిక సదుపాయాలు, మరియు వైద్య పరికరాలు అందజేసినందుకు స్థానిక డాక్టర్ పి పద్మ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే మీరు అందించిన వైద్య పరికరాలతో పేద ప్రజలకు మెరుగైన సేవలందిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ ఎస్ అవినాష్ , డాక్టర్ పద్మ , డాక్టర్ బి రమేష్ , కే కృష్ణ పడాల్ , బి ప్రసాద్ సీనియర్ అసిస్టెంట్, వి ఈశ్వరరావు ఆరోగ్య పర్యవేక్షకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన



**అనందపురం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు చొరవతో ఆనందపురం మండలం బంటుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఆకులు వారి కల్లాల్లో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో200 మీటర్ల సిమెంట్ రోడ్డుకు 10 లక్షల రూపాయల ఖర్చుతో, సోమవారం ఉదయం నాయకులు ఆధ్వర్యంలో పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కోరాడ అచ్యుత రాంబాబు, వేములవలస పిఏసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, గుడిలోవ నీటి సంఘం చైర్మన్ కర్రోతు న త్య నా రా య ‍ ణ నా య ‍ క ‍ లు బంటుపల్లి గోవిందరావు, బశీటుపల్లి శ్రీనివాసరావు, కోన శ్రీనివాసరావు, జయరాం తదితరులు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్ లో పాల్గొన్న గంటా

**భీమిలి, ఫిబ్రవరి 09, మేజర్‌న్యూస్:** భీమిలి జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. పీజీఆర్ఎస్ జరుగుతున్న తీరును పర్యవేక్షించారు. స్వయంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. మంచినీటి సరఫరా.. హౌసింగ్.. తదితర అంశాలపై వచ్చిన వినతులకు నిర్దిష్ట గడువులోగా పరిష్కారం చూపించాలన్నారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ టి.నాగేంద్ర కుమార్ కూడా పాల్గొన్నారు

# భారతీయ ప్రాచీన జ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించాలి

**- ఏయూలో ప్రారంభమైన కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం**

**- యూజీసీ సహకారంతో ఎంఎంటిటి ఆధ్వర్యంలో నిర్వహణ**




**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** భారతీయ సాంప్రదాయ ప్రాచీన జ్ఞానాన్ని భవిష్యత్ తరానికి అందించడం ఎంతో అవసరమని ఏయూ సంస్కృత విభాగం విశ్రాంత ఆచార్యులు జి.ఏ శర్మ అన్నారు. సోమవారం ఏయూ మాలవీయ మిషన్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాం ఆధ్వర్యంలో యూజీసీ సహకారంతో ఇంటిగ్రేషన్ ఆన్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్ (ఐకెఎస్) ఇన్ కరికులం అంశంపై నిర్వహిస్తున్న కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాంను ఆయన ప్రారంబించారు. అనంతరం మాట్లాడుతూ సత్యాన్ని తెలుసుకోవడమే జ్ఞానమన్నారు. ప్రాచీన విధానంలో ఉన్న అంశాలను తెలుసుకోవడానికి భాష వారధిగా నిలుస్తుందన్నారు. సంస్కృతంలో ఉన్న అనేశ శాస్త్రీయ అంశాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలని, భాష పద స్వరూపం విశిష్టతను తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాల వలన మన భారతీయ జ్ఞాన సంపదపై మనకి గౌరవం పెరుగుతుందన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఏయూ అధికారులకు, సహకారం అందిస్తున్న యూజీసీని అభినందించారు. విద్యమంత్రిత్వ శాఖ యూజీసీ- ఆర్థిక సలహాదారు సుదీప్ సింఘ్ జైన్ మాట్లాడుతూ 2023 సంవత్సరం నుంచి భారతీయ ప్రాచీన జ్ఞానాన్ని వెలుగులోకి తీసుకువచ్చే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికీ 8 వేల మందికి టీచర్లను, 200 మంది మాస్టర్ ట్రైనర్లను, వెయ్యి మంది పరిశోధకులు ఈ రంగంలో శిక్షణ అందించామన్నారు. వచ్చే సంవత్సరం నుంచి 35 ప్రత్యేక కోర్సులను నిర్వహించే ప్రతిపాదన ఉందన్నారు. ఇప్పటికీ 64 పరిశోదన ప్రాజెక్టులను సైతం పూర్తిచేసామన్నారు. పరిశోధనలకు రూ.5 నుంచి 25 లక్షల రూపాయల వరకు ఆర్థిక సహకారం అందిస్తామన్నారు. వైవిధ్యమైన అంశాలపై ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పీ రాజశేఖర్ మాట్లాడుతూ వేద గణితంలో ఉన్న పలు గణిత సూత్రాలు చిన్నవిగా ఉంటాయని, వాటి విశ్లేషణ ఎంతో నిఘూఢంగా ఉంటుందన్నారు. భాష తెలిస్తే వీటిని సరళంగా, విపులీకరించడం సాధ్యపడుతుందన్నారు. దేశానికి నూతన ఆవిష్కరణలు ఎంతో అవసరమని, అదే సమయంలో ప్రాచీన సాంప్రదాయ జ్ఞానాన్ని బద్రపరచడం, భవిష్యత్ తరాలకు అందించడం ఎంతో కీలకమన్నారు. భారతీయ జ్ఞాన వ్యవస్థను మరింత విస్తృతం చేయడం, విద్యలో భాగం చేయడానికి ఈ కార్యక్రమం ఎంతో కీలకంగా నిలుస్తుందన్నారు. మాలవీయ మిషన్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాం సంచాలకులు ఆచార్య కె.ఈశ్వర్ కుమార్ ఆరు రోజుల కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం కార్యక్రమం ప్రాధాన్యత, నిర్వహణ విధానం తదితర అంశాలను వివరించారు. జాతీయ విద్య విధానంలో ప్రాచీన భారతీయ జ్ఞానాన్ని బోధన, అభ్యసన, పరిశోధనల్లో భాగం చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సమన్వయకర్త ఆచార్య సి. శ్యామల తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా అతిథులను సత్కరించారు.

# భీమిలి లో అభివృద్ధి పనులకు గంటా శంకుస్థాపన



**భీమిలి, ఫిబ్రవరి 09, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలోని 9 జీవీఎంసీ వార్డుల్లో రూ. 160 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. 2 వ వార్డు పరిధిలోని సబ్బివాని పేట, దొరతోట, డెక్కాతి పేట, సంగివలస, రాజలింగం పేట, కుమ్మరివీధి తదితర ప్రాంతాల్లో రూ. 4.15 కోట్లతో ప్రతిపాదించిన అభివృద్ధి పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. మాట్లాడుతూ కూటమి హయాంలో వెల్లువలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. 2014-19 మధ్య భీమిలి ఎమ్మెల్యేగా, మంత్రిగా రికార్డు స్థాయిలో రూ. 4,700 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టామని వెల్లడించారు. ఇప్పుడు అదే స్థాయిలో అభివృద్ధి చేసి 93 వేల రీసౌండ్ మెజారిటీ ఇచ్చిన భీమిలి ప్రజల రుణాన్ని తీర్చుకుంటానన్నారు. కార్యక్రమంలో భీమిలి జోనల్ కమిషనర్ టి. నాగేంద్ర కుమార్,కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, భీమిలి జడ్పీటీసీ గాడు వెంక టప్పడు, కూటమి నాయకులు గంటా నూకరాజు, జీరు సత్యం, తమ్మిన సూరి బాబు, దండి వెంకటేష్, కొప్పల రమేష్, గొలగాని నరేంద్ర, పాసి నరసింగ రావు, సూరాల సత్య వర ప్రసాద్, గరికిన కింగ్ తదితరులు పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ అలసత్వంపై జిల్లా కలెక్టర్ తీవ్ర అసంతృప్తి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 09, మేజర్‌న్యూస్:** ప్రజా వినతుల పరిష్కారంలో, స్పందించే తీరులో టౌన్ ప్లానింగ్ విభాగం అనుసరిస్తున్న విధానాలను, అలసత్వాన్ని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తీవ్రంగా తప్పుబట్టారు. కలెక్టరేట్ మీటింగ్ హాలులో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ప్రజా వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం సహించేది లేదని స్పష్టం చేశారు. పట్టణాభివృద్ధి శాఖకు సంబంధించిన వినతులు నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించడంలో లోపాలు ఉన్నాయని, టౌన్ ప్లానింగ్ విభాగంలోని అధికారులు, సిబ్బంది తమ పనితీరును తక్షణమే మెరుగుపరచుకోవాలని సూచించారు. 25 శాతం కంటే ఎక్కువ పెండింగ్ ఉన్న అధికారులకు మెమోలు జారీ చేయాలని, ప్రజా వినతుల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శించిన టీపీవో--6కు ఛార్జ్ మెమో ఇవ్వాలని పీజీఆరెస్ నోడల్ అధికారిని ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ విభాగం పనితీరును ఒక నెల పాటు సూక్ష్మంగా పరిశీలిస్తానని, ఆ లోపు తీరు మారకపోతే శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పీజీఆర్ఎస్ వినతులు ఎస్.ఎల్.ఎ (సర్వీస్ లెవెల్ అగ్రిమెంట్) టైమ్‌లైన్‌ను దాటకూడదని, జాప్యం జరిగితే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రజలు కలెక్టరేట్ వరకు రాకుండానే క్షేత్రస్థాయిలోనే సమస్యలకు పరిష్కారం చూపే విధంగా అధికారులు పనిచేయాలని, ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరిగేలా చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని సూచించారు. అలాగే ప్రజా వినతుల పరిష్కారంలో ప్రొసీజరల్ లాప్స్ లేకుండా జాగ్రత్త వహించాలని ఆదేశించారు. సరైన విధంగా ఎండార్స్మెంట్ ఇవ్వాలని, ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, ఇన్‌చార్జి డీఆర్వో సత్తిబాబు, అడిషనల్ కమిషనర్ సత్యవేణి పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజలు వివిధ సమస్యలపై 383 వినతులు సమర్పించారు. వాటిలో రెవెన్యూ అంశాలకు సంబంధించి 94 ఉండగా, జీవీఎంసీకి చెందినవి 106, పోలీసు శాఖవి 25, ఇతర శాఖలకు చెందినవి 158 ఉన్నాయి. వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

# పూర్వ వైభవం దిశగా విశాఖ ఉక్కు- రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయనగరం, ఫిబ్రవరి 09, మేజర్‌న్యూస్:** గత కొన్నేళ్లుగా ఉత్పత్తిలో కుంటుబడి నష్టాల బాట పట్టిన విశాఖ ఉక్కు కర్మాగారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవ, సంస్థ ఉద్యోగుల కృషి, పట్టుదలతో లాభాల బాట పట్టిందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. గత ఏడాది కేవలం నలభై ఐదు శాతం ఉత్పత్తి సామర్థ్యంతో కుంటుబడిన ఈ పరిశ్రమ ఈ వార్షిక సంవత్సరం ద్వితీయార్థంలో రికార్డు స్థాయిలో 94 శాతం ఉత్పత్తి సామర్థ్యంతో దూచుకుపోతుందని అన్నారు. 2024-25 రెండవ త్రైమాసికంలో 9,215 టన్నులుగా ఉన్న రోజువారీ హాట్ మెటల్ ఉత్పత్తి ప్రస్తుతం రెట్టింపై 19401 టన్నులకు చేరుకుందని తెలియజేశారు. కేంద్ర ఆర్థిక సాయం, రాష్ట్రప్రభుత్వ సహకారంతో ఈ ప్రగతి సాధ్యమైందని తెలిపారు. ఈ ఏడాది జనవరి నెలలో రూ. 54 కోట్ల లాభాలను అర్జించటం శుభ సంకేతమని మంత్రి అన్నారు. నష్టాల ఊబిలో ఉన్న "ఆంధ్రుల హక్కు"ను కాపాడి, తిరిగి లాభాల భాట పట్టించటంలో కీలకంగా వ్యవహరించిన ప్రతి ఒక్కరికి ఉత్తరాంధ్ర ప్రజాప్రతినిధిగా ఈ ప్రాంత ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఈ పురోగతిని కొనసాగిస్తే పారిశ్రామిక రంగంలో విశాఖ ఉక్కు మళ్ళీ పూర్వవైభవం సాధించటం ఖాయమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈ ప్రకటనలో తెలియజేశారు.

# పిజీఆర్ఎస్ ఫిర్యాదుకు స్పందించడం లేదు....!

### – రగులుతున్న ఫ్లెక్సీల వివాదం..

**నరసన్నపేట, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయితీ పరిధిలోని పట్టణ ప్రధాన రహదారిపై ఏర్పరిచిన రాజకీయ, రాజకీయతర ప్రచారాల ఫ్లెక్సీల వివాదం జనవరి 9న మొదలై ఫిబ్రవరి 9కి జిల్లా పిజిఆర్ఎస్ కు రెండో ఫిర్యాదు చేసే దశకు చేరుకుంది.గత నెల రోజులుగా పట్టణంలో ఫ్లెక్సీ ల వివాదం కొనసాగుతూనే ఉంది. జిల్లా కలెక్టర్ ఆదేశాలు సైతం అమలు కాకపోవడం విడ్డూరం. అనధికార ఫ్లెక్సీలు తొలగింపులో అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట. ఫ్లెక్సీలు తొలగించాలని ఎన్నో ఫిర్యాదులు చేస్తూ గ్రామపంచాయతీ మండల జిల్లా స్థాయిలకు కరగాం గ్రామానికి చెందిన యాళ్ల మల్లేష్ ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయతీ, మండల పరిషత్, డి ఎల్ పి ఓ, డిపిఓ కార్యాలయాలకు పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోలేదని సోషల్ మీడియా వేదికగా తన ఆవేదన వెళ్లగక్కుతూనే ఉన్నాడు. తొలగింప చేస్తానన్న గ్రామపంచాయతీ ఈవో, గ్రామపంచాయతీ కార్యవర్గం, మండల జిల్లా స్థాయి అధికారులు కనీస చర్యలు చేపట్టడంలో విఫలమయ్యారని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నాడు. నరసన్నపేట పట్టణంలో ప్రయాణించే వేలాదిమంది ప్రయాణికులకు, విద్యార్థులకు, మహిళలకు ఫ్లెక్సీలు ప్రమాదభరితంగా మారాయని, పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రమాదాలు కూడా సంభవించాయని పట్టణానికి చెందిన పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఫిర్యాదుదారుడు జిల్లా ఫిర్యాదుల వేదికగా గత సోమవారం ఫిర్యాదు చేయడం అందరికీ తెలిసిందే, కానీ ఆ ఫిర్యాదు పైన ఈ సోమవారం నాటికి కూడా చర్యలు లేకపోవడంతో మళ్లీ పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు చేసాడు. జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినా ఫ్లెక్సీల తొలగింపుకు చర్యలు శూన్యమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. గ్రామపంచాయతీ మండల పరిషత్ అధికారులు రాజకీయ ప్రాపకానికి ప్రాకులు ఆడడం వల్లే ఫ్లెక్సీలు తొలగించడం లేదని ఫిర్యాదుదారుడు తో పాటు పలువురు ఆరోపిస్తున్నారు. ప్రజలకు ఇబ్బందిగా ఉన్న ప్రచార


ఆర్భాట ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

### – తొలగింపు తీసుకెళ్దాం...

నరసన్నపేట పంచాయితీ, పంచాయతీరాజ్ అధికారులు తొలగింపు ప్రక్రియ పై మీనమేషాలు లెక్కబెడుతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయాలని అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు. టైం కావాలి మాకు నచ్చినపుడు తొలగిస్తాం, మాకు అదే పనా అని కూడా వ్యాఖ్యానిస్తున్నారు. అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు తొలగింపు చేయడం కష్టసాధ్యమని, ఎవరి ఆగ్రహానికి గురి కావలసి వస్తుందో అని అదలిపోతున్నారు. బాధ్యత కంటే భయం ఎక్కువయింది. ప్రజా రక్షణకు, ట్రాఫిక్ నియమాలకు విరుద్ధంగా అనధికార ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినా అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టుకోలేకపోవడం పట్టణ ప్రజలకు ఆశ్చర్యాన్ని గురిచేసింది. భవిష్యత్తు ఎలా ఉంటుందో అని భయం పట్టుకుంది. అధికారులు తన పనులను తాము చేయలేని స్థితికి చేరుకున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా ప్రజలకు ఇబ్బందికర ఫ్లెక్సీలు హోర్డింగులు తొలగింపులో అధికారుల చర్యలు మాత్రం అతిశూన్యముగానే మిగిలాయి. రెండవసారి పిజిఆర్ఎస్ ఫిర్యాదుకైనా స్పందిస్తారేమో వేచి చూడాలి.

# అర్జీలు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలి

### – డి. ఆర్. ఓ, ఎస్. వి. లక్ష్మణమూర్తి : 145 అర్జీలు స్వీకరణ

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** అర్జీలు త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి, ఎస్వీ. లక్ష్మణమూర్తి, జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదికలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, జయదేవితో కలసి ఆయన అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీలు పెండింగ్ లో లేకుండా తగు పరిశీలన చేసి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా సమస్యలకు సంబంధించి వివిధ శాఖలకు పరిష్కారం కోరుతూ వచ్చిన 145 అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ-(జజూూా)42, సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పవర్టీ-37, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్-11, పంచాయతీరాజ్ 10, ఎపిఈపీడిసియల్-8, హౌసింగ్ కార్పొరేషన్ 6, రూరల్ వాటర్ సప్లై ఇంజనీరింగ్ 4, స్కూల్ ఎడ్యుకేషన్ 4, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ 4, వాటర్ రిసోర్స్ 3, రోడ్లు మరియు భవనాల శాఖ 2, పోలీస్ శాఖ 2,



వ్యవసాయ శాఖ 2, కాలేజీ ఎడ్యుకేషన్ 1, దేవాదాయ శాఖ 1, రూరల్ డెవలప్మెంట్ 1, కుటుంబ సంక్షేమం 1, ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ శాఖ 1, మైండ్స్ అండ్ జుయాలజీ 1, పబ్లిక్ హెల్త్ 1, ఉమెన్ డెవలప్మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ 1, మత్స్య శాఖ 1, రవాణా శాఖ 1, అర్జీలను స్వీకరించారు. అర్జీలు స్వీకరణలో , జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మణమూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, జయదేవి. జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలో మునగ ఉత్పత్తులకు డిమాండ్




**మెలియాపుట్టి, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** ప్రపంచంలో మునగ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందని నాబార్డ్ పీఎం. కె .రమేష్ కృష్ణ అన్నారు. సోమవారం మెలియాపుట్టి వెలుగు కార్యాలయంలో స్వయం సహాయక సంఘ సభ్యుల సూక్ష్మ వ్యాపార అభివృద్ధి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామీణ మహిళా పారిశ్రామికవేత్తల కోసం 'మునగ' విలువ ఆధారిత ఉత్పత్తులపై 30 మంది మహిళలకు 15 రోజుల శిక్షణా ఇస్తున్నట్లు తెలిపారు. నాబార్డ్ వ్యూహాత్మక సహకారంతో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. సంప్రదాయ వ్యవసాయ పరిజ్ఞానాన్ని లాభదాయకమైన సూక్ష్మ పరిశ్రమలుగా మార్చడమే ఈ చొరవ ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. శిక్షణలో మునగ పొడి, బిస్కెట్లు, విత్తనాల నూనె, 'న్యూట్రీ-మిక్స్' వంటి అనుబంధ ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్ అంశాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పిసాతరన్నారు. ప్రపంచ మార్కెట్లో మునగ ఉత్పత్తులకు ఉన్న విపరీతమైన డిమాండ్ను వివరించారు. ఈ కార్యక్రమంలో కోసమాల పిఏసిఎస్ అధ్యక్షుడు సలన మోహనరావు , మండల టిడిపి అధ్యక్షుడు నంబాల వెంకటరావు, పార్లమెంటరీ నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ అనపాన రాజశేఖర్ రెడ్డి, భాస్కర్ గౌడ్,ఏఎంసీ డైరెక్టర్ . చింతల ప్రశాంత్,ఎల్డీఎం పి. శ్రీనివాసరావు, ఎంపిడిఓ పి. నరసింహ ప్రసాద్, డీఆర్డీఏ డీపీఎం నారాయణరావు, వెలుగు ఏపిఎం. త్రినాధమ్మ, పైడిరాజు, శ్రీనివాస్, వసంత కుమార్,అధికారులు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.




## చీపురు శ్రీకాంత్‌కు మాజీ మంత్రి ధర్మాన నివాళి



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చీపురు శ్రీకాంత్ ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో రైస్ మిల్లర్స్ కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీకాంత్ చిత్రపటానికి మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అంతకు ముందు శ్రీకాకుళం నియోజకవర్గ పరిధిలోని గార, శ్రీకాకుళం మండలాల్లోని పలువురికి మాజీ మంత్రి ధర్మాన పరామర్శించారు.

## స్వర్ణ గ్రామ వార్డు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

### – గత 50 రోజుల్లో 40 మంది విధి నిర్వహణలో మరణిస్తే ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరం – ఉద్యోగులకు తీవ్ర పని వత్తిడి కలిగిస్తున్న అధికార్ల పైన చర్యలు తీసుకోవాలి : శ్రీకాకుళం జిల్లా జేఏసీ ప్రతినిధులు




**ఆమదాలవలస, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా స్వర్ణ, గ్రామ వార్డు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఐక్య సమావేశం ఆదివారం శ్రీకాకుళం పట్టణంలో నిర్వహించారు. జిల్లాలోని సచివాలయ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఈ సందర్భంగా ఇటీవల మరణించిన 40 మంది ఉద్యోగులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు అంతా కలిసి ఇక మీదట జిల్లాలో ఉద్యోగులకు బాసటగా నిలచి కలిసి పోరాడాలి అని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఏపిఎన్జిజీవో జాయింట్ సెక్రటరీ కూన వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో స్వర్ణ గ్రామ వార్డు ఉద్యోగుల పట్ల, వారి ఆత్మ గౌరవం దెబ్బ తీసేలా కొందరు అత్యున్నత అధికార్లు ప్రవర్తించటం మరియు వారిని తీవ్రమైన పని ఒత్తిడికి గురి చెయ్యటం తగదని హెచ్చరించటం జరిగింది. ఈ రాష్ట్రంలో స్వర్ణ గ్రామ వార్డు ఉద్యోగులు ఇంటి ఇంటికి సంక్షేమ ఫలాలు అందిస్తూ, మరోపక్క సర్వేలు చేస్తూ ముఖ్యమంత్రి గారి స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనకు తమ వంతుగా పని చేస్తుంటే, మరో పక్క ఉన్నత అధికార్లు అత్యుత్సాహం ప్రదర్శించటం పట్ల తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఆర్థిక అంశాలు అయిన నోషనల్ ఇంక్రిమెంట్లు, ఏ ఏఎస్, ఐ ఆర్, డి ఎ లు, పి ఆర్ సి, ప్రమోషన్స్ అంశాలు, అన్ని ఇతర మాతృ శాఖల్లో విలీనం చెయ్యాలి అని ప్రభుత్వాన్ని కోరారు. ఆత్మ గౌరవం దెబ్బతీసేలా ఉద్యోగులను వేధించిన అధికార్ల పైన, ఈ విపరీతమైన మరణాలు పట్ల వెంటనే కమిటీ వేసి తగు న్యాయం చెయ్యాలి అని పేర్కొన్నారు. ఇక నుంచి సమిష్టిగా ఉద్యోగులకు ఈ సంఘాల ప్రతినిధుల కార్యవర్గం ఉద్యోగ సమస్యల మీద పోరాటం చేస్తుందని తెలిపారు.




## కోనలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**మక్కువ , ఫిబ్రవరి 9, (మేజర్ న్యూస్) :** మక్కువ మండలం కోన గ్రామంలో మంజూరైన అభివృద్ధి పనులకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు సోమవారం శంకుస్థాపన చేశారు. రాష్ట్ర గిరిజన, మహిళా, స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన గుమ్మడి సంధ్యారాణి కోన పంచాయితీ అభివృద్ధి పురస్కరించుకొని 80 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. మంజూర నిధులతో సిమెంట్ రోడ్లు, కాలువలు పనులు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో మక్కువ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ గుళ్ల వేణుగోపాలనాయుడు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.అర్జున్ రావుతో పాటు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవారితో ఆటలా..!

### పర్యవసానం ఎలా ఉంటుందో తెలుసా......!
### కూటమికి హెచ్చరించిన శత్రుచర్ల పరీక్షితరాజు



**పార్వతీపురం, ఫిబ్రవరి 9, మేజర్ న్యూస్ :** ప్రపంచ వ్యాప్తంగా శ్రీవారి భక్తులు, ప్రజలు ఆ ముగ్గురును చీ కొడుతున్నా వారికి ఏమాత్రం సిగ్గనిపించడం లేదు. శ్రీవారి లడ్డు వివాదానికి ఆజ్యం పోస్తున్న కూటమికి ఆత్మాభిమానం లేదని పార్వతిపురం మన్యం జిల్లా వైయస్సార్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షితరాజు అన్నారు. సోమవారం చినమేరంగి తన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఇటీవల కాలంలో కూటమి ప్రభుత్వ పాలన పూర్తిగా ఫెయిల్ అయిందని హింసాత్మక ఘటనలతో రాష్ట్రం అధోగతి పాలన పట్టిస్తున్న పరిస్థితుల్లో ప్రజలంతా చి కొడుతున్నారు. ఇదే అదునుగా చంద్రబాబు నాయుడు తిరుపతి తిరుమల దేవస్థానం లడ్డు ప్రసాదం విషయంలో అనేక అబద్ధాలు ఆడుతూ డైవర్షన్ పాలిటిక్స్ కి తెరలేపారు అన్నారు. శ్రీవారి లడ్డులో ఎలాంటి యానిమల్ ఫేట్ లేదని సిట్, సిబిఐ, ఎన్డిడిబి, ఎన్డిఆర్ఐ నివేదికలను ఇచ్చినా కేవల వైయస్సార్ పార్టీ అధికారం లో ఉన్న సమయంలో శ్రీవారి లడ్డుకు వాడుతున్న నెయ్యిలో గొడ్డు, పంది కొవ్వు కల్తీ జరిగిందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి,అప్పటి తిరుపతి దేవస్థానం చైర్మన్గా వ్యవహరించిన వైవి సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి ఈ కల్తీకు సూత్రధారులని తప్పుడు ప్రచారంతో యావత్ ప్రపంచంలో హిందువులను, శ్రీవారి భక్తుల మనోభావాలతో ఆడుకుంటున్నారని ఈ పాపం ఊరికే పోదని ఆయన హెచ్చరించారు.

అసలు లడ్డు ప్రసాదం జంతు, గోమాంసం, పందికొవ్వు కలిపినట్లు మీరు ఎలా నిర్ధారించారు. 2019లో బోలే బాబా సంస్థతో నెయ్యి ఒప్పందం ఎవరు చేశారు? 2024 జూలై 25న టీటీడీ గోడౌన్ నుంచి వెనక్కు పంపించిన 4 టేంకర్ల నెయ్యి తిరిగి ఎవరు టీటీడీకి పంపించారు?ఈ అంశాలపై సమాధానం ఇవ్వాలంటూ వైయస్సార్ పార్టీ చంద్రబాబు నాయుడుకు సవాల్. విసిరింది. రాష్ట్రంలో విద్వేషాలను రెచ్చగొట్టి ప్రభుత్వ పాలన, అభివృద్ధి పక్కదారిని పట్టిస్తున్నారని, వైఎస్ఆర్సిపి ను టార్గెట్ చేసి హింసను ప్రోత్సహిస్తూ భరితెగిస్తున్నారని అన్నారు. శ్రీవారి ప్రసాదంతో పరిహాసంకు ఫలితం అనుభవిస్తారని ఆయన హెచ్చరించారు. చివరకు టాయిలెట్ శుభ్రం చేసే కెమికల్స్ కూడా శ్రీవారి ప్రసాదంలో కలుపుతున్నారని మీరు, మీ పచ్చ మీడియా అబద్ధాలు చెబుతూ నీచానికి దిగజారిపోయారని మండిపడ్డారు. ఇప్పటికైనా తిరుమల శ్రీవారికి క్షమాపణ చెప్పి ఇలాంటి చౌకబారు రాజకీయాలు చేయకుండా ముఖ్యమంత్రి హోదాను నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కోట రమేష్, జెడ్పిటిసి సభ్యురాలు శశికళ, వైస్ ఎంపీపీ సంపత్ కుమార్, బలగ వెంకటరమణ, లోలుగ నారాయణరావు, కృష్ణ, రామకృష్ణ, పాపారావు, రవి, అల్లు రవణమ్మ, ఈశ్వర రావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓకి సమ్మె నోటీసు



**సీతానగర ఫిబ్రవరి 9 మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 12న జరుగుతున్న దేశవ్యాప్త జాతీయ సమ్మెలో పాల్గొంటున్నట్లు ఆరోజు విధులకు హాజరు కాబోమని తెలియజేస్తూ మండల విద్యాశాఖ అధికారి సూర్యదేవుడుకు మిడ్ డే మీల్స్ నిర్వాహకులు. పాఠశాల స్లేపర్లు సమ్మె నోటీసులను సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది ఈ మేరకు సిఐటియు మండల కార్యదర్శి గవర వెంకటరమణ మాట్లాడుతూ కార్మికులను కట్టు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్లను రద్దు, పని గంటల పెంపును రద్దు చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన నిర్వాహకుల సంఘం జిల్లా కార్యదర్శి వై.శాంతి కుమారి, వంటమ్మలు పెంకి కుమారి, యస్.కురమమ్మా, యస్.పద్మ, తిలోత్తమ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి... పేదలకు పెన్నిధి

### శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి
### సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన ప్రభుత్వ విప్ జగదీశ్వరి



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 9, మేజర్ న్యూస్ :** వైద్య సహాయం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల కు పెన్నిదని కురుపాం నియోజక వర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. గరుగుబిల్లి గ్రామానికి చెందిన సొంటి నాగలక్ష్మి అనారో గ్యానికి గురైన విషయం కురుపాం నియోజకవర్గశీ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి దృష్టికి రావడంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందేలా చర్యలు చేపట్టారు.ఈమేరకు గుమ్మలక్ష్మీపురంలోని క్యాంపు కార్యాలయంలో సీఎం సహా నిధి 48,376 రూపా యల చెక్కును శాసనస భ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అందజేశారు. అనంతరం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మాట్లాడు తూ వైద్య పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స నిమిత్తం అంది స్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమము మరి యు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు), తెలుగుదేశం పార్టీ నాయకులు ఎడ్ల శ్రీనివాసరావు,నల్ల తిరుపతినాయుడు, తోటపల్లి ఎంపి టిసి సభ్యులు మరడాన సింహాచలంనాయుడు, కురుపాం ఏఎంసి డైరెక్టర్ అంబటి రామకృష్ణ,చిట్టి బాబురావు, బోను సత్యనారాయణ మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

## వెట్టి చాకిరీ లేని సమాజమే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ డా.యన్.ప్రభాకర్ రెడ్డి




**పార్వతీపురం, ఫిబ్రవరి 9 (మేజర్ న్యూస్) :** వెట్టి చాకిరీ వ్యవస్థ ఒక సామాజిక దుష్ప్రభావమని, దానిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా.యన్.ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పార్వతీపురంలో వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలన దినోత్సవం సందర్భంగా కార్మిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమం రాలీని ఆయన ప్రారంభించారు.వెట్టి చాకిరీ వ్యవస్థ (నిర్మూలన) చట్టం-1976 అమలులోకి వచ్చి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది స్వర్ణోత్సవ వేడుకల ప్రాధాన్యతను వివరిస్తూ అధికారులు ప్రత్యేక పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎవరైనా వ్యక్తులను బలవంతంగా పనిలో ఉంచుకోవడం లేదా తక్కువ వేతనంతో వెట్టి చాకిరీ చేయించుకోవడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఎక్కడైనా వెట్టి కార్మికులు ఉన్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే కార్మిక శాఖకు లేదా జిల్లా యంత్రాంగానికి తెలపాలని కోరారు. విముక్తి పొందిన కార్మికుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పునరావాస పథకాలను అమలు చేస్తోందని ఆయన గుర్తు చేశారు.

అనంతరం కలెక్టర్, జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి, ఎస్పీ మాధవ రెడ్డిలతో కలిసి అధికారులు రాలీని నిర్వహించారు. పట్టణ ప్రధాన వీధుల గుండా సాగిన ఈ రాలీలో వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా ఎస్పీ మాధవ రెడ్డి, సహాయ కార్మిక కమిషనర్ పి.సువర్ణ, మున్సిపల్ కమిషనర్ డా.పావని, కార్మిక శాఖ అధికారులు, ఎన్‌జిఓలు, సిబ్బంది మరియు వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జనవాణి కార్యక్రమంలో పాల్గొన్న జయకృష్ణ



పాలకొండ మేజర్ న్యూస్ : జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ జనసేన పార్టీ ఆఫీస్ నందు జనవాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుండి ప్రజలు నేరుగా జనసేన పార్టీ ఆఫీస్ జనవాణి కార్యక్రమానికి, సమస్యలును దరఖాస్తులు రూపంలో పాలకొండ నియోజకవర్గం జనసేన శాససభ్యులు నిమ్మక జయకృష్ణ అందుకొని తక్షణమే సమస్యలను అక్కడ నుంచే వాటికి సంబందించిన అధికారులుకు ఫోన్ చేసి జయకృష్ణ పరిష్కారం చేశారు.మిగతావి అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి తమ సమస్య పరిష్కారం అయ్యే విధంగా పవన్ కళ్యాణ్ చొరవ తీసుకుంటారు అని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ తెలియచేసారు.

# దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నాయ్ : కిమిడి

## – హిందువుల మనోభావాల కోసం వైసీపీ మాట్లాడటం సిగ్గు చేటు – చేసిందే తప్పు దాన్ని సమర్థించుకుంటారా?



**చీపురుపల్లి ఫిబ్రవరి 9 (మేజర్ న్యూస్) :** హిందువుల మనోభావాల కోసం వైసీపీ నాయకులు మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్టుందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున ఎద్దేవా చేశారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో వైసిపి నాయకులు వ్యాఖ్యాలను నాగార్జున తీవ్రంగా ఖండించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సుమారు 300 హిందూ దేవతల ఆలయాలను కూల్చేసిన విషయాన్ని, రథాన్ని తగలబెట్టిన ఘటనను మరిచిపోయారా? అని ప్రశ్నించారు. హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరాముని విగ్రహ శిరచ్ఛేదనం చేసిన వైసీపీ నాయకులకు శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ చేయడం పెద్ద విషయం కాదని పేర్కొన్నారు. ఈ విషయాలు వైసీపీ నాయకులకు గుర్తు లేకపోయినా హైందవ ధర్మాన్ని పాటించే వారు ఎవరు ఎప్పటికీ మరచిపోరని స్పష్టం చేశారు.

జగన్ మోహన్ రెడ్డి హయాంలోని ఐదేళ్ల పాలనలో వెంకటేశ్వర స్వామికి ఎన్నో ఘోర అపచారాలు జరిగాయని, భక్తుల మనోభావాలతో ఆడుకున్నారని నాగార్జున తెలిపారు. చుక్క పాలు లేకుండా మొత్తం రసాయనాలతో నెయ్యి కాని నెయ్యితో లడ్డూలను తయారు చేశారని భక్తుల మనోభావాలు, ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టారని పేర్కొన్నారు. అయిదేళ్ల పాలనలో 60 లక్షల కిలోల కల్తీ నెయ్యితో దాదాపు 20 కోట్లకు పైగా శ్రీవారి లడ్డూలు తయారుచేసి మహా పాపానికి పాల్పడ్డారని తెలిపారు. 2020లో ఎటువంటి అధ్యయనం, శాస్త్రీయత లేకుండా టెండర్ నిబంధనలు మార్చారని సిట్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. 2019–24 మధ్య టీటీడీలో టెండర్ నిబంధనలను వైసీపీ ముఖ్యుల సిఫారసులతో అక్రమాలకు అనుగుణంగా ఉండడానికి నిబంధనలు ఇష్టానుసారంగా మార్చారని తెలిపారు. ఆ సడలింపులే అర్హత లేని మోసపూరిత సరఫరాదారులకు రాజమార్గం చూపించిందని పేర్కొన్నారు. కల్తీ నిజమే అని ఎన్.సి.ఆర్.టి.ఐ నివేదిక కూడా ఇచ్చిందని, వైసీపీ ప్రభుత్వ దోపిడీకి అడ్డం రాకుండా నివేదికను తొక్కిపెట్టిందన్న విషయాన్ని సిట్ నివేదిక స్పష్టం చేసిందని గుర్తు చేశారు. టీటీడీ నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి కల్తీకి రహదారి వేసి తిరుమలను అక్రమాల పుట్టగా మార్చుకున్నారన్నారు. విచిత్ర కంపెనీలతో ఎటువంటి లోతు విచారణ జరపకుండా టెండర్లు కట్టబెట్టారన్నారు. అర్హత లేకపోయినా భారీ ఎత్తున టెండర్ కట్టబెట్టారు. ఈ కుంభకోణంలో రూ.235 కోట్ల స్వామివారి నిధుల దుర్వినియోగం చేశారు. భక్తుల విశ్వాసాన్ని, ఆరోగ్యాన్ని దెబ్బతీసిన ఈ మోసానికి ఎవరు జవాబుదారీ? ఈ విషయాలను జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఎందుకు ప్రస్తావించడం లేదని ప్రశ్నించారు. నెయ్యిని కల్తీ చేయడానికి వ్యవస్థలను నిర్వీర్యం చేశారని తెలిపారు. టెండర్ నిబంధనల సడలింపుపై సుబ్బారెడ్డి చూడకుండా సంతకం చేశారా అంటూ ప్రశ్నించారు. 2024 జూన్ 16 నుంచి 23 మధ్య ఎన్డీడీబీ టీటీడీకి ఇచ్చిన నివేదికలో జంతు కొవ్వు కలిసిందన్న విషయాన్ని కూడా పొందుపరిచారని గుర్తు చేశారు. జగన్ పాలన ఐదేళ్లలో స్వామి వారి లడ్డూ, అన్న ప్రసాదం నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఆ పరిస్థితిని మార్చామని తెలిపారు. చేసిన తప్పునకు వైసీపీ నాయకులు పశ్చాత్తాపం చెంది వెంకటేశ్వర స్వామికి, హిందువులకు క్షమాపణ కోరాలని నాగార్జున ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యంపై శిక్షణ

## మిరాకిల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈఈఈ విభాగంలో



**భోగాపురం, ఫిబ్రవరి 10, మేజర్ న్యూస్ :** విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని, నేటి పోటీ తత్వంలో విద్యార్థుల మేధాశక్తిని మరింత పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజాం జి.ఎం.ఆర్ కళాశాల ఈఈఈ విభాగ అసోసియేట్ ప్రొఫెసర్, డా. అయ్యరావు తెలియజేశారు. సోమవారం ముంజేరు మిరాకిల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'మ్యాట్లాబ్, సిములింక్' అనే అంశంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణకు అయ్యరావు శిక్షణ నిపుణులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమం ఈఈఈ విభాగానికి చెందిన ఈఈఈ విభాగాధిపతి కె.అప్పలరాము అధ్యక్షతన నిర్వహించారు. వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుండి వచ్చిన వందమంది విద్యార్థులకు "మ్యాట్లాబ్, సిములింక్" అనే అంశంలో శిక్షణ ఇస్తూ ప్రయోగాత్మక వివరణలు, రియల్ టైమ్ ప్రాజెక్టులు, పరిశ్రమలకు అనుగుణంగా అవసరమైన కేస్ స్టడీస్ పై పలు అంశాలను వివరించారు. ఈ టూల్ ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ కంట్రోల్ సిస్టమ్స్, ఆటోమోటివ్ (ఈవి) రంగాలలో మోడల్ బేస్డ్ డిజైన్ కోసం విస్తృతంగా ఉపయోగిస్తారని దీనిద్వారా విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్. డాక్టర్ బి. శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.అర్జునరావు, కళాశాల అడ్మినిస్ట్రేషన్, యాజమాన్యం పాల్గొన్నారు. అనంతరం వివిధ కళాశాలల నుండి వచ్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది.

# ఎవరికి పట్టని జడ్పీ స్థలం

## కోట్లు విలువ చేసే ఈ స్థలంలో కొందరు బాగా



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 9, మేజర్ న్యూస్:** కబ్జాకు గురవుతున్న జడ్పీ స్థలాన్ని ఇటు మండల పరిషత్ గాని అటు జిల్లా పరిషత్ అధికారులు గానీ పట్టించుకోకపోవడం వలన ఈ స్థలం కబ్జాకు గురైంది. అప్పట్లో 90 సెంట్లు వరకు ఉన్న ఈ స్థలం జాతీయ రహదారి విస్తరణ పనుల్లో కొంతవరకు పోవడంతో హైవే జడ్పీ కి పరిహారాన్ని కూడా అందించారు. మిగిలిన స్థలంలో ఓ వ్యక్తి దౌర్జన్యంగా టిఫిన్ సెంటర్ తో పాటు క్రమేనా పక్కన గృహాన్ని కూడా నిర్మించేశారు. తర్వాత కొందరు పక్కా గృహాన్ని నిర్మించడంతో కోర్టు కూడా వెళ్లడంతో కోర్టు స్టేటస్కో కూడా విధించింది. జడ్పీ కి చెందిన మిగిలిన స్థలాలను కూడా పలు దుకాణాలు వెలిసిపోవడంతో పాటు వెనక భాగంలో పశువుల శాలలో, గడ్డి మెట్లు వేసి ఆ స్థలాలను కూడా ఆక్రమించుకునే ప్రయత్నాలకు శ్రీకారం చుట్టారు. గతంలో రాత్రి మీదే ఇదే జడ్పీస్థలంలో ఓ రియల్ ఎస్టేట్ దారుడు మండలంలో ఉన్న ఓ కీలక నాయకుడు అండదండలతో రహదారిని కూడా నిర్మించేశాడు. తర్వాత విషయాన్ని తెలుసుకున్న మండల్ అధికార యంత్రాంగం తో పాటు రెవెన్యూ అధికారులు కూడా ఆ స్థలాన్ని పరిశీలించి నియంత్రణ చర్యలు చేపట్టారు. తర్వాత ఈ స్థలంపై హెచ్చరికల బోర్డులో ఏర్పాటు చేయడం గానీ, ఆక్రమణలను తొలగించి ఫెన్సింగ్ వేసే చర్యలు చేపట్టడం గాని చేపట్టకపోవడంతో ఈ స్థలాలను తమవే అన్నట్టుగా ఆక్రమించుకొని కోట్లాది రూపాయల భూమిని స్వాహా చేసేందుకు ప్రయత్నిస్తున్న మండల పరిషత్ అధికారులు గానీ జడ్పీ అధికార సిబ్బంది గానీ పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విలువైన భూమిని ఇప్పటికైనా అధికార యంత్రాంగం పరిరక్షించే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 9, మేజర్ న్యూస్ :** ఈనెల 12న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఎఐటియుసి నాయకులు మొయిద పాపారావు, సిఐటియుసి నాయకులు కిల్లంపల్లి రామారావు, ఇఫ్టూ నాయకులు నామాల తిరుపతిరావు కోరారు. నెల్లిమర్ల జూట్ మిల్ గేటు వద్ద కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నో పోరాటాలు, ప్రాణత్యాగాలు చేసి కార్మికుల సాధించకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని చెప్పారు. 29 కార్మిక చట్టాలను కేంద్రం రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చిందన్నారు. కార్మికుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న 8 గంటల పనిదినాన్ని 12 గంటలకు పెంచడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. ఈపిఎఫ్ పింఛను రూ.9 వేలు చెల్లించాలని కోరారు. అలాగే మహాత్మాగాంధీ ఉపాధిహామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కనకల అప్పలనాయుడు, మొయిద ఆదినారాయణ, యడ్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి రూ.10 వేలు చొప్పున జరిమానా



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 9, మేజర్ న్యూస్ :** మద్యం సేవించి వాహనం నడిపిన ఇద్దరు వ్యక్తులకు రూ.10 వేలు చొప్పున జరిమానా విధించినట్లు ఎస్ఐ బి గణేష్ వెల్లడించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీచల నిర్వహించిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలను నడిపిన సారిపల్లి, కొండపేట గ్రామాలకు చెందిన వ్యక్తులకు స్పెషల్ జిఎఫ్ సిఎం కోర్టు రూ.10 వేలు చొప్పున జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు. రోడ్డు భద్రతలో భాగంగా అందరూ విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాన్ని నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# వసతి గృహాన్ని సందర్శించిన పోలీస్ బృందం



**చీపురుపల్లి ఫిబ్రవరి 9 (మేజర్ న్యూస్) :** చీపురుపల్లి డీఎస్పీ ఎస్ రాఘవులు ఆధ్వర్యంలోని పోలీసు బృందం సోమవారం లావేరు రోడ్డు లో ఉన్న ప్రభుత్వ వసతి గృహాన్ని సందర్శించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శంకర్రావు, ఎస్సై ఎల్.దామోదరరావు ఆధ్వర్యంలో అక్కడ ఉన్న భద్రత చర్యలను తనిఖీ చేశారు. విద్యార్థినులతో మమేకమై వారి యొక్క కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సంఘటనలను ఉదహరిస్తూ ఆడపిల్లలపై జరుగుతున్న అగత్యాలు వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగ అపరిచిత వ్యక్తులు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ నేరాలు వాటి పట్ల అవగాహన, రహదారి భద్రత నియమాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి పద్మిని పాల్గొన్నారు.

## వియ్యంపేట సోషల్ వెల్ఫేర్ ఎస్సీ బోయిస్ హాస్టల్‌లో పదివతరగతి విద్యార్థులకు రెసిడెన్షియల్ కోచింగ్ ప్రారంభం

**కొత్తవలస, లక్కవరపుకోట, వేపాడ మండల విద్యాశాఖ అధికారులు**





**కొత్తవలస. ఫిబ్రవరి 9 మేజర్ న్యూస్ :** పదివతరగతి పబ్లిక్ పరిక్షలు మార్చి- 2026 సంవత్సరం నకు సంబంధించి, ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యలో వెనుకబడిన విద్యార్థులు మరియు లాంగ్ ఆబ్ సెంట్స్ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాదించేందుకు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది ప్రతి విద్యార్థి పాస్ అవ్వాలని ఆలోచనతో విద్యాశాఖ ఆదేశాలు మేరకు రెసిడెన్షియల్ శిక్షణా కార్యక్రమంను కొత్తవలస మండలం వియ్యంపేట సోషల్ వెల్ఫేర్ ఎస్సీ బాయ్స్ హాస్టల్‌లో సోమవారం పారంభించడమైనదని ఎంఈఓ శ్రీదేవి.శ్రీనివాసరావు తెలిపారు శృంగవరపు కోట నియోజకవర్గంలోని వేపాడ కొత్తవలస జామి లక్కువరపుకోట మండ లాల నుంచి సుమారు 37 మంది విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. తరగతులు చెప్పేందుకు వచ్చిన అధ్యాపకులను ఉద్దేశించి ఎంఈఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి చదువులో ప్రత్యేక క్లాసులు తీసుకుని విద్యను తెలపాలని తెలియ జేశారు. ఈ ప్రత్యేక తరగతుల నిమిత్తం వియ్యంపేట బాలుర వసతి గృహంలో నలుగురు ఎంఈవోలతో పాటుగా ఒక హెచ్ఎం, అధ్యాపకులను ప్రభుత్వ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు విద్యార్థులకు భోజన వసతి సౌకర్యాలు అన్ని ఈ వసతి గృహం లోనే ఏర్పాటు చేసిందని కనుక పదో తరగతి విద్యార్థి శత శాతం పాస్ అవ్వడమే ధ్యేయంగా క్లాసులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తవలస మండల విద్యాశాఖ అధికారులు జి.శ్రీ దేవి, బి.శ్రీనివాసరావు, లక్కవరపుకోట ఎంఇఓ-2 జి.శ్రీనివాసరావు, వేపాడ మండల విద్యా శాఖ అధికారి-2 పి.బాలబాస్కర్, డైట్ లెక్చరర్ ఉమామహేశ్వరరావు, వివిధ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులు, క్లస్టర్ సిఆర్ఎంటి, అర్జునరావు, వివిధ పాఠశాల, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## లడ్డూ కల్తీ పై కూటమి ప్రభుత్వం ఆరోపణలు ప్రజలు నమ్మే స్థితిలో లేరు

**- మాజీ ఎమ్మెల్యే శంభంగి**



**బొబ్బిలి, ఫిబ్రవరి 09: మేజర్ న్యూస్ :** అన్ని దర్యాప్తు సంస్థలు ఎలాంటి కల్తీ జరగలేదని రిపోర్ట్ ఇచ్చినప్పటికీ, శ్రీవారి లడ్డు కల్తీ జరిగిందని అధికార పార్టీ చేస్తున్న ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు హితవు పలికారు. ఈ మేరకు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దయచేసి ఈ వ్యవహారాన్ని ఇక్కడితో ముగించి, పరిపాలన మీద దృష్టి పెట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను మరియు అధికార పార్టీ నాయకులను శంభంగి కోరారు. ఈయనతో పాటు జిల్లా వైఎస్సార్ సీపీ నాయకులు శంభంగి వేణుగోపాల్ నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ మండల పార్టీ అధ్యక్షుడు దామోదర్ పాల్గొన్నారు.

# నేడు కమిషనర్‌గా బాలస్వామి బాధ్యతల స్వీకరణ




**విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 9: మేజర్ న్యూస్ :** విజయనగరం నగర పాలక సంస్థ కమిషనర్‌గా బి .బాలస్వామి మంగళవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. అనంతపురం నగర పాలక సంస్థ కమిషనర్ గా పనిచేస్తున్న బాలస్వామిని విజయనగరం కమిషనర్ గా నియమిస్తూ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే మంగళ వారం ఉదయం 11 గంటలకు కమిషనర్ గా ఆయన బాధ్యతలు స్వీకరిస్తారని ఇక్కడికి సమాచారం అందింది. ఇందుకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

**అనేక సవాళ్లు స్వాగతం :** నగర పాలక సంస్థ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించనున్న బాలస్వామికి అనేక సమస్యలు, సవాళ్లు స్వాగతం పలకనున్నాయి. ఇక్కడ దిగువ స్థాయి ఉద్యోగులే నగర పాలక సంస్థ కార్యాలయాన్ని ఏలుతున్నారు. వారి కబంధ హస్తాల్లోనే నగర పాలన జరుగుతోంది. చేసేది ఉన్న ఉద్యోగమైనా వీళ్ల పెట్టే ఫిట్టింగ్ లు భయంకర మైనవి. ఇక్కడ వీరు చెప్పిందే వేదం. పాలన అంతా వీరి కనుసన్నల్లోనే జరుగుతోంది. ఏయే విభాగాల్లో ఏం జరుగుతుందో క్షణాల్లో వీరందరికీ తెలుస్తోంది. వీరంతా గూడు పుఠాణిని వ్యవహరిస్తారు. ఎవరినైనా గుప్పిట్లో పెట్టుకోవడం వీరికి వెన్నతో పెట్టిన విద్య. కొత్తగా ఏ కమిషనర్ వచ్చినా ఆయనతో బాగా పరిచయాలు పెంచుకుని సెక్షన్ ఆఫీసర్లను కనీసం ఖాతరు చేయకపోవడం వీరిలో కొంతమంది ఉద్యోగుల నైజం.

**ప్రక్షాళన చేయకపోతే ప్రమాదమే :** కమిషనర్ గా బాలస్వామి ప్రశాంతంగా పాలన సాగించాలంటే కార్యాల యాన్ని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పాతుకుపోయిన సీనియర్, జూనియర్ అసిస్టెంట్లతోపాటు కంప్యూటర్ ఆపరేటర్లు కూడా మార్చాల్సిన అవసరం ఉంది. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా నగర పాలక సంస్థ కార్యాలయాన్ని తన గుప్పిట్లో పెట్టుకొని శాసిస్తున్న కొంత మంది ఉద్యోగుల పెత్తనానికి చెక్ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**బాధ్యత లేని కీలక అధికారులు :** నగర పాలక సంస్థ కార్యాలయంలో కీలకమైన అధికారులు బాధ్యతగా పనిచేయడం లేదనే ఆరోపణలున్నాయి. ముఖ్యంగా ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ విభాగం అధికారుల పనితీరు అస్తవ్యస్తంగా తయారైంది. ఈ విభాగాల్లో అవినీతి రాజ్యమేలు తోంది. ఈ విభాగాల అధికారుల పనితీరుపై ఫిర్యాదులు అందుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు.

## ఆర్థిక సంవత్సరం ముగుస్తోంది... 50 శాతం దాటని పన్నుల వసూళ్లు

**- జిల్లా వ్యాప్తంగా ఆరుగురికి శ్రీ ముఖాలు**

**చీపురుపల్లి ఫిబ్రవరి 9 మేజర్ న్యూస్ :** ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా 50 రోజులే సమయం ఉంది ఇప్పటికి ఇంటి పన్నుల బకాయిలు వసూలు 50 శాతం కూడా దాటకపోవడంతో ప్రభుత్వం సీరియస్ అవుతోంది. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఏడు శాతం నుంచి 14 శాతం లోపు పన్నులు వసూలు చేసిన ఆరుగురు పంచాయతీ కార్యదర్శిలకు శ్రీ ముఖాలు (షోకాజ్ నోటీసులు) జారీచేసింది. ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం నుండి శ్రీ ముఖాలను సంబంధిత ఎంపీడీఓ లకు చేరాయి.

పంచాయతీ వ్యవస్థ రూపురేఖలు మార్చేందుకు ప్రభుత్వం పలు సంస్కరణలు అమలు చేస్తూ అధికారులను పరుగులు పెట్టిస్తున్నా అంతటి ఫలితాలు సాధించడంలో వైఫల్యాలు ఎదురవుతూనే ఉన్నాయి. గ్రామ స్థాయి నుంచి మహా నగరాల వరకు ఆన్లైన్ విధానాన్ని అమలు చేస్తున్నప్పటికీ అనుకున్న ఫలితాలు సకాలంలో సాధించలేకపోతుంది. ఇంటిపన్నులతో పాటు ఇతర పంచాయతీ ఆదాయాలను వసూలు చేసేందుకు ప్రభుత్వం యాప్ ద్వారా చర్యలు చేపట్టి అధికారులకు లక్ష్యాలను నిర్దేశించింది. జిల్లా వ్యాప్తంగా కేవలం ఇంటి పన్నులు రూ.1539.43 లక్షలు వసూలు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు రూ.700.41 లక్షలు మాత్రమే వసూలు అయ్యింది. ఇంకా రూ.55.51 శాతం వసూలు చెయ్యాల్సి ఉంది. ఇది కేవలం ఇంటి పన్నులకు సంబధించి, ఇంకా ఎరియర్ బకాయిలు, పన్నేతర వసూళ్లలో కూడా ప్రభుత్వం ఆశించినంత పురోగతి కనిపించలేదు.

ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా 50 రోజులు మాత్రమే ఉన్నా 50 శాతం కూడా వసూళ్లు పూర్తి చేయకపోవడంతో ప్రభుత్వం ఆగ్రహించింది. దీంతో అధికారులు జిల్లాలోని జామి మండలం తాండ్రంగి, మెంటాడ మండలం జక్కువ, చీపురుపల్లి మండలం రావివలస, ఎస్ కోట మండలం ధర్మవరం, గరివిడి మండలంలో శివరాం, దుమ్మెద పంచాయతీ కార్యదర్శులకు శ్రీ ముఖాలు అందజేశారు. వీరంతా ఏడు నుంచి 15 శాతం లోపు మాత్రమే పన్నులు వసూలు చేశారనే కారణంతో షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అందుకున్న నోటీసులకు సంబంధించి పదిరోజుల్లో సమాధానం చెప్పాల్సి ఉంది. కాగా పంచాయతీ వ్యవస్థలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు కారణంగా అధికారులు తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారన్న విమర్శలు లేకపోలేదు. ఒకవైపు సర్వేలు, పారిశుధ్య పనుల పర్యవేక్షణ, కార్యాలయ పనులతో సతమతమయ్యే కార్యదర్శులకు పన్నుల వసూల్ కి వెళ్ళే చోట కూడా చుక్కెదురవుతోంది. గ్రామాల్లో పనులు లేకపోవడం, వ్యవసాయం జరగకపోవడం వంటి వాటితో ఆదాయాలు లేక ప్రజలు పన్నులు కట్టేందుకు ఆసక్తి కనబరచక పోవడం వంటి కారణాలు కార్యదర్శులను వేధిస్తోంది.

# ఆస్తి పన్ను వసూళ్లపై దృష్టి పెట్టండి

**- మొండి బకాయిదారుల కుళాయి కనెక్షన్లు తొలగించండి - నగర పాలక సంస్థ కమిషనర్ అప్పలరాజు ఆదేశం**





**విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 9 మేజర్ న్యూస్ :** నగరంలో ఆస్తి పన్ను వసూళ్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని నగర పాలక సంస్థ కమిషనర్ కిల్లాన అప్పలరాజు ఆదేశించారు. నగరంలో 18, 19, 20 సచివాలయాల పరిధిలో సోమవారం ఆయన పర్యటించారు. అధిక మొత్తంలో పన్ను బకాయి ఉన్న గృహాల వద్దకు వెళ్లి తక్షణమే పన్నులు చెల్లించాలని డిమాండ్ చేశారు. సంవత్సరాల తరబడి పన్నులు చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న నివాస,నివాసేతర భవన యజమానుల విద్యుత్ కనెక్షన్లు, కుళాయి కనెక్షన్లను తొలగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుతున్న తరుణంలో తక్షణమే పన్నులు చెల్లించాలని చెప్పారు. వ్యాపార వర్గాలు డి&ఓ ట్రేడ్ లైసెన్సులు రెన్యువల్ చేసుకోవాలన్నారు. అలాగే అనుమతులు పొందనివారు తక్షణమే లైసెన్సులను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సంత పేట జంక్షన్‌లో ఎల్.కోట పోలీసుల వాహన తనిఖీలు



**లక్క వరపు కోట ఫిబ్రవరి 9 (మేజర్ న్యూస్ ) :** మండలం లోని సంత పేట జంక్షన్ వద్ద విశాఖ అరకు ప్రధాన రహదారి పై ఎల్ కోట ఎస్ ఐ నవీన్ పడాల్ ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వాహన దారుల పాత చాలా నాలు కట్టించడం తో పాటు హెల్మెట్ లేకుండా వాహనం నడిపే వారికి వేగంగా వాహనాలు నడిపే వారిని ఆపి వారికి కౌన్సిలింగ్ చేశారు అలాగే డ్రంక్ ఒ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అతి వేగం ప్రమాదం అని హెల్మెట్ లేకుండా వాహనం నడపటం తాగి వాహనం నడపటం చట్ట రీత్యా నేరం అని వాహనం నడిపే టప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు అలాగే పండగల సమయం కనుక అనవసర తగాదాలకు పాల్పడి పోలీస్ కేసుల బారిన పడవద్దు అని సూచించారు ప్రశాంత వాతావరణం లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించ వద్దు అని అలాగే అసాంఘిక కార్య క్రమాలకు పాల్పడవద్దు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సిలు సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి : ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, ఫిబ్రవరి 09: మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలంలో ఉన్న కృపావలస, రమణవలస, దీవెనవలస గ్రామాల లో ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయన) సోమవారం పర్యటించారు. ఈ మేరకు నేరుగా గిరిజనులను ఎమ్మెల్యే బేబినాయన, జనసేన బొబ్బిలి నియోజకవర్గ సమన్వయకర్త గిరడ అప్పలస్వామి కలిసి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు.బొబ్బిలి మండలంలో ఉన్న కృపావలస, రమణవలస, దీవెనవలస గ్రామాల గిరిజనులు తమకు ప్రభుత్వం వారు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ గత నెలలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి వినూత్నంగా అభ్యర్థించడం జరిగింది. గౌరవ శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) దృష్టిలో ఆయా గ్రామాల సమస్యలు ఉన్నప్పటికీ, వాటి పరిష్కారానికి గిరిజనులు తమవంతుగా ప్రయత్నం చేశారు.

ఎమ్మెల్యే తమవెంట రెవిన్యూ అధికారులను తీసుకువెళ్లి వారికి ప్రభుత్వం తరపున చేయదగిన ఏర్పాట్లను గురించి చర్చించారు.. తక్షణమే ఆ ప్రాంతాన్ని సర్వే చేసి, రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టేవిధంగా చూడాలని ఆదేశించారు. గిరిజనులు అటవీ భూములను చదును చేసి వ్యవసాయం చేస్తూ, జీవనం సాగిస్తున్న నేపథ్యంలో వారికి కొన్ని సదుపాయాలను ప్రభుత్వం తరుపున కల్పించడంలో ఉన్న సవాళ్లను పరిష్కరించే విధంగా చూడాలని అధికారులను కోరారు. ప్రభుత్వం ద్వారా ఆ సమస్యలు పరిష్కారం అయ్యేలోగా, తన సొంత నిధులతో సోలార్ పవర్ ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేస్తానని, అలాగే బోరు తీయించి త్రాగునీటి సౌకర్యం కూడా కల్పిస్తానని తెలిపారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారితో మాట్లాడి గిరిజనుల పిల్లలకు అంగన్వాడీ తరుపున కల్పించాల్సిన సదుపాయాలను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. కొందరు గిరిజనులు మక్కువ మండలం నుంచి, సాలూరు మండలం నుంచి వచ్చి స్థిరపడినందున వారిని దగ్గరలో ఉన్న పంచాయితీలో విలీనం చేసేందుకు గల అవకాశాలను పరిశీలించమని అధికారులకు తెలిపారు. దానివలన వారికి రేషన్ కార్డు, క్యాస్ట్ సర్టిఫికెట్ వంటివి ఇవ్వడానికి వీలవుతుందని తెలియజేశారు. ఎల్లుండు నుంచి ప్రారంభం అవుతున్న అసెంబ్లీ సమావేశాలలో ఈ సమస్యను గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళే ప్రయత్నం చేస్తానని తెలిపారు. జనసేన ఇంచార్జ్ గిరడ అప్పలస్వామి సహకారంతో ఆ గ్రామాల గిరిజనులకు అన్ని సదుపాయాలను త్వరలోనే కల్పిస్తామని హామీ ఇచ్చారు. తాను మరియు అప్పలస్వామి గ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని వారికి ఎప్పుడు ఎలాంటి సహాయం కావాలన్నా తమకు తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, బొబ్బిలి నియోజకవర్గ జనసేన నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# తెట్టంగిలో ఉపాధి హామీ పనులు వెంటనే చేపట్టాలి



**గుర్ల ఫిబ్రవరి9 (మేజర్ న్యూస్) :** మండలంలో తెట్టంగి గ్రామంలో ఉపాధి హామీ పథకం అమలు చేయాలని మాజీ మండల పార్టీ అధ్యక్షులు జమ్ము స్వామి నాయుడు, గ్రామ ఎంపీటీసీ జమ్ము లచ్చన్న, తదితరులు ఉపాధి హామీ ఈసీ మరియు ఎంపీడీవో ఏవో జీ వరప్రసాద్‌కు సోమవారం వారు కోరారు. ఈ సందర్భంగా స్వామి నాయుడు మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి హామీ పనులు చేయకుండా సంబంధిత అధికారులు తాత్సారం చేస్తున్నారని ఇది సమంజసం కాదని అన్నారు. వలస కూలీలను అరికట్టేందుకు ఉపాధి హామీ పథకం దోహదపడుతుందని ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని గ్రామంలో ఉన్న ప్రజలు కూలి పనుల లేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. ప్రతి గ్రామంలో ఉపాధి పనులు జరుగుతున్నాయి గాని మా గ్రామంలో జరగపోవడానికి కారణం అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను మధ్యలో ఆపేయడం ఎంతవరకు సబబుగా ఉందని వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. వారితో పాటుగా గ్రామ పెద్దలు పలువురు పాల్గొన్నారు.

# బాలికలు రక్షణ కోసం అన్ని చర్యలు : ఎస్ఐ వెలమల ప్రసాదరావు

**రామభద్రపురం, ఫిబ్రవరి 9 (మేజర్ న్యూస్) :** వసతి గృహాల్లో చదువుతున్న బాలికలు రక్షణ కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఎస్ఐ వెలమల ప్రసాదరావు తెలిపారు. మండల పరిధిలోని బూసాయవలస కస్తూరిబా పాఠశాల విద్యార్థినిలతో సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటు గురించి ఉపాధ్యాయులతో చర్చించారు. అలాగే బాలికలు కూడా విద్యపైనే ఎక్కువ శ్రద్ధ చూపాలని తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి సమస్య ఉన్నా తమకు సమాచారం అందివ్వాలని సూచించారు. ముఖ్యంగా గుడచ్, బ్యాడ్ టచ్ తదితర వాటిపై వారికి సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ నాగార్జున కూడా పాల్గొన్నారు.



# చిన్నబజారు వీధిలో నూతన రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, ఫిబ్రవరి 09: మేజర్ న్యూస్ :** బొబ్బిలి పట్టణంలో, 5 మరియు 6వ వార్డులకు సంబంధించిన నూతన రోడ్డు నిర్మాణానికి శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ మేరకు చర్చి సెంటరు వద్ద ఉన్న రామాలయం నుంచి మార్కెట్ నాలుగు రోడ్ల జంక్షన్ వరకు రూ18.5 లక్షలతోలి ఈ రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు.అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంబర్కి శరత్, రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ సుంకరి సాయిరమేష్, 6వ వార్డు కౌన్సిలర్ మరియు బొబ్బిలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు, 5వ వార్డు కౌన్సిలర్ వెలగాడ హైమావతి, మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి, పలు వార్డు ఇంచార్జులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# హృద్రోగంకు గురైన వారికి సి.పి.ఆర్.తో పునర్జన్మను అందించవచ్చు : ఎస్పీ



**విజయనగరం (మేజర్ న్యూస్) :** సుఖీభవ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆర్మ్డ్ రిజర్వు పోలీసు సిబ్బందిని సి.పి.ఆర్.లో సుశిక్షులను చేసేందుకు జిల్లా పోలీసు కార్యాలయంలో ఫిబ్రవరి 9న శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ – సమాజానికి మెరుగైన సేవలందించేందుకు పోలీసు సిబ్బందిని సి.పి.ఆర్. నిర్వహించుటలో సుశిక్షులను చేసేందుకు సుఖీభవ ఆసుపత్రి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఏదైనా రహదారి ప్రమాదం లేదా మరేదో సంఘటన జరిగినట్లుగా సమాచారం అందిన వెంటనే ఫ్రంట్ లైను వారియర్ సంఘటనా స్థలానికి చేరేది పోలీసులేనన్నారు. సంఘటనా స్థలంలో గాయాలతో అపస్మారక స్థితిలో ఉన్న వారికి అవసరాన్ని బట్టి గోల్డెన్ అవర్స్ లో సి.పి.ఆర్. చేస్తే, వారికి పునర్జన్మ అందించిన వారమవుతామన్నారు. అయితే, సి.పి.ఆర్. ఎప్పుడు, ఎలా, ఎంతసేపు నిర్వహించాలన్న విషయాలపై తప్పనిసరిగా పూర్తి అవగాహన ఉండాలన్నారు. వైద్యులు సూచించిన పద్ధతిలో సి.పి.ఆర్. నిర్వహిస్తే, సత్ఫలితాలిస్తుందన్నారు. రెగ్యులర్ జీవితంలో మన బంధువులు లేదా చుట్టు ప్రక్కల వారికి లేదా అపస్మారక స్థితిలో ఉన్న వారికి అవసరమైన సందర్భాల్లో సి.పి.ఆర్. నిర్వహించే విధానం పట్ల పోలీసు సిబ్బందిని సుశిక్షులను చేసేందుకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అన్నారు. సుఖీభవ ఆసుపత్రి వైద్యులు డా॥ పి.ఎస్.వి.రామారావు మాట్లాడుతూ ఏ పరిస్థితుల్లో సి.పి.ఆర్. అందించాలన్న విషయం పట్ల అవగాహన అవసరమన్నారు. గుండె నుండి రక్త ప్రసరణ ఆగిపోయినపుడు గుండె కొట్టుకోవడం ఆగిపోతుందని, కార్డియక్ అరెస్టును గుర్తించి, సకాలంలో స్పందించి సి.పి.ఆర్. చేస్తే, తిరిగి గుండెపని చేస్తుందని, తద్వారా మనిషి ప్రాణాలను నిలపవచ్చునన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సుఖీభవ ఆసుపత్రి వైద్యులు డా॥ పి.ఎస్.వి.రామారావు రిజర్వు ఇన్స్పెక్టర్లు ఎన్.గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, టి.శ్రీనివాసరావు, సుఖీభవ ఆసుపత్రి టెక్నికల్ సిబ్బంది, మార్కెటింగు ఎగ్జిక్యూటివ్ సత్తిబాబు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అధ్వాన్నంగా ఇట్లామామిడిపల్లి రోడ్డు

**రామభద్రపురం, ఫిబ్రవరి 9 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని ఇట్లా మామిడిపల్లికి వెళ్లే రహదారి అధ్వాన్నంగా తయారైంది. సుమారు 15 ఏళ్ల కిందట పిఎంజి ఎవెస్‌వి పథకం కింద ఈ రోడ్డు నిర్మాణం చేపట్టారు. అప్పటి నుంచి సంబంధిత శాఖాధికారులు ఈ రోడ్డు మరమ్మతులు చేయకపోవడంతో గోతులు, గుంతలమయం అయింది. దీంతో ఈ రోడ్డుగుండా ప్రయాణిస్తున్న వాహనచోదకులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే మరికొంత మంది ప్రమాదాలకు గురవుతున్నారని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతోపాటు రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో రోడ్డు పూర్తిగా ఇరుకుగా మారిపోయి నడవడానికి కూడా ఇబ్బందిగా ఉందని గ్రామానికి చెందిన బెల్లాన నరసింగరావు తెలిపారు. ఇటీవల మండల టీడీపీ అధ్యక్షుడు కరణం విజయభాస్కరరావు తన సొంత నిధులతో ఈ గోతులు, గుంతలు పూడ్చి, పిచ్చిమొక్కలు తొలగించినప్పటికీ మళ్లీ రోడ్డు పూర్తిగా పాడైంది. ఇప్పటికైనా ఈ రోడ్డు దుస్థితిని దృష్టిలో ఉంచుకొని కొత్త రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్థులు ముక్తకంఠంతో కోరుతున్నారు.



# విద్యా రంగంలో మన్యం జిల్లా పనితీరు భేష్ : సీఎం చంద్రబాబు నాయుడు



**పార్వతీపురం (మేజర్ న్యూస్) :** రాష్ట్రంలోని విద్యా రంగంలో మన్యం జిల్లా అద్భుతమైన పనితీరును కనబరుస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కొనియాడారు. జిల్లా విద్యాశాఖ సాధించిన ప్రగతిపై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ, అధికారులను, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. గత మూడేళ్లుగా ఎస్ఎస్‌సి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో జిల్లా ప్రథమ స్థానంలో ఉంటుందన్నారు. రాష్ట్ర సచివాలయం నుంచి సోమవారం జిఎస్‌డిపి వృద్ధి రేటు స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలు, ఆదాయార్జన శాఖలు, 10 సూత్రాల అమలు యాక్షన్ ప్లాన్, విద్యా, వైద్యం, ఎపికి పెట్టుబడులు, పిపిపి ప్రాజెక్టుల పురోగతి, రియల్ టైమ్ గవర్నెన్సులో భాగంగా అవేర్, డేటా లేక్ సహా పాలనలో ఏఐ టూల్స్ ఇతర సాంకేతికత వినియోగం, నీటి సంరక్షణ చర్యలు, తదితర అంశాలపై రాష్ట్ర మంత్రులు, కార్యదర్శులతో కలిసిజిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులతోముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరం నుంచి కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి, ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, జెసి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ కె.హేమలత, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా అధికారులు హాజరయ్యారు.

# ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం...

## - ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్



**పార్వతీపురం, ఫిబ్రవరి 9: మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన నిర్వహించే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి పార్వతీపురం మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక గిరిజన భవనం దగ్గర విలేకరులతో మాట్లాడదుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలన్నారు. బ్రిటిష్ నాటి కాలంలో అనేక పోరా టాల ఫలితంగా ఎందరో త్యాగాలు చేసి సాధించుకున్న 44చట్టలలో 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడం చట్ట విరుద్ధమ న్నారు. కార్పొరేట్లకు కార్మికుల శ్రమను ఈ ప్రభుత్వం దోచిపెడుతుందని ఆయన విమర్శించారు. అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు అందించడంలో పూర్తిగా ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు.

కార్మికుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణి విడనాడాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నాశనం చేస్తున్నా నోరు మెదపడం లేద న్నారు. కార్పొరేట్ల ఒత్తిడితోనే పాలకవర్గం లేబర్ కోడ్లను అమల్లోకి తెచ్చిందని కార్మిక వర్గాన్ని మరింతగా దోచుకోవడానికి ఇది ఒక నిదర్శనమని దుయ్యబట్టేరు. కార్మిక వర్గానికి ఇప్పుడు ఉన్న హక్కులను కూడా తొలగించడం లేబర్ కోడ్ల సారాంశమని ఇప్పటివరకు కార్మిక చట్టాల్లో ఉన్న సారాన్ని పిండి వదిలేసినవే ఈ లేబర్ కోడ్లని అన్నారు. లేబర్ కోడ్లలో ఒకటి కూడా కార్మికులకు ఉపయోగపడే అంశం లేదన్నారు. రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల సమన్వయంతో జరుగుతున్నదని దేశవ్యాప్తంగా కార్మిక హక్కుల నిరసన గళాన్ని విప్పా నున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు సింహాద్రి దుర్గారావు, త్రినాధ్ పాల్గొన్నారు.

# ఏకీకృత కుటుంబ సర్వే నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలి

## - ఎంపీడీవో జి.పైడితల్లి వెల్లడి - గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు - పెద్దూరులో సర్వేను పరిశీలించిన ఎంపీడీవో పైడితల్లి



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 9 (మేజర్ న్యూస్) :** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పారదర్శకంగా చేపట్టి అందించేందుకు గ్రామ పంచాయతీల్లో ప్రస్తుతం చేపడు తున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (ఏకీకృత కుటుంబ సర్వే)ను నిర్దే శించిన సమయంలోగా పూర్తి చేయాల్సి ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు. మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు ఆధ్వర్యంలో చేపడుతున్న యూని ఫైడ్ ఫ్యామిలీ సర్వేను సోమవారం మండల పరిషత్తు అభివృద్ధి అధికారి జి పైడితల్లి పరిశీలిం చారు. ఈసందర్భంగా గ్రామంలో చేపడుతున్న ఏకీకృత కుటుంబ సర్వేకు సంబంధించి గ్రామ పంచా యతీ కార్యదర్శి బంటు అప్పారావు కు సూచనలు సలహాలను అందజేశారు. అనంతరం ఎంపీడీవో జి పైడితల్లి మాట్లాడుతూ ఏకీకృత కుటుంబ సర్వే ద్వారా ప్రతి ఇంటి నుంచి 38 కీలక అంశాలను సేకరిం చడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆధార్ లేదా ఐరిష్ ప్రమాణీకరణతో మొబైల్ యాప్ లో చేపట్టడం జరుగుతుందని ఎంపీడీవో పైడితల్లి వివరించారు. ఈసర్వేలో గృహ యజమాని వివరాలతో పాటు ఇంటి మ్యాపింగ్ చేయవలసి ఉందని సూచించారు. అదే విధంగా కుటుంబ సభ్యులకు వయస్సు విద్యార్హతలు ఉపాధి స్థితి వార్షిక కుటుంబ ఆదాయము భూమి వివరాలను సర్వేలో నమోదు చేయాల్సి ఉంద న్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్న ఉద్దేశంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీల్లో ఏకీకృత కుటుంబ సర్వేను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈపరిశీలన లో గ్రామపంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భిణీలు ప్రోటీన్ అధికంగా ఉండే సమతుల్య ఆహారం తీసుకోవాలి

## - గర్భిణీల ఆరోగ్యం పట్ల నిరంతర పర్యవేక్షణ ఉండాలి
## - వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్
## - గర్భిణీలు విధిగా పౌష్టికా హారం తీసుకోవాలి : డాక్టర్ తిరుమలప్రసాద్



గరుగుబిల్లి, ఫిబ్రవరి 9, మేజర్ న్యూస్: గర్భిణీలు పోలిక్ యాసిడ్, ఐరన్, కాల్షియం మరియు ప్రోటీన్ అధికంగా ఉండే సమతుల్య ఆహా రం తీసుకోవాలని గరుగుబిల్లి ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ ఆశ వర్కర్లకు సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సోమవారం ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన కార్యక్ర మంలో భాగంగా గర్భిణీలకు తనిఖీలు నిర్వహించడంతో పాటు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ మాట్లాడుతూ గర్భిణీల ఆరోగ్య శ్రేయస్సుకై వైద్య సిబ్బంది అంకిత భావంతో వైద్యసేవలు అందించాలని పేర్కొన్నారు. అదే విధంగా గర్భిణీల్లో రక్తహీనత, హైరిస్క్ సమస్యలు తలెత్తకుండా ఉండేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ సిబ్బందికి దిశ నిర్దేశం చేశారు.

మాతా శిశు సంరక్షణ కార్డుల్లో ఆరోగ్య తనిఖీలు, వైద్య పరీక్షల వివరాలు పరిశీలించి నివేదికలు హెచ్చు, తగ్గులు గుర్తించి గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాల న్నారు. గర్భిణీల్లో జ్వర లక్షణాలు గుర్తిస్తే హైరిస్క్‌గా పరిగణించి సత్వరమే సమాచారం ఇవ్వాలన్నారు. డీహైడ్రేషన్ కు గురికాకుండా ఎక్కువగా నీరు, ద్రవరూప ఆహారా న్ని తీసుకోవాలని గర్భిణీలకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రస వాలు జరిగేలా వైద్య సిబ్బంది చర్యలు చేపట్టాలని డాక్టర్ ఎన్ఎంకె తిరుమల ప్రసాద్ పేర్కొన్నారు. గర్భిణీలు రక్త హీనత, హైరిస్క్ సమస్యలకు గురి కాకుండా వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ఎన్ జగదీశ్వరి, హెల్త్ విజిటర్ చింతాడ ఉదయకుమారి, ల్యాబ్ టెక్నీషియన్ పొన్నగంటి శ్రీనువాసరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు విద్యుత్‌కు అంతరాయం

**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ 132/33కెవి ట్రాన్స్‌కో లోమరమత్తులు కారణంగా, 33/11కె.వి. పాలకొండ, లంబూరు,నవగం సబ్ స్టేషన్ పరిదిలో వుండే అన్నిగ్రామాలకు ఉదయం 9గం ల నుంచి 12 పి.ఎం. వరకు పాలకొండ మండలం పరిది లో వుండే అన్నిగ్రామాలకు అనగా పాలకొండ టౌన్ మరియు నవగం, అట్టలీ, బెజ్జి, వాటపగు, జంపర్ కోట, గొట్ట మంగళాపురం, చిన్న మంగళాపురం, మల్లివీడు, అర్దాలి, సింగుపురం, బెజ్జి, వోణి, డోలమడ మరియు తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయశీ కలుగుతుందని పాలకొండ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.విష్ణు మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

# పిఎంఎస్ఎంఎ, సంచార చికిత్సా శిబిరం తనిఖీ

## - గర్భిణిలు, దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యంపై పర్యవేక్షణ ఉండాలి
## - ఎన్.సి.డి పిఓ డాక్టర్ జగన్ మోహన్







**పార్వతీపురం రూరల్, ఫిబ్రవరి9, మేజర్ న్యూస్ :** గర్భిణిలు, దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యాన్ని ఎప్పటికపుడు పర్యవేక్షణ చేయాలని జిల్లా ఎన్.సి.డి అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. డోకిశీల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం సందర్శించి అక్కడ పిఎంఎస్ఎంఎ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. గర్భిణిల వైద్య పరీక్షల వివరాలు ఎంసిపి కార్డులో పరిశీలించి హైరిస్క్ గర్భిణీల ఆరోగ్యం మెరుగుకు ఏ విధమైన కార్యాచరణ చేస్తున్నారు అని వైద్య సిబ్బందిని ఆరా తీశారు. ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు, పౌష్టికాహారం సరిగా తీసుకుంటున్నారా అని పర్యవేక్షణ తప్పనిసరి అని తద్వారా రక్తహీనత నివారణ, గర్భిణీ తగ్గ బరువు,సురక్షిత ప్రసవం సాధ్యమని తెలిపారు. వార్డులో చికిత్స పొందుతున్న రోగుల ఆరోగ్యాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామంలో గిరిజన సంక్షేమ పాఠశాలను సందర్శించి సిక్ రూమ్, సిక్ రిజిస్టర్ నిర్వహణ తనిఖీ చేశారు. తాళ్ళబురుడి గ్రామంలో సంచార చికిత్సా శిబిరాన్ని తనిఖీ చేసి దీర్ఘకాలిక రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రతీ నెలా వారి ఆరోగ్యం ఏమేరకు మెరుగవుతుంది పర్యవేక్షణ ఉండాలన్నారు. ఎన్సిడి సర్వే ఆన్లైన్ లో పరిశీలించారు. అక్కడ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లల హెల్త్ స్క్రీనింగ్, 4డి వివరాలపై తెలుసుకున్నారు. పిల్లలు, కేంద్రం పరిశు భ్రంగా ఉండేలా శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ బి. ఐశ్వర్య, డా. మేఘన, డిప్యూటీ డెమో ప్రసాద్ , ఎం.ఎల్.హెచ్.పి భూలక్ష్మి, వైద్య ,అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా నల్లా బాలకృష్ణ ఎన్నిక

**– పార్వతీపురం మన్యం జిల్లా శాఖ హర్షం**



**పార్వతీపురం ఫిబ్రవరి 9 మేజర్ న్యూస్ :** విజయవాడలో ఈ నెల ఫిబ్రవరి 7, 8 తేదీలలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో నూతన రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో పార్వతీపురం మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు 'ఉపాధ్యాయ' పత్రిక సంపాదకులు నల్లా బాలకృష్ణ రాష్ట్ర కార్యదర్శిగా ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. బాలకృష్ణ రాష్ట్ర స్థాయి బాధ్యతలకు ఎంపికవ్వడం పట్ల జిల్లా కౌన్సిల్ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేసినట్లు జిల్లా అధ్యక్షుడు మహేష్ తెలిపారు. సుమారు 25 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత మన జిల్లాకు చెందిన వ్యక్తికి రాష్ట్ర సంఘంలో ప్రాధాన్యత లభించడం పట్ల సీనియర్ నాయకులు బంకురు జోగినాయుడు హర్షం వ్యక్తం చేశారు. 1995 నుండి సంఘంలో వివిధ హోదాలలో అత్యంత క్రమశిక్షణతో బాధ్యతలు నెరపిన బాలకృష్ణకి ఈ పదవి దక్కడం ఆయన అంకితభావానికి నిదర్శనమని నాయకులు కొనియాడారు. రాష్ట్ర కార్యదర్శిగా ఉపాధ్యాయుల హక్కుల సాధనలోనూ, విద్యా రంగ సమస్యల పరిష్కారంలోనూ బాలకృష్ణ క్రియాశీలక పాత్ర పోషిస్తారని పలువురు కార్యకర్తలు ఆశాభావం వెలిబుచ్చారు.

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే త్వరిత గతిన పూర్తి చేయాలి

**కోట సీతారాంపురం. రంగంపేట. నిడగల్లులో సర్వే పరిశీలన**

**ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్.డిప్యూటీ ఎంపీడీవో కేకే వర్మ**





**సీతానగరం, ఫిబ్రవరి 9, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పారదర్శకంగా చేపట్టి అందించేందుకు గ్రామ పంచాయతీల్లో ప్రస్తుతం చేపడు తున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టి పూర్తి చేయాల్సి ఉందని ఎంపీడీవో ఎం ఎల్ ఎన్ ప్రసాద్.డిప్యూటీ ఎంపీడీవో కేకే వర్మ లు అన్నారు.మండల పరిధిలోని కోట సీతారాంపురం. రంగంపేట. నిడగల్లు గ్రామాలలో ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శి లు కామేశ్వరరావు. ధనలక్ష్మి ఆధ్వర్యంలో చేపడుతున్న యూని ఫైడ్ ఫ్యామిలీ సర్వేను పరిశీలించారు.ఈసందర్భంగా గ్రామంలో చేపడుతున్న ఏకీకృత కుటుంబ సర్వేకు సంబంధించి గ్రామ పంచా యతీ కార్యదర్శి లకు అవసరమైన సూచనలు సలహాల ను అందజేశారు.అనంతరం ఎంపీడీవో మాట్లాడు తూ ఏకీకృత కుటుంబ సర్వే ద్వారా ప్రతి ఇంటి నుంచి 38 కీలక అంశా లను సేకరించడం జరుగుతుందని .ఆధార్ లేదా ఐరిష్ ప్రమాణీకరణతో మొబైల్ యాప్ లో చేపట్టడం జరుగుతుందని వివరిం చారు.ఈసర్వేలో గృహ యజమాని వివరాలతో పాటు ఇంటి మ్యాపింగ్ చేయవలసి ఉందని సూచించారు. అదే విధంగా కుటుంబ సభ్యులకు వయస్సు విద్యార్హతలు ఉపాధి స్థితి వార్షిక కుటుంబ ఆదాయము, భూమి వివరాలను సర్వేలో నమోదు చేయాల్సి ఉందన్నారు.అర్హు లైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్న ఉద్దేశంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ పంచాయ తీల్లో ఏకీకృత కుటుంబ సర్వేను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈపరిశీలనలో గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం నాయకులు దేవుని సైతం రాజకీయాల్లోకి లాగి నాటకాలు ఆడుతున్నారు

**రాజకీయాలలోకి దేవుని సైతం లాగిన కూటమి ప్రభుత్వ నాయకులు**

**హిందువుల మనోభావాలను దెబ్బతీయకుండా ఉండాలని వైసీపీ పార్టీకి క్షమాపణ చెప్పాలని డిమాండ్**

**శ్రీవారి లడ్డులో ఎలాంటి యానిమల్ ఫేట్ లేదని సిట్, సిబిఐ, ఎన్డిడిబి, ఎన్డిఆర్ఐ నివేదిక**

**పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు**



**సీతానగరం ఫిబ్రవరి 9 (మేజర్ న్యూస్) :** ఇచ్చిన హామీలను అమలు చేయలేక రాజకీయాలలోకి దేవుని సైతం లాగి కూటమి ప్రభుత్వ నాయకులు రాజకీయాలు చేస్తున్నారని పార్వతిపురం నియోజవర్గం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు ఈ మేరకు స్థానిక ఆర్ వి పార్థసారథి ఇంటి వద్ద పత్రిక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా శ్రీవారి భక్తులు, ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని చీ కొడుతున్నారని అయినా వారికి ఏమాత్రం సిగ్గుపడడం లేదని .ఇటీవల కాలంలో కూటమి ప్రభుత్వ పాలన పూర్తిగా ఫెయిల్ అయిందని హింసాత్మక ఘటనలతో రాష్ట్రం అధోగతి పాలన పట్టిస్తున్న పరిస్థితుల్లో ప్రజలంతా చి కొడుతున్నారు. ఇదే అదునుగా చంద్రబాబు నాయుడు తిరుపతి తిరుమల దేవస్థానం లడ్డు ప్రసాదం విషయంలో అనేక అబద్ధాలు ఆడుతూ డైవర్షన్ పాలిటిక్స్ కి తెరలేపారు అన్నారు. శ్రీవారి లడ్డులో ఎలాంటి యానిమల్ ఫేట్ లేదని సిట్, సిబిఐ, ఎన్డిడిబి, ఎన్డిఆర్ఐ నివేదికలను ఇచ్చినా కేవల వైయస్సార్ పార్టీ అధికారం లో ఉన్న సమయంలో శ్రీవారి లడ్డుకు వాడుతున్న నెయ్యిలో గొడ్డు, పంది కొవ్వు కల్తీ జరిగిందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి,అప్పటి తిరుపతి దేవస్థానం చైర్మన్గా వ్యవహరించిన వైవి సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి ఈ కల్తీకు సూత్రధారులని తప్పుడు ప్రచారంతో యావత్ ప్రపంచంలో హిందువులను, శ్రీవారి భక్తుల మనోభావాలతో ఆడుకుంటున్నారని ఈ పాపం ఊరికే పోదని ఆయన హెచ్చరించారు. అసలు లడ్డు ప్రసాదం జంతు, గోమాంసం, పందికొవ్వు కలిపినట్లు మీరు ఎలా నిర్ధారించారు. 2019లో బోలే బాబా సంస్థతో నెయ్యి ఒప్పందం ఎవరు చేశారు? 2024 జూలై 25న టీటీడీ గోడౌన్ నుంచి వెనక్కు పంపించిన 4 టేంకర్ల నెయ్యి తిరిగి ఎవరు టీటీడీకి పంపించారు?ఈ అంశాలపై సమాధానం ఇవ్వాలంటూ వైయస్సార్ పార్టీ చంద్రబాబు నాయుడుకు సవాల్. విసిరింది. రాష్ట్రంలో విద్వేషాలను రెచ్చగొట్టి ప్రభుత్వ పాలన, అభివృద్ధి పక్కదారిని పట్టిస్తున్నారని, వైఎస్ఆర్సిపి ను టార్గెట్ చేసి హింసను ప్రోత్సహిస్తూ భరితెగిస్తున్నారని అన్నారు. శ్రీవారి ప్రసాదంతో పరిహాసంకు ఫలితం అనుభవిస్తారని ఆయన హెచ్చరించారు. చివరకు టాయిలెట్ శుభ్రం చేసే కెమికల్స్ కూడా శ్రీవారి ప్రసాదంలో కలుపుతున్నారని మీరు ,మీ పచ్చ మీడియా అబద్ధాలు చెబుతూ నీచానికి దిగజారి పోయారని మండిపడ్డారు. ఇప్పటికైనా తిరుమల శ్రీవారికి క్షమాపణ చెప్పి ఇలాంటి చౌకబారు రాజకీయాలు చేయకుండా ముఖ్యమంత్రి హోదాను నిలబెట్టుకోవాలని . వైసిపికి ఉన్న ప్రజాబలాన్ని దెబ్బతీసేందుకు టిడిపి కూటమి ప్రభుత్వం ఆలోచిస్తుందని దీనిని ప్రజలు ఎవరు నమ్మరని . వైసిపి పై తప్పుడు ప్రచారాలు మానుకోవాలని దేవున్ని రాజకీయాలకు లాగడం అనేది పరిష్కారం కాదని వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలని . హిందువుల మనోభావాలను దెబ్బతీయకుండా ఉండాలని వైసీపీ పార్టీకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎం బాబ్జి వైసిపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బలగా శ్రీరామనాయుడు జిల్లా నాయకులు ఆర్ వి పార్థసారథి ఎన్ రామకృష్ణ బంకుర్ శంకర్రావు ఎంపిటిసిలు చల్లా జగదీష్ మాజీ డైరెక్టర్ ఎస్ తిరుపతిరావు సర్పంచులు బి తిరుపతిరావు ఏ తిరుపతిరావు మండల నాయకులు వై గోపాల్ నాయుడు బి ముకుందం సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మోటార్,ఆటో రంగం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో మోటార్ రంగం, మరియు ఆటో రంగంపై ఆధారపడి బతుకుతున్న కార్మిక వర్గానికి దన్నునిచ్చేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం చేయాలని,ఏపీ ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. పట్టణంలో ఫిబ్రవరి12న జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా కరపత్రం ఆవిష్కరణ సమావేశంలో యూనియన్ గౌరవాధ్యక్షులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాలా రమణారావు, ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు కాదా రాము మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, డీజిల్ ధరలు తగ్గిస్తుందని ఆశతో మోటార్రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కార్మిక వర్గం ఉందని, అధికారం వచ్చి రెండు సంవత్సరాలు దాదాపు అవుతున్న, నేటి వరకు ఈ సమస్య పట్ల చర్చ లేదని, అధికారం రాకముందు జనసేన నాయకులు, టిడిపి నాయకులు కార్మిక వర్గానికి వెన్నుదన్ను ఇస్తామని , భారాలు ఉన్న వాటిని తగ్గించేందుకు కృషి చేస్తామని చెప్పిన మాటలు నేడు ఏమయ్యాయో వారికే తెలియాలని తెలిపారు. మోటార్ మరియు ఆటో రంగంలో చలానాల పేరుతో ఇతర రాష్ట్రాల్లో కన్నా అధికంగా వసూల్ చేస్తున్నారని, గ్రీన్ టాక్స్ మోటార్ రంగాన్ని కుదేలు చేస్తుందని, కేరళ తరహా మోటార్ వర్కర్ల సంక్షేమ బోర్డు ని ఆంధ్ర రాష్ట్రంలో ఏర్పాటు చేయాల్సి ఉన్న ప్రభుత్వం ముందుకు రావడంలేదని తెలిపారు. ఫిబ్రవరి 12న కేంద్ర ప్రభుత్వం చేసిన లేబర్ చట్టాలు రద్దు చేయాలని, కార్మిక వర్గానికి మేలు చేకూర్చే సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని, ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెకు ఆటో మోటారు వర్కర్స్ యూనియన్ గా మద్దతు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్, నాగరాజు ,బుడుమూరు రాము ,పి రాము, కె గౌరీ ,పి సంగమేశు, జంపా రామారావు, టి.రాంబాబు కే.నందు తదితరులు పాల్గొన్నారు.

## బొత్స శ్రీహరిరావు, ఇంద్రాణి దంపతులు సహకారంతో గర్భిణీలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 9, మేజర్ న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు ప్రతినెల తనిఖీలు నిమిత్తం ఆయా గ్రామాల నుంచి వచ్చే గర్భిణీలకు బురదవెంకటాపురం (బివిపురం) గ్రామానికి చెందిన బొత్స శ్రీహరిరావు ,ఇంద్రాణి దంపతులు సహకారంతో సోమవారం అన్న ప్రసాదమును ఏర్పాటు చేశారు. పిఎంఎస్ఎంఎ పథకం కింద ప్రతినెల మండల కేంద్రంలోని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన గర్భిణీ స్త్రీలకు తనిఖీలు నిర్వహిస్తున్నారు.అయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దాదాపు అన్ని గ్రామాల నుంచి తనిఖీలు నిమిత్తం ఆశ వర్కర్లు, గర్భిణీలను తీసుకు వస్తుంటా రు. తనిఖీలు నిమిత్తం వచ్చిన గర్భిణీలు తిరిగి ఇంటికి వెళ్ళేందుకు సుమారు మధ్యాహ్నం మూడు గంటలు అవుతోంది.ఈ విషయం తెలుసుకున్న మండల పరిధిలోని బురద వెంకటాపురం గ్రామానికి చెందిన బొత్స శివున్నాయుడు, గౌరమ్మ మరియు బొత్స శ్రీహరి రావు, ఇంద్రాణి దంపతులు ఆయా గ్రామాలనుంచి తనిఖీలు నిమిత్తం వచ్చే గర్భిణీలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను నిర్వహిం చేందుకు ముందుకు వచ్చారు. ప్రతి నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తనిఖీలు నిమిత్తం పలు గ్రామాల నుంచి వస్తున్న గర్భిణీలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించేందుకు దాత బొత్స శ్రీహరిరావు,ఇంద్రాణి దంప తులు ముందుకు రావడం అభినంద నీయమని వైద్య సిబ్బంది పేర్కొన్నారు. దాత బొత్స శ్రీహరిరావు,ఇంద్రాణి దంపతుల సహకారంతో శ్రీషిరిడి సాయిదేవ సంస్థానశీ ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించడం పట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ అభినందించారు.

# ఐపిఓ బలోపేతానికి ఎన్ఎస్ఇ బోర్డు నిర్ణయాలు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** (నేటి తెలుగు దినపత్రిక ):లిస్టింగ్ విధానక్రమాన్ని పర్యవేక్షించి, నడిపించడానికిగానూ ప్రత్యేంగా ఐపిఒ కమిటీని తిరిగి నియమించడం ద్వారా ఎన్ఎస్ఇ తన ఐపిఒ పాలనా చట్రాన్ని బలోపేతం చేసింది. టాబ్లేష్ పాండే .ఛైర్ పర్సన్ (నాన్ ఇండిపెండెంట్ డైరెక్టర్), శ్రీనివాస్ ఇంజెటి – సభ్యులు (పబ్లిక్ ఇంటరెస్ట్ డైరెక్టర్), ప్రొఫెసర్ (డా.) మమతా బిస్వాల్ – సభ్యులు (పబ్లిక్ ఇంటరెస్ట్ డైరెక్టర్), జస్టిస్ (రిటైర్డ్) . అభిలాష కుమారి – సభ్యులు (పబ్లిక్ ఇంటరెస్ట్ డైరెక్టర్), ప్రొఫెసర్. జి. శివకుమార్ – సభ్యులు (పబ్లిక్ ఇంటరెస్ట్ డైరెక్టర్), ఆశీష్ కుమార్ చౌహాన్ – సభ్యులు (మేనేజింగ్ డైరెక్టర్ ఒ సిఇఒ),లుగా నియామకాలు జరిగాయి. బొగ్గు వినిమయం కోసం పూర్తి యాజమాన్యంలో వుండే అనుబంధ సంస్థ ఏర్పాటులికు ఎన్ఎస్ఇ బోర్డు అనుమతించింది, ఇది నియంత్రణా సంస్థల అనుమతులు పొందాల్సి వుంటుంది. ఈ ప్రతిపాదిత అనుబంధ సంస్థకు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ అనుమతించినట్టుగా నేషనల్ కోల్ ఎక్స్?ఛేంజ్ / భారత్ కోల్ ఎక్స్?ఛేంజ్ / ఇండియా కోల్ ఎక్స్?ఛేంజ్ అని పేరు పెట్టవచ్చునని బోర్డు తెలపింది. బొగ్గు మంత్రిత్వశాఖ జారీచేసిన ప్రతిపాదిత బొగ్గు నియంత్రణలు, 2025 లకి అనుగుణంగా వుంటుంది. ఈ ప్రతిపాదిత కోల్ ఎక్స్ ఛేంజ్ అనుబంధసంస్థ లో లిరూ 100 కోట్ల వరకూ మూలధనం పెట్టడానికి ఎన్ఎస్ఇ అనుమతించింది.

# చట్టానికి వ్యతిరేక వార్తలు రాయరాదు

**– పునశ్చరణ శిక్షణను గ్రామీణ పాత్రికేయులు సద్వినియోగం చేసుకోవాలి – సిఆర్ మీడియా అకాడమీ అధ్యక్షులు ఆలపాటి సురేష్ కుమార్ వెల్లడి**



**శ్రీకాకుళం /సోంపేట, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** చట్టానికి వ్యతిరేక వార్తలు రాయరాదని సిఆర్ మీడియా అకాడమీ అధ్యక్షులు ఆలపాటి సురేష్ వెల్లడించారు. సి.ఆర్. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సోంపేటలోని విబిఆర్ ఫంక్షన్ హాల్ లో రెండో రోజు జిల్లా గ్రామీణ విలేఖరుల పునశ్చరణ తరగతులను మంగళవారం ఆయన పాల్గొని మాట్లాడుతూ సిఆర్ అకాడమీ తరపున నిర్వహిస్తున్న పునశ్చరణ శిక్షణ తరగతులను గ్రామీణ పాత్రికేయులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. భారత చట్టాలకు వ్యతిరేకంగా వార్తలు ప్రజెంటేషన్ చేయరాదని స్పష్టం చేశారు. మన రాత వలన మన ప్రక్కన ఉన్న వారికి ఇబ్బంది ఉండకూడదని తెలిపారు. మనం రాసే వార్త సరి చూసుకోవాలని చెప్పారు. చట్టాలు, పత్రికా స్వేచ్ఛల గూర్చి తెలుసుకోవాలన్నారు. రెండు రోజుల పునశ్చరణ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని మరింత నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాశక్తి దిన పత్రిక సంపాదకులు తులసీదాస్ రూరల్ రిపోర్టింగ్ – మెళకువలు పై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉంటున్నామని ఎలాంటి సందేహం చెందకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రత్యేకతలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామీణ జర్నలిస్టులు ప్రత్యేక స్టోరీలు ఎంతగానో ఆకట్టు కుంటాయన్నారు. గ్రామీణ ప్రాంత విలేఖరుల తమ ప్రత్యేకతను చాటుకోవాలని స్పష్టం చేసిన నాడే . విశ్వసనీయత, చూసేవారి సంఖ్య పెరిగుతుందని చెప్పారు. అవకాశాలను అందిపుచ్చువడం ద్వారా చూసే వారి సంఖ్య పెంచుకోవచ్చన్నారు. ఎక్కువ మండలాల్లో విలేఖరులంతా ఒకే వార్తను సిండికేట్ గా ఇస్తున్నారని, అలా కాకుండా స్వయంగా తెలుసుకొని వార్త ఇస్తే బాగుంటుందని పేర్కొన్నారు. ఒక ప్రాంతానికి వెళ్లినప్పుడు ప్రత్యేక కథనాలను సాధ్యమైనంత వరకు ఎక్కువ స్టోరీల కథనాలను సేకరించుకోవాలని తెలిపారు. ఒక వ్యక్తి నష్టపోతే ఎందుకు నష్టపోయారు, అందులో న్యాయం ఉంటే ఆ వివరాలను సేకరించి వార్త ఇవ్వాల్సిన ప్రధాన కర్తవ్యమన్నారు. చాలా పనులు ఒకేసారి చేసే విధంగా టెక్నాలజీ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్పీచ్ టు టెక్స్ట్ వినియోగించే వారు ఉచ్చారణ సరి చూసుకోవాలని చెప్పారు. నైపుణ్యాన్ని పెంచుకోవాలని, దినపత్రికలు తరచు చదువుతూ ఉండాలని, గట్టిగా చదివితేనే మన ఉచ్చారణలో లోటుపాట్లను తెలుసుకొనే శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంత విలేఖరులు సోషల్ మీడియాను వినియోగించుకోవాలన్నారు. అర్థమైన భాషలో విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. రిపోర్టింగ్ లో ఉన్న ఎడిటింగ్ టూల్స్, స్కిల్స్ గూర్చి తెలుసుకోవాలన్నారు. మల్టీ స్కిల్స్ పై ఛానల్స్, పత్రికా యాజమాన్యాలు ఇచ్చే శిక్షణ ద్వారా నేర్చుకోవచ్చన్నారు. బహుళ బాధ్యతలను నిర్వహించిన నాడే ఒక విజయవంత రిపోర్టర్ గా నిలుస్తారని తెలిపారు. ఒక వార్త ప్రజంట్ చేసినప్పుడు ప్రతీ సంఘటనకు పూర్వ పత్రాలను అధ్యయనం చేయాల్సిన అవసరముందన్నారు. రిపోర్టింగ్ వృత్తిలో నైపుణ్యాన్ని సంపాదిస్తే వృత్తిలో రానిస్తామన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకకూడదని చెప్పారు. సీనియర్ పాత్రికేయులు బెందాళం కృష్ణారావు పత్రికా భాష అంశంపై సామాన్య ప్రజలు, పట్టణ ప్రాంతాల్లో నివసించే ప్రజల భాష వేర్వేరుగా ఉంటుందన్నారు. సామాన్య ప్రజలు ఆ ప్రాంతాలకు అనుగుణంగా మాట్లాడుతారన్నారు. అందరికీ ఉపయోగపడేది పత్రికా భాషని చెప్పారు. రిపోర్ట్ రాసే వార్త సరళంగా ఉండాలని చెప్పారు. వార్తలో స్పష్టత ఉండాలని, సంక్షిప్తంగా ఉండాలని వివరించారు. నిస్పాక్షకతంగా ఉండాలని, వాస్తవమైన అంశాలు ఉండాలని చెప్పారు. శీర్షిక ఆకర్షణీయంగా ఉండాలి, వార్త భాష, సంపాదకీయ భాష లపై వివరించారు. భాష నైపుణ్యాన్ని అలవర్చుకోవాలన్నారు. ఒక సమాచారం గూర్చి పూర్తిగా తెలిసిన నాడే ప్రజలకు తెలియజేసేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. వార్త యదార్థంగా, సదుద్దేశం, ప్రజాశ్రేయస్సుతో ముడిపడి ఉండాలనే అంశాలు, ఉచ్చారణ స్పష్టంగా ఉండాలి, పత్రికా భాష సాధారణ భాష లేదా సాహితీయం, తదితర అంశాలపై వివరించారు. సీనియర్ జర్నలిస్ట్ డి. సోమసుందర్ భారత రాజ్యాంగం – పత్రికా చట్టాలు పై మాట్లాడుతూ వృత్తిలో రోజు వారీ ఎదురయ్యే చట్టపరమైన చట్టాలు గూర్చి విలేఖరులు తెలుసుకోవాలన్నారు. బ్రిటిష్ హయాంలో సెన్సార్, రాజద్రోహం, తదితరమైనవి వచ్చినట్లు వివరించారు. అవాస్తవాలను, మత విద్వేశాలను, తదితరమైనవి రాయకూదన్నారు. నిబంధనలు మించి వార్తలు రాయకూడదని స్పష్టం చేశారు. సామాజిక బాధ్యతలకు, శాంతి భద్రతలకు భంగం కలిగినట్లు వార్తలు ఉండరాదన్నారు. దేశ సమగ్రతకు భంగం కలిగించరాదని చెప్పారు. సమాచారాన్ని ప్రజలకు చేరవేసే బాధ్యత మనపై ఉందని తెలిపారు. బాధ్యతలో పరిమితులు అర్థం చేసుకొని వార్తలు రాయాలని పేర్కొన్నారు. జర్నలిస్టు, వర్కింగ్ జర్నలిస్టులకు మధ్య వ్యత్యాసాల గూర్చి వివరించారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చట్టం గూర్చి తెలిపారు. చట్టాలన్నింటినీ దృష్టిలో ఉంచుకొని వార్తలు రాస్తే ఇబ్బందులు ఎదుర్కోవలసి ఉండదన్నారు. సీనియర్ జర్నలిస్ట్ నల్లి ధర్మారావు కళింగ ఆంధ్ర చరిత్ర – జర్నలిజం పాత్ర పై మాట్లాడుతూ ఏకాభిప్రాయం పై ఎక్కడి నాగరికత ఎలా పరిణామం చెందాం అనే అంశాలపై వివరించారు. జిల్లాలో పుణ్య క్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలపై తెలిపారు. ప్రకాశం బ్యారేజీ నిర్మాణంలో ఉత్తరాంధ్రుల పాల్గొన్నట్లు గుర్తుచేశారు. అనంతరం పునశ్చరణ తరగతుల్లో పాల్గొన్న జర్నలిస్టులకు సర్టిఫికెట్లు అందచేస్తారు. ఈ సమావేశంలో సిఆర్ మీడియా అకాడమీ కార్యదర్శి వి. మణిరాం, సీనియర్ పాత్రికేయులు బొడ్డుపల్లి రాజగోపాలరావు, ఎఐ ట్రైనర్ కుర్రా విజయ్ కుమార్, ఎపియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు సిహెచ్ జగదీష్ కార్యదర్శి సనపల రమేష్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యదర్శి రాజు, గ్రామీణ పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్నకు సీఎం, డిప్యూటీ సీఎం క్షమాపణ చెప్పాలి

**: ఎమ్మెల్యే మత్స్యలింగం డిమాండ్**



**అరకులోయ, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల. పవన్‌కళ్యాణ్,కూటమి నేతలు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం. మత్స్యలింగం అన్నారు. నియోజకవర్గ కేంద్రం అరకు లోయలోని తన క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శాసనసభ్యుడు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాలతో దేశంలోనే ప్రముఖ ఎన్డిడిబి,ఎన్డిఆర్ఐ ల్యాబ్లు చేసిన పరీక్షల్లో చంద్రబాబు,పవన్ కళ్యాణ్ ఆరోపించినట్లుగా ఎలాంటి జంతువుల కొవ్వుగాని,గొడ్డు కొవ్వు గాని,పంది కొవ్వు గాని,చేప కొవ్వు గానీ తిరుమల ప్రసాదంలో వాడే నెయ్యిలో కల్తీ జరగలేదని నివేదిక వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం తిరుపతి లడ్డు విషయంలో ఒక అబద్దం చెప్పి దానిని కప్పిపుచ్చుకోవాలని మరిన్ని అబద్ధాలు చెప్తూ వెంకటేశ్వరస్వామి భక్తుల మనోభావాలను దెబ్బ తీస్తుందని ఆయన మండిపడ్డారు. 2024వ సంవత్సరంలో చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన తర్వాత కేవలం రాజకీయంగా పబ్బం గడుపుకోవడానికి తిరుమల తిరుపతి లడ్డుని తెరపైకి తీసుకువచ్చి డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించడానికి మా పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మీద నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా లడ్డు విషయంలో కూటమి ప్రభుత్వం తప్పు జరిగిందని తెలుసుకొని శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి,రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని శాసనసభ్యుడు రేగం.మత్స్య లింగం డిమాండ్ చేశారు. మొండి వైఖరితో తప్పిదాలను గుర్తించి క్షమాపణ చెప్పని పక్షంలో కూటమి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రణస్థలం మండలంలో డిగ్రీ కాలేజ్ మంజూరు చేయాలి

**– శ్రీకాకుళం కలెక్టర్ గ్రీవెన్స్ లో సురాజ్య భారత్ కన్వీనర్ దుక్క ఆదినారాయణ వినతి సమర్పణ**



**రణస్థలం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పరిషత్ లో జరిగిన గ్రీవెన్స్ లో రణస్థలం మండలానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ను మంజూరు చేసి, వచ్చే విద్యా సంవత్సరం నుండి తరగతులు ప్రారంభించాలని కోరుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సురాజ్య భారత్ కన్వీనర్ దుక్క ఆదినారాయణ మరియు కార్యవర్గ సభ్యులు గంట్లాన మారేష్ కుమార్ వినతి పత్రం సమర్పించారు. సురాజ్యభారత్ కన్వీనర్ దుక్క ఆదినారాయణ మాట్లాడుతూ జిల్లాలో ప్రతీ నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉంది కానీ ఏచ్చెర్ల నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సాధించలేకపోవటం ఈ ప్రాంత ప్రజల దురదృష్టకరమని విచారం వ్యక్తం చేసారు. రణస్థలం, లావేరు మండలాల్లో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు డిగ్రీ చదవడానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అందుబాటులో లేని కారణంగా ప్రైవేట్ డిగ్రీ కాలేజీలను ఆశ్రయించవలసి వస్తుందనీ, ముఖ్యంగా ఆడపిల్లలకి ప్రభుత్వ డిగ్రీ చదువు కష్టతరంగా మారిందని అన్నారు. కాలేజీ ఫీజులు, రవాణా ఖర్చులు కలిసి తలకు మించిన భారం అవ్వడం వలన పేద మధ్య తరగతి తల్లిదండ్రులు ఇంటర్మీడియట్ తోనే ఆపి డిగ్రీ చదివించలేకపోతున్నారు. కాబట్టి రణస్థలం, లావేరు మండలాల్లో ఉన్న విద్యావేత్తలు, సంఘ సేవకులు, విద్యార్థులు డిగ్రీ కాలేజీ సాధనకై పోరాడవలసిన ఆవశ్యకత ఉందని పిలుపునిచ్చారు. అధికారులు వినతి పత్రాలను స్వీకరించడమే కాకుండా పరిష్కారంను అందించాలని కోరారు.

## దుప్పితూరులో ఉపాధి హామీ పనులు ప్రారంభం



అచ్యుతాపురం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్: మండలంలో దుప్పితూరు గ్రామంలో ఉపాధి హామీ పనులను గురువారం కూట మి నాయకులు ప్రారంభిం చారు. వికసిత్ భారత్ గ్యా రెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ ద్వారా చేపట్టిన కూలీలకు ఉపాధి లభించడమే కాక భూగర్భ జలాలు నిల్వ ఉండటానికి దోహద పడుతుందని కూటమి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ప్రగడ రాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రగడ జూనియర్ నాగేశ్వరరావు, దేశంశెట్టి అప్పలనాయుడు, బద్ది తాతాజీ, దేశం శెట్టి కాసుబాబు, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎం జగన్నాథపురంలో ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



అచ్యుతాపురం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్: ఉచిత కంటి వైద్య శిబిరం మండలంలో ఎం జగన్నాథపురంలో శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహిం చిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. 120 మందికి పరీక్షలు జరిపారు. ఇందులో 30 మందికి కంటికి ఆప రేషన్లు అవసరమని వైద్యులు గుర్తించారు. వీరికి శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రిలో శస్త్రచికిత్సలు చేయిస్తామని గ్రామ సర్పంచ్ కరెడ్ల బుల్లెమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ వైద్యులు సత్యవతి, క్యాంపు కో ఆర్డినేటర్ ఎం అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన



కశింకోట(అనకాపల్లి), ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తపల్లి గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన సమావేశం సోమవారం నిర్వహించారు. కొత్తపల్లి గ్రామంలో కశింకోట పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ ఎ. స్వామి నాయుడు ఆధ్వర్యంలో ఎస్సై పి. మనోజ్ కుమార్, సిబ్బంది కలిసి గ్రామస్థులతో రోడ్డు భద్రతపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ వినియోగించడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, వేగ నియంత్రణ పాటించడం, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం వంటి అంశాలపై గ్రామస్థులకు వివరించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని సీఐ పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించి తమ కుటుంబ భద్రతను కాపాడుకోవాలని సూచించారు. గ్రామస్థులు కూడా పోలీసుల సూచనలకు సానుకూలంగా స్పందించి, రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తామని తెలియజేశారు.

## గ్రామ రెవెన్యూ సహాయకుల (వి ఆర్ ఏ) సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### : సీఐటీయూ డిమాండ్



అచ్యుతాపురం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్: గ్రామ స్థాయిలో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ అహర్నిశలు శ్రమిస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకుల (వి ఆర్ ఏ) పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జి. కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి రొంగలి రాము డిమాండ్ చేశారు. నేడు జరిగిన సంఘం సభలో వారు మాట్లాడుతూ, వీఆర్ఏల న్యాయమైన కోర్కెలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. సభలో వారు ప్రస్తావించిన ప్రధాన అంశాలు మరియు డిమాండ్లు: వేతన పెంపుదల (జీతాల సవరణ) ప్రస్తుతం పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వీఆర్ఏలకు చెల్లిస్తున్న వేతనం ఏమాత్రం సరిపోవడం లేదు. కనీస వేతనం రూ. 26,000 అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏ (డి ఎ) బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు కోరారు. 2. అర్హులైన వారికి ప్రమోషన్లు చాలా కాలంగా ఒకే పోస్టులో మగ్గిపోతున్న వీఆర్ఏలకు విద్యా అర్హతలను బట్టి జూనియర్ అసిస్టెంట్లుగా, టైపిస్టులుగా లేదా విలేజ్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించాలి. అర్హత కలిగిన ప్రతి వీఆర్ఏకు కెరీర్ పురోగతి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. 3. నామినీల గుర్తింపు ఏళ్ల తరబడి క్షేత్రస్థాయిలో నామినీలుగా పని చేస్తున్న వారిని తక్షణమే పూర్తిస్థాయి వీఆర్ఏలుగా గుర్తించి, వారిని రెగ్యులరైజ్ చేయాలి. వారసత్వంగా వస్తున్న హక్కులను కాపాడటంతో పాటు, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని నాయకులు స్పష్టం చేశారు. 4. పని భారం – సంక్షేమ పథకాలు రెవెన్యూ పనులతో పాటు ఇతర శాఖల పనులను కూడా వీఆర్ఏలపై రుద్దుతూ తీవ్రమైన పని భారానికి గురి చేస్తున్నారు. వీఆర్ఏలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, విధి నిర్వహణలో మరణించిన వారి కుటుంబాలకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వీఆర్ఏల సమస్యలను పరిష్కరించకపోతే, రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రొంగలి రాము మాట్లాడుతూ.. "పెట్టుబడిదారులకు లాభం చేకూర్చేందుకే ప్రభుత్వం ఈ చట్టాలను తెచ్చింది. కార్మికుల హక్కులను కాపాడుకోవడానికి ఇదే తగిన సమయం. ఫిబ్రవరి 12న ప్రతి ఒక్కరూ విధులను బహిష్కరించి, రోడ్లపైకి వచ్చి మన నిరసనను గళమెత్తాలి," అని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 12 ఉదయం 10 గంటలకు అచ్యుతాపురంలో భారీ ప్రదర్శన నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో కార్మికులు, ఉద్యోగులు, మరియు ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనవలసిందిగా కోరుతున్నాము ఈ సభలో వీఆర్ఏ అధ్యక్షులు గాలి పరదేశినాయుడు, కార్యదర్శి. శివలంక కృష్ణారావు, మహాలక్ష్మి, వరలక్ష్మి యం. అప్పారావు, కె. నూకరాజు, తట్టా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

**– అనకాపల్లి జిల్లాలో 'స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్' చేపట్టాలి – జిల్లాలో మరణాలు అత్యధికంగా ఉండటంపై ఎస్పీ తీవ్ర అసహనం**

**– నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు – హైవే మొబైల్ సిబ్బందికి అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు దిశానిర్దేశం**



అనకాపల్లి, ఫిబ్రవరి 09, మేజర్‌న్యూస్: అనకాపల్లి జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం కఠిన చర్యలకు శ్రీకారం చుట్టింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో 9 హైవే మొబైల్ బృందాల సిబ్బందితో (సుమారు 40 మంది) ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.గత నెల (జనవరి 2026) గణాంకాలను విశ్లేషించగా, జిల్లాలో పరిస్థితి తీవ్రంగా ఉందని అదనపు ఎస్పీ పేర్కొన్నారు. జనవరిలో మొత్తం 62 ప్రమాదాలు జరగ్గా, 34 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. ?మరణాల సంఖ్య ఎక్కువ కావడంతో ఎస్పీ కార్యాలయం తీవ్రంగా స్పందించిందని, ?చనిపోయిన వారిలో 10 మంది కేవలం హెల్మెట్ ధరించకపోవడం వల్లే మృతి చెందడం బాధాకరమని వారు తెలిపారు. 2025 డేటా ప్రకారం 18 నుండి 60 ఏళ్ల లోపు పురుషులే ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారు. నేషనల్ హైవేలపై ప్రత్యేక నిఘా. జిల్లా గుండా వెళ్లే 94 కిలోమీటర్ల నేషనల్ హైవే-16 పై అత్యధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించారు. ఈ మేరకు హైవే మొబైల్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. గణాంకాల ప్రకారం సాయంత్రం 6 నుండి రాత్రి 9 వరకు, ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల మధ్య ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, డేంజర్ టైమింగ్స్ గా పరిగణించి ఈ సమయంలో పోలీసులు రోడ్లపై విజిబుల్ గా ఉండి, హెచ్చరికల ప్లేకార్డులను ప్రదర్శించి, తనిఖీలు చేపట్టాలన్నారు. రాత్రి సమయాల్లో భారీ వాహన డ్రైవర్ల నిద్రమత్తు వదిలించేందుకు 'స్టాప్, వాష్ అండ్ గో' కార్యక్రమాన్ని అమలు చేయాలన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్స్ వద్ద మర్రిపాలెం, వేంపాడు చెక్ పోస్టుల వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయాలని, హైవేలపై నిబంధనలకు విరుద్ధంగా ఉన్న మీడియన్ కటింగ్స్ ద్వారా గ్రామస్తులు రాకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. హెల్మెట్ లేని ప్రయాణం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, రాంగ్ రూట్ డ్రైవింగ్, ఓవర్ స్పీడింగ్, రాంగ్ పార్కింగ్ చేసే వారిపై తక్షణమే కేసులు నమోదు చేయాలని జిల్లా అధికారులకు ఆదేశించారు. అలాగే హైవే పక్కన ఉన్న దాబాలు, హోటళ్ల వద్ద వాహనాలను కేటాయించిన బే ఏరియా లోనే పార్కింగ్ చేసేలా యజమానులను అప్రమత్తం చేయాలన్నారు. ఈ సందర్భంగా హైవే మొబైల్స్ లో రేడియం జాకెట్స్, బెటన్ స్టిక్స్, హెచ్చరిక బోర్డులు, ఫస్ట్ ఎయిడ్ కిట్లను తనిఖీ చేశారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని, నిబంధనల ఉల్లంఘనపై ఏమాత్రం ఉపేక్షించబోమని అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు హెచ్చరించారు. ఈ సమావేశంలో డీఎస్పీ బి.మోహనరావు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, వెంకటనారాయణ, రమేష్, ఎస్సైలు ఆదినారాయణ, విక్టోరియా రాణి, హైవే మొబైల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి తుమ్మపాల వ్యవసాయ ఫీడర్ ప్రారంభం

అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్: అనకాపల్లి నియోజకవర్గం లో వ్యవసాయ విద్యుత్ సరఫరా లో కలుగుతున్న అంతరాయాలు ఇబ్బందులను మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల దృష్టికి స్థానికులు తీసుకురాగా వెంటనే ఆయన స్పందించి తుమ్మపాలలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు ప్రత్యేక ఫీడర్ ఏర్పాటుచేసి నాణ్యమైన విద్యుత్తును అందించాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. ఎమ్మెల్యే కోరడంతో వెంటనే విద్యుత్ శాఖ అధికారులు తుమ్మపాల వ్యవసాయ ఫీడర్ను వేరు చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. తుమ్మపాలలో ప్రత్యేక వ్యవసాయ ఫీడర్ ఈనెల 10వ తేదీ మంగళవారం నుండి అందుబాటులకు రానుంది. దీంతో ఇప్పటివరకు విద్యుత్ సమస్యలను ఎదుర్కొంటున్న రైతులకు 9 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా కు అవకాశం కలగనుంది. తమకు మేలు చేసిన ఎమ్మెల్యే కొణతాల కు పలువురు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## వెట్టి చాకిరి లేని సమాజమే లక్ష్యం..

: తహసిల్దార్ త్రివేణి




**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 09, మేజర్‌న్యూస్:** వెట్టి చాకిరి వ్యవస్థ ఒక సామాజిక దుష్ప్రభావామని, దానిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని డుంబ్రిగుడ తహసిల్దార్ త్రివేణి అన్నారు. వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలన దినోత్సవం సందర్భంగా నేచర్ సంస్థ ఆధ్వర్యంలోమండల కేంద్రంలోని వెట్టి చాకిరికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి అవగాహన పరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెట్టి చాకిరి వ్యవస్థ చట్టం 1976 అమలులోకి వచ్చి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ర్యాలీ ద్వారా అవగాహన పరుస్తున్నమన్నారు. ఎవరైనా వ్యక్తులను బలవంతంగా పనిలో ఉంచుకోవడం లేదా తక్కువ వేతనంతో వెట్టి చాకిరి చేయించుకోవడం చట్టరీత్య నేరమని చెప్పారు. ఎక్కడైనా వెట్టి కార్మికులు ఉన్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే కార్మిక శాఖకు లేదా జిల్లా యంత్రాంగానికి సమాచారం అందించాలని కోరారు. విముక్తి పొందిన కార్మికులకు కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ, పునరవాస పథకాలు అమలు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రేమ్సాగర్ ఆయా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయానికి సీఎంఆర్ సంస్థ రంగులు



**ఆమదాలవలస, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం కట్యాచార్యులపేట గ్రామంలో ఉన్న శివాలయానికి విశాఖపట్నంనికి చెందిన సిఎంఆర్ సంస్థ రంగులు వేశారు. ఈనెల 15వ తేదీన మహా శివరాత్రి కావడంతో శివాలయాలకు పూర్వవైభవం తెచ్చేందుకు గ్రామీణ ప్రాంతాల్లో సైతం శివాలయాలను అందంగా తీర్చిదిద్దుతున్నారు. అందులో భాగంగా కట్యాచార్యులపేటలో ఉన్న ఉమా రుద్ర కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంను రంగులు వేయుటకు విశాఖపట్నంలోని సీఎంఆర్ గ్రూప్ సభ్యులు ముందుకు రావడంతో గత రెండు రోజులుగా రంగులు అలంకరణ చేస్తున్నారని గ్రామ సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు తెలిపారు. శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమంలో అలాగే శివాలయానికి గ్రామానికి చెందిన భక్తులు, పరిసర గ్రామ ప్రజలు పాల్గొనాలని కోరారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ ఓపెన్ డ్రింకింగ్ సరైన పత్రాలు లేని వాహనాల పై ఫైన్‌లు

: ఎస్సైలు సుధాకర్ వెంకట్రావు



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలంలో వేరువేరు మార్గాల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ట్రాఫిక్ రూల్స్ ను ఉల్లంఘిస్తూ వెళ్ళటం మూలంగా వేరువేరు మార్గాలలో నందు రాంగ్ రూటు నుండి యాక్సిడెంట్ జరుగుచున్నవి అందుకుగాను అచ్చుతాపురం పోలీస్ స్టేషన్ లో నిన్న అనగా ఆదివారంన 50 ఫైన్లు వేయడమైనది అలాగే ఓపెన్ డ్రింకింగ్ డ్రంకె డ్రైవ్ కేసులు కూడా వేయడమైనది ఈరోజు అనగా తేదీ సోమవారంన 40 ఫైన్లు వేయడమైనది స్థానిక ఎస్ఐలు సుధాకర్ వెంకట్రావు తెలిపారు.

## గిరిజన మహిళలకు గ్యాస్ కనెక్షన్ల పంపిణీ



**అరకులోయ, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలోని బొండం పంచాయతీకి చెందిన మజ్జివలస గ్రామంలో గిరిజన మహిళలకు ఏపీఎస్ఆర్‌టిసి విజయనగరం జోన్ చైర్మన్, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్నుదొర గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు.మహిళల ఆరోగ్యంతోనే ఇల్లు భద్రం అనే నినాదంతో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద ఆయన స్వయంగా గిరిజన గృహిణిలకు సోమవారం గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి సియ్యారి.దొన్నుదొర మాట్లాడుతూ పేదల సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ ధ్యేయమన్నారు.నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్టు ఆయన చెప్పారు. మహిళలందరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆ ఇల్లు,కుటుంబాలు భద్రంగా ఉంటాయని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం ప్రతి లబ్ధిదారులకు 550 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ను అందిస్తుందని, ఏడాదికి 12 గ్యాస్ సిలిండర్లు చొప్పున అతి తక్కువ ధరకు రాయితీపై మహిళలకు సరఫరా చేస్తున్నట్టు ఆయన తెలిపారు.కట్టెల పొయ్యి నుంచి విముక్తిని చేయడంతో పాటు పేద మహిళల ఆరోగ్యాన్ని సంపూర్ణంగా కాపాడేందుకు ప్రభుత్వం ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని తీసుకొచ్చిందని చెప్పారు. దీంతోపాటు వడ్డీ లేని రుణాలను కూడా ఈ పథకంపై లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు.ఈ పథకం పేదలకు వరం వంటిదన్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ మహిళల ఆరోగ్యం మెరుగుపడుతుందని ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని ఎస్ దొన్నుదొర తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లోకోయి. మహాదేవ్, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి. దాసుబాబు,మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు కొర్రా. జగదీశ్వరి, ఏఎంసి డైరెక్టర్ సొనాయి గంగ, పెదలబుడు పంచాయితీ టిడిపి పార్టీ అధ్యక్షుడు బోయి. దామోదర్, బొండం పంచాయతీ మాజీ సర్పంచ్ గొల్లోరి. సుబ్బారావు, బొండం పంచాయితీ టిడిపి అధ్యక్షుడు గురు, ఉపాధ్యక్షులు సుంకరి. జంపన్న ,జాయింట్ సెక్రటరీ మజ్జి. జగన్నాథం, మాజీ ఎంపిటిసి వంతల. వెంకటరావు,హుకుంపేట మండలం క్లస్టర్ ఇంచార్జ్ కె. నూకరాజు, స్థానిక క్లస్టర్ ఇంచార్జ కిల్లో. మోహన్, వార్డు సభ్యుడు మధు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభ్యాస కిట్లు పంపిణీ



**అరకులోయ, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** గిరిజన బాల బాలికల విద్యాభ్యాసానికి సంబంధించి అవసరమైన కిట్లను మానవ హక్కుల నేర నిరోధక సంఘం (హెచ్ ఆర్ ఏ సి ఏ) రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కమ్మిడి.కృష్ణ కుమారి సోమవారం పంపిణీ చేశారు. మండలంలోని సిరిగాం పంచాయతీకి చెందిన ఎస్. తోకవలస ప్రభుత్వ గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న గిరిజన చిన్నారులకు పలకలు, కాపీ రైటింగ్ నోట్ బుక్స్, పెన్నులను ఆమె అందజేశారు. గిరిజన విద్యార్థులను ప్రోత్సహించడంలో భాగంగా హెచ్ ఆర్ ఏ సి ఏ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ కె. కృష్ణకుమారి తన సొంత సొమ్ములతో కొనుగోలు చేసిన ఎడ్యుకేషన్ కిట్లను పిల్లలకు పంపిణీ చేసి విద్యపై ఆమెకు ఉన్న మక్కువను మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,ఎస్.తోకవలస గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర చికిత్స శిబిరం..



**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 09, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం డుంబ్రిగుడ, కిల్లో గుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అనిల్ నీరుకొండ మెడికల్ కాలేజీ ఆస్పటల్ వారి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించినట్లు నేత్రవైద్యాధికారి అప్పారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డుంబ్రిగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 30 మంది కంటి వ్యాధిగ్రస్తులు పాల్గొనగా అందులో 11 మందికి కంటి చూపు సమస్య ఉన్నట్టు గుర్తించమన్నారు. కిల్లోగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 40 మంది కంటి వ్యాధిగ్రస్తులు పాల్గొనగా అందులో 15 మందికి కంటి చూపు సమస్య ఉన్నట్టు గుర్తించమన్నారు వీరందరిని చికిత్స నిమిత్తం విశాఖపట్నం నీరుకొండ మెడికల్ కాలేజ్ హాస్పటల్లో తరలించి ఉచితంగా శాస్త్ర చికిత్సలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డుంబ్రిగుడ వైద్య అధికారి రాంబాబు, కిల్లో కూడా వైద్యాధికారి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవం..



**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 09, మెజర్‌న్యూస్:** మండల కేంద్రం డుంబ్రిగూడ మండల పరిషత్ పాఠశాల ఆవరణలో పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. అప్పలరాజు ఆధ్వర్యంలో ఘనంగా పిఆర్టియు ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిఆర్టియు జెండాను ఆవిష్కరించారు. అనంతరం పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అప్పలరాజు మాట్లాడుతూ ప్రధానంగా అప్రెంటిస్ విధానం రద్దు, రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు, పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు కొరకు కృషిచేసి సాధించడం జరిగిందన్నారు. పిఆర్టియు సంఘం 1971 ఫిబ్రవరి 9వ తేదీన ఏర్పాటు అయిందన్నారు. దీంతో 55 సంవత్సరాలు పూర్తిగా ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తుందన్నారు. ఉపాధ్యాయులకు 30% ఇంక్రిమెంట్ ఇవ్వాలని, పిఆర్సి తక్షణమే ఏర్పాటు చేయాలని, ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేయాలని,టి ఆర్ టి యు అల్లూరి జిల్లా నుంచి డిమాండ్ చేస్తున్న మన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, మహిళ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ



**నక్కపల్లి, ఫిబ్రవరి 09, మెజర్‌న్యూస్:** నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సోమవారం కంటి అద్దాలు పంపిణీ చేశారు. నక్కపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ సురేష్ రాజు, కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఇషాక్ మహమ్మద్ మాట్లాడుతూ ముందుగా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించామన్నారు. దృష్టి లోపమున్న విద్యార్థులను గుర్తించి కంటి అద్దాలను పంపిణీ చేస్తున్నామన్నారు. హెచ్ఎం విజయ పాల్గొన్నారు.



**మాకవరపాలెం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం ప్రధాన రహదారిపై వాహనాలను పోలీసులు తనిఖీ చేశారు. ఈ మేరకు సోమవారం నర్సీపట్నం నుంచి తాళ్లపాలెం వైపు వెళ్తున్న వాహనాలను మాకవర పాలెం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. సందర్భంగా స్టేషన్ హౌస్ అధికారి దామోదర్ నాయుడు ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు ప్రత్యేక చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అదేవిధంగా వాహనం నడిపేవారు లైసెన్స్ కలిగి ఉండాలన్నారు.

## కొండకర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మరమ్మత్తులు చేయించి విద్యార్థులకు మిల్లర్ వాటర్ వచ్చే సదుపాయం




**అచ్చుతాపురం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** కొండకర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కొరకు అనకాపల్లి తమ్మిరాజుస్' హైదరాబాద్, స్వచ్ఛంద సంస్థ వారు తే 9-2-2026దీ ని మూలానపడిన ఆర్వో ప్లాంట్ ని 12000 రూపాయల పెట్టి మరమ్మత్తులు చేయించి చేయించి విద్యార్థులకు మినరల్ వాటర్ అందుబాటులోకి తేవడము జరిగింది ఈ కార్యక్రమంలోసంస్థ ప్రతినిధి తమ్మిరాజు తిరుమల రావుగారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాసరావు, విశ్రాంత ఉపాధ్యాయులు గణపతి రావు కాండ్రేగుల వెంకటరమణరమణ ఉప్పాడ రాము ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి



**అనకాపల్లి, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని, ఫిబ్రవరి 12 సమ్మే దేశవ్యాప్త సమ్మె జరుగనుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పిలుపు నిచ్చారు. జీవీఎంసీ అనకాపల్లి జోనల్ కార్యాలయం వద్ద సోమవారం సమ్మె పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం జోనల్ కమిషనర్ చక్రవర్తికి జీవిఎంసి కార్మికులు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. జీవీఎంసీ కార్మికుల తమ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కారం చేస్తామని జోనల్ కమిషనర్ చక్రవర్తి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్. శంకరరావు మాట్లాడుతూ 12వ పిఅర్సిని వెంటనే ఇవ్వాలని, సరెండర్లు లీవులు ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మనెంట్ చేయాలని, కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గంటా శ్రీరామ్, ఎర్రం శెట్టి ఏసురాజు, ఎర్రం శెట్టి ఓం నమశివాయ, పొట్నూరు గోవిందు, నిమ్మకాయల అజయ్, సింగంపల్లి నూకరాజు, బొమ్మల రాము, మంగళగిరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం

**- రాష్ట్ర రహదారుల కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు**



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గంలో అచ్యుతాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అధ్యక్షతన ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిలుగా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మరియు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు నియోజవర్గ పరిశీలకులు బోండా జగన్నాథం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ , రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి మరియు యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎలమంచిలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత పటిష్టం చేయాలని, స్థానిక సంస్థలలో ఎన్నికలలో గెలిపే ధ్యేయంగా కలిసిమెలిసి పనిచేయాలని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం చేస్తున్న మంచి పనులను ప్రజల వద్దకు వెళ్లి వివరించాలని, తిరుమల తిరుపతి దేవస్థానాన్ని మరియు హిందూ ధర్మాన్ని వైసిపి పార్టీ ప్రతి విషయాన్ని నాశనం చేయాలని చూస్తుందని, ఈ కల్తీ నెయ్యి విషయాన్నీ ప్రజల వద్దకు తీసుకెళ్లి వైసీపీ చేస్తున్న అరాచకలను వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిలా తులసిరామ్, లాలం భరత్, పెంటకోట విజయ్, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, గొర్లి శివన్నారాయణ మూర్తి, గవర కార్పోరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆదారి మంజు తదితరులు పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో ఘనంగా పిఆర్టియు ఆవిర్భావ దినోత్సవం..

**- ఉపాధ్యాయుల సేవలో పిఆర్టియు యూనియన్ : జిల్లా అధ్యక్షులు గోపీనాథ్**



**నర్సీపట్నం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** సోమవారం నర్సీపట్నం శివపురం లో గల మోడల్ ప్రాథమిక పాఠశాలలో ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్, ఆంధ్ర ప్రదేశ్ ఆవిర్భావ దినోత్సవం పిఆర్టియు ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షులు గోపీనాథ్ ఆధ్వర్యంలో పిఆర్టియు కార్యకర్తల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. గోపీనాథ్ పతాక ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేసి ఉపాధ్యాయులు అందరూ కూడా స్వీట్లు పంచి వేడుకలు చేసుకున్నారు. అధ్యక్షుడు గోపీనాథ్ మాట్లాడుతూ పి ఆర్ టి యు యూనియన్ 9, 1971 లో ఆవిర్భవించిందని పిఆర్టియు స్థాపించి నేటికి 55 సంవత్సరాల ఉపాధ్యాయ సేవలో ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా అన్ని సౌకర్యాలు 010 సాలరీమహిళలకు 5 ప్రత్యేక సెలవులు, అప్రెంటిస్ ఉపాధ్యాయులకు 2 నోషనల్ ఇంక్రెంట్స్, అప్రెంటిస్ రద్దు, 398 నోషనల్ ఇంక్రిమెంట్స్ మహిళలకు పిల్లల వయస్సు పరిమితి లేకుండా 180 రోజుల చైల్డ్ కేర్ లీవ్స్ సక్సెస్ స్కూల్స్ ని స్వాగతించి ఎక్కువమందికి . ప్రమోషన్స్ వచ్చేందుకు వీలుకలిగేలా చేయుట ఇలా అనేక జీవో లు సాధించి ఉపాధ్యాయ సంక్షేమం కోసం పాటుపడుతూ, ఉపాధ్యాయ సమస్య సాధన తో పాటు అనేక సాంఘిక సేవా కార్యక్రమాలు చేపడుతూ సంఘ సేవ చేస్తూ ఈరోజుతో 56 వ వసంతంలోకి అడుగుపెట్టిందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వరాహల నాయుడు మండల సెక్రెటరీ జివి రమేష్ రాష్ట్ర కౌన్సిలర్లు నూకరాజు ధనమిరెడ్డి అప్పలనాయుడు జిల్లా కౌన్సిలర్లు కురచ రమణ టీచర్స్ యూనియన్ నాయకులు అడిగర్ల వరహాల నాయుడు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చెత్త ఇవ్వండి.. సరుకులు పట్టుకెళ్లండి

**- నర్సీపట్నం రూరల్ 'స్వచ్ఛ రథం' ప్రారంభించిన అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు**



**నర్సీపట్నం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** ఇళ్లలో పోగైన చెత్తను కాల్వల్లో పారేయకుండా తిరిగి అధికారులకు అప్పగిస్తే నిత్యావసర సరుకులు అందజేసే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నర్సీపట్నం రూరల్ మండలానికి కేటాయించిన 'స్వచ్ఛ రథాన్ని' సోమవారం అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. ప్లాస్టిక్, ఇనుము, ఇతర వ్యర్థాలను ప్రజలు ఇష్టారాజ్యంగా ఇంటి ముందున్న కాలువల్లో పారేయడం వల్ల అవి పూడుకుపోయి మురుగు నీరు రోడ్లపైకి వస్తోందన్నారు. ఈ సమస్యకు పరిష్కారంగానే స్వచ్ఛ రథాలను ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రజలు తమ ఇళ్లలో సేకరించిన ప్లాస్టిక్, పేపర్లు, ఇనుము వంటి పొడి చెత్తను గోనె సంచుల్లో వేసి ఉంచాలని స్పీకర్ సూచించారు. స్వచ్ఛ రథం ఊర్లోకి వచ్చినప్పుడు, ఆ చెత్తను వ్యాన్‌లో ఉన్న కాటాలో తూకం వేస్తారని తెలిపారు. పేపర్, ఇనుము, ప్లాస్టిక్‌కు నిర్ణయించిన రేట్ల ప్రకారం లెక్కకట్టి, ఆ మొత్తానికి సరిపడా నిత్యావసర వస్తువులను అక్కడికక్కడే తీసుకోవచ్చని వివరించారు. ఈ వ్యాన్‌లో గోధుమ పిండి, కందిపప్పు, మినప్పప్పు, నూనె, షాంపూలు, సబ్బులు వంటి వస్తువులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజలకు ఈ విధానం అలవాటు పడేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఒకటి రెండు నెలల పాటు అవగాహన కల్పిస్తే మంచి ఫలితాలు వస్తాయని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గ్రామాలకు స్వచ్ఛ రథం వచ్చే తేదీలను ముందుగానే తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## సవర జగన్నాయకులకు డాక్టరేట్ పట్టా



**పలాస, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సవర జగన్నాయకులకు డాక్టరేట్ పట్టా లభించింది.ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పలాసలో గల గర్ల్స్ హాస్టల్ లో ఆదివారం మండల అధ్యక్షులు పి ఈశ్వరరావు ఆధ్వర్యంలో అభినందన సభ జరిగింది.డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ, యూఎస్ఏ ఇండియా సంస్థ, చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారిచే సవర జగన్నాయకులు డాక్టరేట్ పట్టాను పొందారు.అదే విధంగా జే రమణ రావు కు ఎన్టీఆర్ అవార్డు లభించింది.పై ఇరువురు కు పలాస మండల శాఖ ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ సమక్షంలో గౌరవప్రదంగా సన్మానించారు.కార్యక్రమంలో జిల్లా జేఏసీ అధ్యక్షులు రాంబాబు,పలాస డిప్యూటీ ఎంపీడీవో ఉమాపతి,జేసీసీ మేనేజర్ రాము, ఎస్ ఎర్రం నాయుడు, ఎస్ గణేష్,రామ్మోహన్ రావు,ఎస్ మోహన్ రావు, ఎస్ రామారావు,ఎస్ చంద్రశేఖర్ రావు,లోకేష్,వార్డెన్ సునీత, మహిళా పోలీస్ డి తులసమ్మ,ఎస్ సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్స్ పఖ్వాడా

**– ఈనెల 9 నుండి 23వ తేదీ వరకు అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా పరిధిలో "స్మార్ట్ మీటర్స్ పఖ్వాడా"**

**– ఏపీఈపిడిసిఎల్ పర్యవేక్షక ఇంజినీరు గొప్పు ప్రసాద్**

**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ , భారత ప్రభుత్వం విద్యుత్ మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల మేరకు అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా ఈనెల 9 నుండి 23వ తేదీ వరకు "స్మార్ట్ మీటర్స్ పఖ్వాడా"(15 రోజుల అవగాహన, ప్రచారం ) కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అనకాపల్లి ఏపీఈపిడిసిఎల్ పర్యవేక్షక ఇంజినీరు గొప్పు ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు అత్యాధునిక సాంకేతిక సేవలను చేరువ చేయడం, విద్యుత్ వినియోగంపై అవగాహన పెంపొందించడం మరియు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల విశిష్టతను వివరించడమే ఈ పక్షోత్సవాల ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్ల వల్ల కలిగే ప్రయోజనాలును వివరించారు రియల్ టైమ్ డేటా: మొబైల్ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు విద్యుత్ వినియోగ వివరాలను తెలుసుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమం సందర్భంగా అనకాపల్లి జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల్లో అవగాహన సదస్సులు, మొబైల్ యాప్ ఇన్‌స్టాలేషన్ సహాయ కేంద్రాలు మరియు స్మార్ట్ మీటర్ల పనితీరుపై ప్రత్యక్ష ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, స్మార్ట్ మీటర్ల అమరిక ప్రక్రియలో ఏపీ ఈపీడీసీఎల్ సిబ్బందికి పూర్తిస్థాయిలో సహకరించాలని పర్యవేక్షక ఇంజినీరు గొప్పు ప్రసాద్ విజ్ఞప్తి చేసారు.

## విద్యుత్ వినియోగదారులు సహకరించాలి



**జలుమూరు, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** మండలంలోని తొమ్మిది గ్రామాలకు 11.02.2026 అనగా బుధవారం ఉదయం 8.00గంటల నుండి మధ్యాహ్నం 2.00గంటల వరకు 11కె.వి శ్రీముఖలింగం ఫీడర్ పై చెట్టుకొమ్మలు తొలగించడం వలన విద్యుత్తు నిలుపుదల చేస్తున్నట్లు టెక్కలి ఈ ఈ ఈ నరసింహ కుమార్ పేర్కొన్నారు. కావున బైదలాపురం, గోపాలపురం, శ్రీముఖలింగం,నగిరి కటకం, అచ్యుతాపురం, యలమంచిలి, కొమనాపల్లి, అక్కురాడ, మర్రివలస మొదల గ్రామాలకు, అలాగే పరిశ్రమలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడును. దీనికి వినియోగదారులందరూ సహకరించాలని కోరుతున్నామని ఏ ఈ సూర్యరావు తెలిపారు.

## సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** అంతర్జాల భద్రతపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఫిబ్రవరి 11న 'సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవం' పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అవగాహన ప్రచార పోస్టర్‌ను సోమవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంచి ఇంటర్నెట్ కోసం అనే థీమ్‌తో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, డీఐఓ కిరణ్ కుమార్, ఏడీఐఓ విజయ బాబు, ఎల్డీఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి రామ్మోహన్ తో ఎమ్మెల్యే బగ్గు..



**నరసన్నపేట, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి సోమవారం ఢిల్లీలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుని కలుసుకున్నారు. ఈ మేరకు నియోజకవర్గం లోని పలు పెండింగ్ పనుల పై వినతిపత్రం అందించారు. వంశధార ఎడమ ప్రధాన కాలువ ఆధునీకరణ పనులను తక్షణమే పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో వంశధార గట్ల నిర్మాణం, రిటైనింగ్ వాల్ పనులు ప్రారంభమైనప్పటికీ, నిధుల కొరత కారణంగా సుమారు 8 కిలోమీటర్ల గట్టు పనులు, 3 కిలోమీటర్ల రిటైనింగ్ వాల్ పనులు పూర్తయ్యాయని తెలియజేశారు.బి.ఆర్.ఆర్. వంశధార ఎడమ ప్రధాన కాలువ ఆధునీకరణ పనులను తక్షణమే పూర్తి చేయాలని కేంద్రమంత్రిని కోరారు. దాదాపు 12 మండలాల్లోని 1,48,000 ఎక రాలకు సాగునీరు అందించే ఈ ఎడమ ప్రధాన కాలువ గత 50 ఏళ్లుగా ఆధునీకరణకు నోచుకోలేదు. గత ఐదేళ్లుగా నిర్వహణ లేక గుర్రపుడెక్క, పూడికతో కాలువ నిండిపో యిందని విన్నవించారు అలాగే గత 15 ఏళ్లుగా 'షట్టర్ల స్కామ్' కోర్టు కేసులో ఉండటం వల్ల కొత్త షట్టర్లు బిగించే అవకాశం లేకుండా పోయిందని వివరించారు. కోర్టు కేసును త్వరగా పరిష్కరించి, కాలువ ఆధునీకరణ పనులు చేపట్టి చివరి ఆయకట్టు రైతు వరకు నీరు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## భారీగా మరిడిమంబ అమ్మవారి సారె ఊరేగింపు



**అనకాపల్లి, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** పట్టణంలోని విజయరామరాజుపేటలో శ్రీ మరిడిమంబ అమ్మవారి ఆలయం 10వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం భక్తులు భారి సారె ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి సమర్పించారు. విజయరామరాజుపేట చుట్టుపక్కల విధులు నుండి మహిళలు వివిధ రకాల పిండి వంటలు, స్వీట్లు తయారుచేసి ఊరేగించిగా అమ్మవారికి సమర్పించారు. గ్రామ కమిటీ చైర్మన్ ఆళ్ల శివరామ సత్యనారాయణ, కార్యదర్శి పలకా రాము, ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు, ట్రెజరర్ పిట్ట బుద్దేశ్వరరావు, గ్రామ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మూలి వీధికి రోడ్డు, కర్లెమ్మ ఆర్ఆర్ కాలనీకి మురుగు కాలువలు





**కొత్తూరు, ఫిబ్రవరి 09, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం మూలి వీధి కి సిసి రోడ్డు పనులను క్లాస్ వన్ కాంట్రాక్టర్ పొగిరి అర్జున సతీమణి పార్వతి కొబ్బరి కాయ కొట్టి లాంచనంగా ప్రారంభించారు. ఈ రోడ్డు నిర్మాణం కోసం మండల పరిషత్ సాధారణ నిధులు నుండి 2.25 లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఈ రోడ్డు పనులు మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఎల్ తులసీ వర ప్రసాద రావు పర్యవేక్షణలో ప్రారంభమయ్యాయి. అదేవిదంగా కర్లెమ్మ ఆర్ అండ్ ఆర్ కాలనీ లో మురుగు కాలువలు, సిసి రోడ్ల నిర్మానానికి యన్ ఆర్ జి ఇ యస్ నిధులు నుండి పది లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఈ పనులు సర్పంచ్ పుచ్చ అప్పారావు పర్యవేక్షణ లో చేపడుతున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బోర శ్రీరాములు, పడాల వెంకట కృష్ణ, గేదెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## (పిజిఆర్ఎస్) పిర్యాదులు స్వీకరణ కార్యక్రమంలో 53 వినతలు



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 09, మేజర్‌న్యూస్:** ప్రజా పిర్యాదులు చట్ట పరిధిలో పరిష్కారం చూపాలి అని, ప్రజా ఫిర్యాదుల స్వీకరణ మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో (పిజిఆర్ఎస్) స్వీకరించే ఫిర్యాదులు పరిష్కారానికి శ్రద్ధ వహించి ఆయా ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి, త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ అధికారులను అదనపు ఎస్పీ (అడ్మిన్) కెవి రమణ ఆదేశించారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ మరియు పరిష్కార కార్యక్రమంలో అదనపు ఎస్పీ 53 మంది, ఫిర్యాదు దారులు నుంచి వినతలు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి,ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదు దారుల అర్జీలు,వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు తక్షణమే ఫోన్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులకు తెలియ పరిచి చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు.అర్జీ దారులు వద్దకు స్వయంగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదులపై నిర్లక్ష్యం చేయకుండా, తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని అదనపు ఎస్పి కెవి రమణ అధికారులను ఆదేశించారు. ఈ 53 ఫిర్యాదులలో కుటుంబ సభ్యులు,ఆస్తి తగాదాలు, వ్యక్తిగత గొడవలు, మోసపూరితమైన వంటి అంశాలు పై ప్రజా ఫిర్యాదులు అందినాయి.

## కూటమి ప్రభుత్వంలో రోడ్లకు మహర్దశ

**– ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్**



**మునగపాక, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** మండలం లో టి.శిరసపల్లి, గ్రామంలో రూ.3 కోట్ల9లక్షల నిధులు తో యం.డి.ఆర్. ప్లాన్ ప్రభుత్వ నిధులతో తోటాడ బిటి (తారు) రోడ్డు వయా నాగవరం వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శ్రీ సుందరపు విజయ్ కుమార్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలంటే రహదారి చాలా ముఖ్యమని తెలుసుకున్న కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. అలాగే గ్రామస్తులంతా ఆరోగ్యంగా ఉండాలంటే పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఎప్పుడూ చెబుతుంటారన్నారు. అందుకే ఆయన నియోజకవర్గంలో మొట్టమొదటిగా ఎమ్మెల్యేగా గెలుపొందాకా నియోజకవర్గ వ్యాప్తంగా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపించానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, సర్పంచ్ మద్దాల ధనలక్ష్మినాగప్పారావు,కూటమి నాయకులు టెక్కలి పరశురాం, పాలపిని సత్యనారాయణ, చొప్ప శ్రీను, ఆడారి గోవిందరావు, కోయిలాడ దశావతారం, కాండ్రేగుల గాంధీ, మొల్లేటి ఆనంద్, సూరిశెట్టి శివాజీ, ఆడారి ఆనంద సన్యాసినాయుడు, ఆడారు గణేష్తదితరులుపాల్గొన్నారు.

## ప్రజాశాంతికి భంగం కలిగిస్తే కటిన చర్యలు

**: ఎస్ ఐ పి ప్రసాద్ రావు**

**మునగపాక, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక గ్రామానికి చెందిన పెంటకోట గోవర్ధన్(21) సంక్రాంతి సమయంలోను అలాగే ఆ తర్వాత మరో సందర్భంలోనూ దురుసుగా ప్రవర్తించి గొడవల్లో పాల్గొని ప్రజాశాంతికి భంగం కలిగించాడు. దీనిపై మునగపాక పోలీస్ స్టేషన్‌లో అతనిపై రెండు కేసులు నమోదు చేయబడినవి. మునగపాక కేసులో ముద్దాయిపై కేసులు నమోదైన అనంతరం, అతను తన కుటుంబ సభ్యులతో పాటు గ్రామ పెద్దను తీసుకొని పోలీస్ స్టేషన్‌కు వచ్చి భవిష్యత్తులో ఎటువంటి గొడవలకు వెళ్లనని, మంచి ప్రవర్తనతో ఉంటానని హామీ ఇచ్చాడు. దీనిపై అతనిని మునగపాక ఎమ్మార్వో కార్యాలయంలో బైండోవర్ చేయడం జరిగింది.అయితే 07 తేదీన మునగపాకలో జరిగిన శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవాల సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయబడినప్పుడు, సదరు పెంటకోట గోవర్ధన్ మద్యం సేవించి యాతపేట సమీపంలో ఇష్టానుసారంగా రాద్ధాంతం చేయడంతో పాటు అక్కడ ఉన్న వారిపై దురుసుగా ప్రవర్తించాడు. అక్కడ విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది వెళ్లిపోవాలని పలుమార్లు చెప్పినావినకుండావ్యవహరించాడు. అనంతరం అతని కుటుంబ సభ్యుడు వచ్చి అతనిని కొట్టుకుంటూ, మందలించి ఇంటికి తీసుకెళ్లాడు.సుమారు 45 నిమిషాల తరువాత దేవుని ఊరేగింపు జరుగుతున్న సమయంలో మళ్లీ అక్కడికి వచ్చి మద్యం మత్తులో రాయి పట్టుకొని ఇష్టానుసారంగా ప్రవర్తిస్తూ, ఆ రాయితో అతన్ని అతనే కొట్టుకుంటూ అక్కడున్న వారిని భయభ్రాంతులకు గురిచేశాడు. కమిటీ సభ్యులు వచ్చి చెప్పినా వినకుండా వ్యవహరించడంతో, చివరకు అతని స్నేహితులు అక్కడి నుంచి తీసుకెళ్లారు. అతనిపై ఇప్పటికే బైండోవర్ ఉండగా, పాత కేసుల్లో రిమాండ్ తప్పించుకోవాలనే ఉద్దేశంతో ఎవరో తనపై దాడి చేసినట్టు తప్పుడు ప్రచారం చేశాడు . వాస్తవానికి పోలీస్ సిబ్బంది ఎవరూ అతనినీ కొట్టడం చెయ్యలేదు . దీనికి సంబంధించిన పూర్తి వీడియో ఆధారాలు కూడా అందుబాటులో ఉన్నాయి.ఇలాంటి విధంగా దురుసుగా ప్రవర్తించి ప్రజాశాంతికి భంగం కలిగించిన వారిపై చట్టప్రకారం తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకోబడతాయి. ఎవరైనా నచ్చినట్లుగా గొడవలకు వెళ్లి నచ్చినట్లుగా ప్రవర్తిస్తానంటే వారిపై తప్పనిసరిగా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై పి ప్రసాదరావు తెలిపారు.

## ప్రజా సకల్ప వేదిక అల్లూరి జిల్లా హ్యూమన్ రైట్స్ అధ్యక్షునిగా తలుపులు ప్రమాణ స్వీకారం



**నర్సీపట్నం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** ప్రజా సంకల్ప వేదిక రాష్ట్రస్థాయి సమావేశం పెందుర్తి మహిళా ప్రాంగణంలో జాతీయ అధ్యక్షులు మది రే రంగసాయిరెడ్డి. రాష్ట్ర ఇన్చార్జి జక్కు నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలో పదవులు పొందిన వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. అల్లూరి జిల్లా హ్యూమన్ రైట్స్ అధ్యక్షులుగా వేంపాటి తలుపులు నియమించ గా ఆయన చే జాతీయ అధ్యక్షులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వేంపాటి తలుపులు మాట్లాడుతూ ప్రజా సమస్యల గురించి రాజీలేని పోరాటం చేస్తానని అందరికీ అందుబాటులో ఉండి సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరు జిల్లా ఉపాధ్యక్షుడు బాబురావు. హ్యూమన్ రైట్స్ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామ కమిటీలే కీలకం



**మెలియాపుట్టి, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** వైసిపి బలోపేతానికి గ్రామ కమిటీలే కీలకమని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. సోమవారం మెలియాపుట్టి మండలం లో కరజాడ గ్రామంలో నాయకులు, గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. గ్రామ కమి టీలు, అనుబంధ కమిటీల నియామకాలపై గ్రామస్తులతో చర్చించారు. మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ ..గ్రామ స్థాయిలో కమిటీలు, వాటి అనుబంధ కమిటీలను ఎంపిక చేసి ఈ నెల 12వ తేదీలోగా మండల పార్టీకి అందజేయాలని కోరారు. పార్టీలో కష్టపడి పని చేసేవారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. నిత్యం ప్రజల మధ్యలో ఉండాలని, సమస్యలు ఏమైనా ఉంటే పరి ష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో వైసీపీ నాయకులు ఉర్లాన బాలరాజు, బైపోతు ఉదయ్ కుమార్, పల్లి యోగి, బమ్మిడి కగేశ్వరరావు, పోలాకి జయముని రావ్, తదితరులు పాల్గొన్నారు.

## అతి త్వరలో జనసేన తీర్థం పుచ్చుకోనున్న వైయస్సార్సీపి 81 వార్డు కార్పొరేటర్ సౌజన్య



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జీవీఎంసీ వైయస్సార్సీపి 81 వార్డు కార్పొరేటర్ ఫిలా సౌజన్య, రాంబాబు , పీల శ్యామ్ మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ని, అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరిశెట్టి రామ్కి ని మర్యాదపూర్వకంగా కలుసుకొని ఎమ్మెల్యే రామకృష్ణ తో కలిసి ప్రయాణం చేయడానికి, అతి త్వరలోనే జనసేన పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.

## మూడవరోజు పంచదార్ల దళిత రైతుల న్యాయం చేయండి అంటూ ఆందోళన



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** రాంబిల్లి మండలం పంచదారల గ్రామంలో దళిత రైతులు, తమ డి పట్టా భూములు ఎవరికి ఇవ్వమని, ఆందోళన చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, కే లోకనాథం, మండల కార్యదర్శి, జి దేవుడు నాయుడు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలైన దళిత రైతులకు, ప్రభుత్వం పేదరైదులు సాగులో ఉన్న భూములను, పేదలుగా గుర్తించి 1978లో డీ పట్టాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. అప్పటినుంచి వారు జీడిమామిడి యూక్లిప్టస్వంటి చెట్లు పెంచుకొని జీవిస్తున్నారని, ప్రభుత్వం ఇప్పుడు ఉన్నఫలంగా వీరు భూములు లాక్కోవాలని చూడడం అన్యాయమని తెలిపారు. వీరికి ఈ భూమిలో జీవనాధారం తప్ప, మరి ఆధారం లేదన్నారు. ఈ భూములపై, రైతు భరోసా, ప్రభుత్వం అందిస్తున్న ఇతర సంక్షేమ పథకాలు, ఈ భూములపై బ్యాంకుల్లో అప్పులు చేసుకుని కూడా, ఇతర పనులు చేసుకుని కూడా జీవిస్తున్న పేదలను పట్టుకొట్టడం అన్యాయం అన్నారు. ప్రభుత్వం, అధికారులు, ఇప్పటి కైనా వీరికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రుత్తల రాంబాబు, నారాయణరావు, రామకృష్ణ, చింతకాయల శివాజీ, డి పట్టా కలిగిన దళిత రైతులు పాల్గొన్నారు.

## మాడుగుల మండలం తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం



**విమాడుగుల, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలంలో మండల టిడిపి అధ్యక్షులు నందారపు సన్యాసిరావు ప్రధాన కార్యదర్శి పుప్పాల రమేష్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద మండల టిడిపి విస్తృత స్థాయి సమావేశం జరిగింది ఈ సమావేశంలో కొన్ని తీర్మానాలు చేశారు శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో స్థానిక సంస్థ ఎన్నికల లక్ష్యంగా కూటమి పార్టీలతో కలిసి గెలుపే ధ్యేయంగా ముందుకు సాగాలని పార్టీ తీర్మానించింది. మై టీడీపీ యాప్ ప్రతి కార్యకర్త ఉపయోగించాల్సిందిగా, సోషల్ మీడియాను ఫాలో అవ్వాలి అని,కేడర్ సంక్షేమం ట్రస్ట్ ద్వారా పలు సేవలు గురించి తెలియజేయడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయ నిధి గురించి ప్రజలకు తెలియజేసి వాళ్ళని ఆదుకోవాల్సిందిగా కోరడం ఐనది సూపర్ సిక్స్ పథకాలు గురించి నిరంతరం ప్రజలలోకి తీసుకొనివెళ్ళవాల్సిందిగా కోరడం ఐనది అలాగే పార్టీ ప్రోటోకాల్ కూడా పాటించవలసిందిగా కోరడం ఐనది.ప్రతి నెల 5న ఈ విధంగా గ్రామ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయవలసిందిగా కోరడం అయినది ఈ సమావేశానికి మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు పెద్దేరు రిజర్వాయర్ చైర్మన్ అద్దిపల్లి జగ్గారావు క్లస్టర్ ఇన్చార్జిలు కన్వీనర్లు ఎంపీటీసీలు సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు నీటి సంఘ నాయకులు చైర్మన్ లువైస్ చైర్మన్లు వివిధ అనుబంధ సంఘ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కృత్రిమ మేధస్సు బోధన

**- పరిశోధనపై ఎన్ఐటిటిటిఆర్ శిక్షణ ప్రారంభం**



**టెక్కలి, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** సమీపంలోని ఐతం ఇంజనీరింగ్ కళాశాలలో కృత్రిమ మేధస్సు బోధన-పరిశోధన అంశంపై ఎన్ఐటిటిటిఆర్ (జాతీయ సాంకేతిక ఉపాధ్యాయుల శిక్షణ మరియు పరిశోధనా సంస్థ) సహకారంతో ప్రత్యక్ష ఫ్యాకల్టీ అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరావు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో శిక్షకులుగా పాల్గొన్న డా. కె. వెంకట రావు కృత్రిమ మేధస్సు సాధనాలను బోధన ప్రక్రియలోను, పరిశోధనా కార్యాచరణలోను సమర్థవంతంగా వినియోగించే విధానాలపై అధ్యాపకులకు విస్తృత అవగాహన కల్పించారు. ప్రత్యక్ష శిక్షణ కార్యక్రమాలు లోతైన విద్యా చర్చలకు, ప్రాయోగిక అభ్యాసానికి తోడ్పడతాయని వక్తలు పేర్కొన్నారు. భవిష్యత్తు విద్యా సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేలా అధ్యాపకులను సిద్ధం చేయడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్నిప్రిన్సిపాల్ డా ఎ ఎస్ శ్రీనివాసరావుతో పాటు కన్వీనర్లుగా డా. పి. శ్రీహరి, డా.డి.ఆజాద్ వ్యవహరించారు.

## ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం, సియం సహాయనిధి

**- ఆరుగురు బాధితులకు 4.17లక్షలు అందజేత**




**కొత్తూరు, ఫిబ్రవరి 09, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం లో వివిధ గ్రామాల్లోకి అనారోగ్యం తో వైద్యం చేయించు కోడానికి ఇబ్బందులు పడుతున్న ఆరుగురు అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 4.17 లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తన క్యాంపు కార్యాలయం లో బాధితులకు సోమవారం పంపిణీ చేశారు. కొత్తూరు మండలం నివగాం కు చెందిన టంకాల శ్రీనివాసరావుకు 81వేలు రూపాయలు, నేరడి గ్రామానికి చెందిన మామిడి ఉమామహేశ్వరరావు కు 40 వేలు, మెట్టూరు బిట్ 3 కి చెందిన లోతుగెడ్డ లక్ష్మణరావు కు 32,900, అదేవిధంగా మెట్టూరు 3 కి చెందిన కిమిడి శశమ్మ కు 40 వేలు, కుంటిభద్ర కు చెందిన దూబ కృష్ణ కు 95వేల 837,కర్లెమ్మ గ్రామానికి చెందిన గుడ్ల అశోక్ కుమార్ కు 40 వేల రూపాయల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోవిందరావు మాట్లాడుతూ వైద్యం పరంగాఆర్థికంగా ఇబ్బందులు పడుతూ సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న సియం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకొనే ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్న వారి సమస్యలు తన దృష్టి కి తీసుకొని వస్తే సియం సహాయ నిధికి సిఫార్స్ చేయడం జరిగిందని అన్నారు సహాయం అందుకొన్న భాధితులు ఎమ్మెల్యే గోవిందరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. గత పాలకులు ఏరోజైనా ఒక్క దరకాస్తు కూడ మంజూరైన దాఖలాలు లేవని ఎమ్మెల్యే అన్నారు.

# రాయ్‌పూర్, బిలాయ్‌లో వెల్లివిరిసిన తెలుగుదనం

**- కళింగ ఆత్మీయ సమ్మేళనం ఘనవిజయం**



**ఆమదాలవలస, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** ఐక్యతగా ఉంటే ఏదైనా సాధించుకోవచ్చు అని రాష్ట్ర పియుసి చైర్మన్, ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఛత్తీస్‌గఢ్ తెలుగు వెల్ఫేర్ సొసైటీ, ఆంధ్రా సంఘం మరియు కళింగ సమాజ్ సంయుక్త ఆధ్వర్యంలో రాయ్‌పూర్, బిలాయ్ కేంద్రాలుగా కళింగ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ వేడుకలు తెలుగువారి ఐక్యతకు నిదర్శనంగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ నుంచి ముఖ్య అతిథిగా ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ హాజరు కావడంతో అక్కడ ఉన్న స్థానిక తెలుగు ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ తన 35 ఏళ్ల రాజకీయ జీవితంలో ఈ ఆత్మీయతను మరువలేనిదని అన్నారు.కళింగులకు తెలంగాణలో ఎదురవుతున్న రిజర్వేషన్ సమస్యల గురించి ప్రస్తావిస్తూ, కేంద్ర-రాష్ట్ర స్థాయిల్లో ఏకీకృత రిజర్వేషన్ విధానం ఉండాలని, చట్టాల్లో మార్పులు రావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.రాయ్‌పూర్‌లో గతంలో ఉన్న టిటిడి కౌంటర్‌ను మూసివేయడంపై స్థానికులు విన్నవించగా, ఈ విషయాన్ని ప్రభుత్వం మరియు టిటిడి బోర్డు దృష్టికి తీసుకువెళ్లి, కౌంటర్‌ను పునఃప్రారంభించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా చత్తీస్ ఘడ్ కళింగ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు గౌరీ శంకర్ మాట్లాడుతూ ఎంతో బిజీ షెడ్యూల్‌లో ఉన్నప్పటికీ మా ఆహ్వానాన్ని మన్నించి కూన రవికుమార్ చత్తిస్గడ్ రావడం మా అదృష్టం అన్నారు. కళింగ సమాజంపై ఆయనకు ఉన్న ప్రేమకు ఇది నిదర్శనమని, ఈ ఆహ్వానాన్ని గౌరవించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.రాయపూర్ కళింగ సంఘం అధ్యక్షుడు సనపల జగదీష్ రావు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని, కళింగ జాతికి పెద్దదిక్కులా నిలుస్తున్న కూన రవికుమార్ ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా దేశంలో ఎక్కడ కళింగులు పిలిచినా హాజరవ్వడం ఆయనకు కళింగులపై ఉన్న అపారమైన ప్రేమకు నిదర్శనం అని కొనియాడారు. కళింగ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై మార్గదర్శకత్వం అందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలకు హాజరవ్వాలని కోరారు. ఈ సందర్భంగా రమణ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు కూడా రవికుమార్‌ను ఘనంగా సత్కరించారు.కళింగ సంఘం ప్రధాన కార్యదర్శి హిమగిరి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. చత్తిస్గడ్‌లో నివసిస్తున్న కళింగులు, తెలుగు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి, వాటిని పరిష్కరించేందుకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.ఆంధ్రా సంఘం అధ్యక్షుడు జి.స్వామి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి చెందిన సీనియర్ నాయకులు కూన రవికుమార్ రాయపూర్ రావడం ఎంతో ఆనందంగా ఉందని, తెలుగు సమాజం తరఫున ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న మతమార్పిడుల అంశంపై తెలుగుదేశం పార్టీ దృష్టి సారించాలని కోరుతూ, ఆంధ్రా సంఘం తరఫున కూన రవికుమార్‌ను ఘనంగా సత్కరించారు. టి డబ్ల్యు ఎస్ అధ్యక్షుడు టి. గోపి మాట్లాడుతూ తెలుగు కళింగ సంఘాల ఆహ్వానాన్ని మన్నించి కూన రవికుమార్ రావడం మాకు గర్వకారణన్నారు. రానున్న రోజుల్లో కూడా మరిన్ని కార్యక్రమాలకు హాజరై తెలుగువారికి అండగా నిలవాలని కోరారు.బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యం మాట్లాడుతూ ఆమదాలవలస ఎమ్మెల్యే రాయపూర్ రావడం ఎంతో ఆనందంగా తెలిపారు. రాయపూర్‌లో గతంలో ఉన్న టీటీడీ కౌంటర్‌ను తిరిగి ప్రారంభించేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే చత్తిస్గడ్‌లో నివసిస్తున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల తెలుగు ప్రజలకు రిజర్వేషన్లు గుర్తించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించాలని విజ్ఞప్తి చేశారు.

## ఐతం లో జేఎన్‌టీయూ జి వీ అంతర్ కళాశాల చదరంగం ఎంపిక పోటీలు




**టెక్కలి, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** సమీపంలోని ఐతం కళాశాలలో జేఎన్‌టీయూ-గురజాడ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో అంతర్ కళాశాల చదరంగం (పురుషులు / మహిళలు) ఎంపిక పోటీలు ఈ నెల 9, 10 తేదీలలో నిర్వహించనున్నట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి వి నాగేశ్వరావు తెలిపారు.ఈ పోటీలు జేఎన్‌టీయూవీ స్థాయి టోర్నమెంట్‌కు ప్రతినిధుల ఎంపిక కోసం నిర్వహించబడుతున్నాయని తెలిపారు. 30 అనుబంధ కళాశాలల నుంచి ప్రతిభావంతులైన చదరంగం క్రీడాకారులు100 మంది. పాల్గొననున్నారని తెలిపారు.ఈ క్రీడలకు పరిశీలకులుగా జి ఎమ్ ఆర్ ఐ టి. పి డి డా పి అరుణ్ కుమార్, జె ఎన్ టియుజివి.పిడి. నాగరాజు లు వ్యవహరించారు. చదరంగం ద్వారా విద్యార్థుల్లో మేధస్సు, క్రమశిక్షణ, నిర్ణయ సామర్థ్యం పెంపొందుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ పోటీలు నిర్వహణలో కళాశాల ప్రిన్సిపాల్ డా ఎ ఎస్ శ్రీనివాసరావు, కోఆర్డినేటర్ డా మురళీ ధర్ పి డి లు, లక్ష్మణ మూర్తి, మురళి మోహన్, తెజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# యలమంచిలి రూరల్లో పేకాట శిబిరంపై దాడి

**- నలుగురు వ్యక్తుల అరెస్ట్, నగదు స్వాధీనం**



**యలమంచిలి, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనలో భాగంగా పోలీసులు ముమ్మర దాడులు నిర్వహిస్తున్నారు. పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్ పర్యవేక్షణలో ఎలమంచిలి రూరల్ ఎస్సై ఉపేంద్ర, పోలీస్ సిబ్బంది కలిసి సోమవారం ఎలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండ్రుబిల్లి గ్రామ శివార్లలో ఆకస్మిక దాడి నిర్వహించారు. ?ఈ దాడిలో బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్న నలుగురు (4) నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.3,870/- నగదు, ?52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎలమంచిలి రూరల్ పోలీసులు తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా జూదం, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు సాగితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

## అంబటి కుటుంబాన్ని విశాఖ నుండి కార్లతో ర్యాలీగా వెళ్లి పరామర్శించిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** ఇటీవల అరెస్టు జైల్లో ఉన్న అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించడానికి ఉమ్మడి విశాఖ జిల్లా నుండి మాజీ మంత్రి వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ గుడివాడ అమర్నాథ్ చి, ఆధ్వర్యంలో పార్టీలో ఉన్న జిల్లా కాపు నేతలతో కలసి సుమారు 100 కార్లతో ర్యాలీగా గుంటూరులో నివాసముంటున్న ఆయన సతీమణి తో మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి మద్దతు తిని పలికడం జరిగింది ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అంబటి రాంబాబు గారి అరెస్టు చేయడం అన్యాయమని ఈ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాపులు మరి వైయస్సార్ పార్టీ వారి కుటుంబానికి, అందగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కాళు కరణం ధర్మశ్రీ మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య అనకాపల్లి వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జ్ మలసాల భరత్ కుమార్ చిక్కాల రామారావు ఏడువాకా సత్యారావు దొండా రాంబాబు బోదుపు గోవింద గొర్రె సూరిబాబు వీసం రామకృష్ణ సేనాపతి సంధ్య రాము కోసలచ్చం నాయుడు దేశం శెట్టి శంకర్రావు ముదేడ్ల శంకర్రావు నీరుకొండ కొండ వెంకట సూర్యనారాయణ బెజవాడ నాగేశ్వరరావు కన్నం తిరుపతిరావు ద్వారపు రెడ్డి గోవిందరావు అనకాపల్లి జిల్లాలోని వైయస్సార్ పార్టీలో ఉన్న కాపులు అందరూ హాజరై అయిన కుటుంబానికి మద్దతు పలికారు.

## రైతు స్వయంగా పంట నమోదు చేసుకోవాలి

**– వ్యవసాయాధికారిణి ఎల్. వై కాంతమ్మ**



**దేవరాపల్లి, ఫిబ్రవరి 9, మేజర్ న్యూస్:** రైతు స్వయంగా తాను వేసిన పంటలు తానే పొలంలోకి వెళ్లి పంటలను నమోదు చేసుకునే విధానాన్ని – రబీ 2025 నుంచి ప్రవేశ పెట్టడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి ఎల్. వై. కాంతమ్మ అన్నారు. మండలంలోని రైవాడ పంచాయతీ శివారు శంభూ వానిపాలెం గ్రామంలో సోమవారం రైతులతో మాట్లాడారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ సమాచార నిర్వహణ వ్యవస్థ (ఏపీ ఎయిమ్స్) అనే యాప్ గురించి రైతులకు వివరించారు. ఆండ్రాయిడ్ మొబైల్ ఉన్న రైతులు కానీ, ఒకవేళ రైతుల దగ్గర ఆండ్రాయిడ్ ఫోన్ లేకపోతే వారి యొక్క కుమారులు ఫోనులో కానీ, ప్లే స్టోర్ లోకి వెళ్లి ఏపీ ఎ ఐ ఎం ఎస్ అనే యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి అని చెప్తూ, ఆ యాప్ లో రైతులు వారంతట వారే ఏ సర్వే నెంబర్లు ఏ పంట వేశారు. ఏ సర్వే నెంబర్లులలో ఎంత విస్తీర్ణం ఉంది. తెలుసుకొని పంట నమోదు చేసుకోవచ్చని వివరించడం జరిగింది. అలాగే రైతులకు ఈ యాప్ గురించి ఏ చిన్న సందేహం వచ్చిన మీ గ్రామ వ్యవసాయ సహాయకుడిని సంప్రదించి పూర్తి వివరాలను అడిగి తెలుసుకోవాలని సూచించారు. అలాగే ప్రతి రైతు పంట నమోదు చేసుకున్న తర్వాత తప్పనిసరిగా ఓటీపీ, బయోమెట్రిక్ ద్వారా వయసు తెలుసుకోవచ్చునన్నారు.

# ఈ నెల 12 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**: సిఐటియు**



**అనకాపల్లి జిల్లా, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** వి.మాడుగుల మండలం కేంద్రంలో వెలుగు ఆఫీస్ వద్ద ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ చేశారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న కార్మికులకు హాని కలిగించే నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని ఉపాధి కూలీలు వ్యవసాయ కార్మికులు అనేక కార్మిక సంఘాలు చేస్తున్న సమ్మెను జయప్రదం చేయాలని విఓఎల సంఘం కార్మికులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం ఐదవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా కార్యదర్శి. ఇరట.నరసింహమూర్తి. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కే భవాని మాట్లాడుతూ సచివాలయం ఉద్యోగులు ఏఎన్ఎమ్ లు. వివోఏలు. పంచాయతీ కార్మికులు ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు స్కూల్లో పనిచేసే కార్మికులకు అనేకమంది ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేదని, కనీస వేతనాలు లేవని,పి.ఎఫ్., ఈ.ఎస్.ఐ. సౌకర్యాలు లేవని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేవని, యూనిఫారం ఇప్పటివరకు ప్రభుత్వాలు ఇవ్వడం లేదని, సకాలంలో ఇచ్చేటటువంటి జీతాలు కూడా ఇవ్వడం లేదని, మెనూ చార్జీలు నెలల తరబడి సకాలంలో ఇవ్వకపోవడం వలన వడ్డీలకు అప్పులు తెచ్చి ఆర్థిక భారంతో సతమత మవుతున్నారు పుండు మీద రోకలి పోటుగా నాలుగు లేబర్ కోడ్లను కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తేవడం, దానిని రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత వేగవంతంగా అమలు చేయడం చాలా దారుణమని అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్న ప్పటికీ ప్రజలపై భారాలు ఎక్కువవుతున్నాయి కార్మికులు పేదవారు ఆంధ్ర రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతా ఉన్నారు. వేధింపులు కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కారం చేసి కనీస వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటు వ్యక్తులకు అప్పచెప్ప వద్దని కోరారు. ఉద్యోగులకు పని ఒత్తిడి తగ్గించాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించి ఉద్యోగ భద్రతను కల్పించాలని, కోరారు. ఈ కార్యక్రమంలో వివో ఏ మండల అధ్యక్షులు సుంకర శ్రీనివాస రావు. కోశాధికారి కుమార్ రాజు. క్లస్టర్ బాధ్యులు కొండాజి. జగదీ. జెయలక్ష్మి.గుణ. వివో ఏలు ఇటుకల బట్టి కార్మికులు ఓమ్మలి పెంటయ్య. అంబటి అప్పలకొండ. మహేష్. అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# మార్చి నాటికి సమగ్ర శిక్ష అభివృద్ధి పనులు పూర్తి

**– సమగ్ర శిక్ష డిఈ కె. గణేష్ – దేవరాపల్లిలో చేపడుతున్న హాస్టల్ భవన నిర్మాణం పనులు పరిశీలన**



**దేవరాపల్లి, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలోని నిర్మాణంలో ఉన్న టైప్--4 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ (కేజీబీవీ) భవనం పనులు మార్చి నెలాఖరులోగా పూర్తి చేయనున్నట్లు సమగ్ర శిక్ష డిఈ కె. గణేష్ తెలిపారు. సోమవారం భవన స్లాబ్ పనులను కాంట్రాక్టర్ బి. సురేష్ తో కలిసి పరిశీలించిన ఆయన నిర్మాణ పురోగతిని సమీక్షించారు. రూ.2 కోట్ల 5 లక్షల వ్యయంతో నిర్మితమవుతున్న ఈ రెండంతస్తుల భవనంలో వందమంది బాలికలకు సరిపడా తరగతి గదులు, డార్మెంటరీలు, భోజనశాల, టాయిలెట్ బ్లాకులు వంటి సౌకర్యాలు సమకూరనున్నాయన్నారు. సమగ్ర శిక్ష నిధుల ద్వారానే ఈ నిర్మాణం జరుగుతోందన్నారు. అనకాపల్లి జిల్లాలో 2025--26 ఆర్థిక సంవత్సరానికి సమగ్ర శిక్ష ద్వారా రూ.12 కోట్ల వ్యయంతో 150 అభివృద్ధి పనులు చేపట్టినట్లు డీఈ వివరించారు. పాఠశాలల్లో ల్యాబ్‌లు, అదనపు తరగతి గదులు, టాయిలెట్ సదుపాయాలు, భవిత కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన వంటి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. జిల్లాలో రెండు టైప్--4 కేజీబీవీలు మంజూరయ్యాయని, ఒకటి గొలుగొండ మండలం ఏజెన్సీ లక్ష్మీపురం జడ్‌పిహెచ్ఎస్‌లో, మరొకటి దేవరాపల్లి జిహెచ్ఎస్‌లో నిర్మాణంలో ఉన్నట్లు తెలిపారు. జిల్లాలోని 12 కేజీబీవీలలో బాలికల వసతి సౌకర్యాల మెరుగుదల కోసం రూ.21 కోట్ల 52 లక్షల వ్యయంతో డార్మెంటరీ నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. అచ్యుతాపురం, బుచ్చయ్యపేట, దేవరాపల్లి, కె.కోటపాడు, కశింకోట, కోటవురట్ల, మాకవరపాలెం, నర్సీపట్నం, నాతవరం, రావికమతం, రోలుగుంట, వి.మాడుగుల, ఎస్.రాయవరం కేజీబీవీలలో ఈ పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. పీఎం శ్రీ పథకం ఫేజ్--7 ద్వారా మునగపాక మోడల్ స్కూల్, నర్సీపట్నం, పరవాడ, రావికమతం, ఎలమంచిలి పాఠశాలల్లో రూ.2 కోట్ల 33 లక్షల వ్యయంతో సివిల్ పనులు కొనసాగుతున్నాయని డీఈ పేర్కొన్నారు. ఆయన వెంట సమగ్ర శిక్ష ఏఈ పి. సంతోష్ పాల్గొన్నారు.

## చంద్రబాబును విమర్శించే స్థాయి వైసీపీ నాయకులకు లేదు



**మునగపాక, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** ప్రపంచంలోనే బిజినరీ గల గొప్ప నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొంతమంది పని కట్టుకుని చంద్రబాబు నాయుడు ను తిట్టడం వారి అవివేకం అని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ అన్నారు మునగపాక టిడిపి కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షుడు పెంటపాడు విజయ్ అధ్యక్షతన ముఖ్య నాయకులు సమావేశం సోమవారం జరిగింది రాష్ట్ర గవర కార్పొరేషన్ డెవలప్మెంట్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ కొంతమంది స్థాయి మరిచి చంద్రబాబునాయుడు విమర్శిస్తున్నారని వారి స్థాయి ఏమిటో తెలుసుకొని మాట్లాడాలని. హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు ఆడారి మంజు తదితరులు పాల్గొన్నారు.

## భరణికం, రావాడ గ్రామాల్లో వైసిపి సమావేశాలు



**పరవాడ, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** భరణికం,రావాడ గ్రామంలో పార్టీ ని మరింత బలోపేతం చేసి దిశగా నూతన గ్రామ కమిటీలు మరియు అనుబంధ విభాగాల కమిటీలు సంస్థాగత నిర్మాణం కార్యక్రమం కు ముఖ్య అతిథిగా హాజరైన పెందుర్తి మాజీ శాసనసభ్యులు మరియు నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్ .ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పైలా శ్రీనివాస్ , మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు పెదిశెట్టి శేఖర్, మాజీ ఎంపీటీసీ కావలి రాజు, మండల ఎస్.సి సెల్ అధ్యక్షుడు ఈదలపాక సన్యాసిరావు, వై.సి.పి నాయకులు కావలి వాసు, జమ్ము అశోక్, పల్లా గోవింద్ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మాన కృష్ణదాస్‌ను కలిసిన నూతన డీఎస్పీ పైల సుందరరావు



**పోలాకి, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** రావులవలస గ్రామానికి చెందిన పైల సుందరరావు నూతన డీఎస్పీగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన తన తండ్రి పైల రాజారావుతో కలిసి సోమవారం నాడు మాజీ ఉపముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మబగంలోని కృష్ణదాస్ నివాసంలో జరిగిన ఈ భేటీలో సుందరరావును ఆయన సాదరంగా ఆహ్వానించి అభినందించారు. తనయుడు ఉన్నత స్థాయి పోలీస్ అధికారిగా ఎంపికవ్వడంతో తండ్రి రాజారావు ఎంతో ఆప్యాయంగా సుందరరావును కృష్ణదాస్ వద్దకు తీసుకువెళ్లారు. ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన యువకుడు కష్టపడి డీఎస్పీ స్థాయికి ఎదగడం పట్ల కృష్ణదాస్ హర్షం వ్యక్తం చేశారు. నిబద్ధతతో పనిచేసి ప్రజలకు సేవ చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సుందరరావుతో పాటు పలువురు వైకాపా నాయకులు నియోజకవర్గ రైతు అధ్యక్షులు మద్దు కృష్ణారావు, ఎంపీటీసీ పంచిరెడ్డి సత్యం, సర్పంచ్ ప్రతినిధి పల్లి వెంకటేష్, సీనియర్ నాయకులు ముద్దాడ గోపి, అమ్మన్నాయుడు, ముఖ్య నాయకులు: పంచిరెడ్డి శివ, పంచిరెడ్డి మాధవ్ ఉన్నారు. సొంత గ్రామ యువకుడు పోలీసు శాఖలో ఉన్నత పదవిని చేపట్టడంపై రావులవలస గ్రామస్తులు, మండల నాయకులు ఆనందం వ్యక్తం చేస్తూ సుందరరావుకు శుభాకాంక్షలు తెలిపారు.

## చదువులలో వెనుకబడిన బాలికలకు ప్రత్యేక విద్య, వసతి



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** చదువులలో వెనుకబడిన బాలికలకు టెక్కలి, కోటబొమ్మాళి మండలాల్లో వివిధ పాఠశాలలలో చదివిన పదవ తరగతి విద్యార్థులు 10 మందిని గుర్తించారు. ఆరుగురు విద్యార్థినులు స్థానిక కేజీబీవీలో ఉండేందుకు అంగీకరించారని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే. ఫణీంద్ర కుమార్, మండల విద్యాశాఖాధికారి డబ్బీరు గోవింద రావు తెలిపారు. వీరిపై ప్రిన్సిపాల్ ప్రత్యేక చొరవ చూపించాలని ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులు 30 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వారు సోమవారం మధ్యాహ్నం కేజీబీవీని ఆకస్మిక తనికి నిర్వహించి, విద్యార్థినులకు పలు ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు.ఎడమ ప్రధాన కాలువ గత 50 ఏళ్లుగా ఆధునీకరణకు నోచుకోలేదు. గత ఐదేళ్లు గా నిర్వహణ లేక గుర్రపుడెక్క, పూడికతో కాలువ నిండిపో యిందని విన్నవించారు అలాగే గత 15 ఏళు ్లగా 'షట్టర్ల స్కామ్' కోర్టు కేసులో ఉండటం వల్ల కొత్త షట్టర్లు బిగించే అవకాశం లేకుండా పోయిందని వివరించారు. కోర్టు కేసును త్వరగా పరిష్కరించి, కాలువ ఆధునీకరణ పనులు చేపట్టి చివరి ఆయకట్టు రైతు వరకు నీరు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

# మునగ సాగుతో అధిక ఆదాయం



**మెలియాపుట్టి, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** మహిళలు మోనింగ (మునగ) సాగుతో అధిక ఆదాయం లభిస్తుందని పిఏసిఎస్ అధ్యక్షుడు సలాన మోహనరావు అన్నారు. సోమవారం మెలియాపుట్టి వెలుగు కార్యాలయంలో పథకము మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు .ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందన్నారు.మండలంలో 30 మంది మహిళలకు 15 రోజులు శిక్షణ ఇస్తున్నారన్నారు. ప్రభుత్వం మునగ సాగు కొరకు బ్యాంకు రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షుడు నంబాల వెంకటరావు, పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అనపాన రాజశేఖర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, ఎంపీడీవో పి. నరసింహ ప్రసాద్. వెలుగు ఏపిఎం త్రినాధమ్మ, అధికారులు నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతతోనే సరైన ఆర్థిక నిర్ణయాలు

**– భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుండి 13 వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**



**పాడేరు, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుండి 13 వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం సందర్భంగా ప్రజల్లో ఆర్థిక అవగాహన పెంపొందించేందుకు రూపొందించిన అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,ఐటీడీఏ ప్రోజెక్ట్ ఆఫీసర్ తిరుమణి శ్రీ పూజ సహాయ కలెక్టర్ కే సాకేత్ సోమవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సరైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. సురక్షిత బ్యాంకింగ్ విధానాలు పాటించడం, డిజిటల్ లావాదేవీలను జాగ్రత్తగా నిర్వహించడం, పొదుపు అలవాట్లు పెంపొందించుకోవడం, ఆర్థిక మోసాల నుండి రక్షణ పొందడం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని తెలిపారు. అలాగే ఈ వారోత్సవం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు బాధ్యతాయుత ఆర్థిక ప్రవర్తనపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకింగ్ సేవలు, బీమా, పెన్షన్ పథకాలు మరియు డిజిటల్ ఆర్థిక భద్రతపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (రాణవీ) మాతు నాయుడు , డీఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళి, జిల్లా పౌర సరఫరాల అధికారి వి. మోహన్ తదితరులు పాల్గొన్నారు. జారి డిపిఆర్ఓ ఏ ఎస్ ఆర్ జిల్లా

## ఎక్సైజ్ ఎస్సైగా గీతాంజలి పూర్వ విద్యార్థి

**– ఘన సన్మానం చేసిన యాజమాన్యం**



**నరసన్నపేట, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** నరసన్నపేట గీతాంజలి పాఠశాల పూర్వ విద్యార్థి చెట్టు రామారావు ఇటీవల విడుదలైన గ్రూప్ 2 ఫలితాల్లో ఎక్సైజ్ ఎస్సై గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాల ఆవరణలో కరస్పాండెంట్ కె. శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు శివప్రసాద రావు, ప్రిన్సిపాల్ కె. కోటి బాబు యాజమాన్య సభ్యులు మల్లికార్జున్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రామారావు ను అభినందిస్తూ ఘన సన్మానం చేశారు. రాబోయే సంవత్సరాల్లో మరింత మెరుగైన ఉద్యోగం సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు తెస్తారని కొనియాడారు. చెట్టు రామారావు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ బాగా చదివి ఉన్నత ఆశయాలతో ముందుకు నడవాలని, నిరంతర శ్రమతో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు నూతన కార్యవర్గం..




**నరసన్నపేట, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** సత్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పి ఆర్ టి యు ఆవిర్భావ దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పిఆర్టియు మండల నూతన కార్యవర్గ ఎన్నికను నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. మల్లేశ్వరరావు పరిశీలకులుగా వ్యవహరించారు. మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నరసన్నపేట మండల పిఆర్టియు నూతన కార్యవర్గం గౌరవ అధ్యక్షులు గా ఎస్. రామారావు అధ్యక్షులు గా:పి అప్పలనాయుడు.సహఅధ్యక్షులు గా డి సన్యాసినాయుడు . ప్రధానకార్యదర్శిగా: ఎం.శంకర రావు. సహప్రధాన కార్యదర్శి గా: బి.జగన్మోహన్ అదనపు ప్రధాన కార్యదర్శులుగా : సిహెచ్.వాసుదేవరావు,జి.మల్లేసు జిల్లా కార్యదర్శి కె.లక్ష్మణరావు,మహిళా కార్యదర్శులుగా: డి. ఝాన్సీ, ఈ. ఉషారాణి ఎన్నుకోబడ్డారు. పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి పరామర్శ



**మెలియాపుట్టి, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలం చాపర గ్రామంలో వైసీపీ నాయకుడు కరణం శశిభూషణ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి సోమవారం ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే వెంట వైసిపి నాయకులు ఉర్లాన బాలరాజు, బై పోతు ఉదయ్ కుమార్,పోలాకి జయముని రావ్, గణేష్ ప్రధాన్, మణికంఠ, ఎన్ కిరణ్ కుమార్, పి యోగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## జీవవైవిధ్య పరిరక్షణ కోసం గ్రీన్ సోల్జర్స్ కృషి

- ప్రతి విద్యార్థి గ్రీన్ సోల్జర్ కావాలి
- అడవుల పరిరక్షణ మానవాళి బాధ్యత
- ఏ జీవి అంతరించిన నష్టం మానవాళి కే
- జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం



**విశాఖపట్నం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** జీవవైవిధ్య పరిరక్షణ కోసం గ్రీన్ సోల్జర్స్ కృషి అవసరం అని గ్రీన్ క్లైమేట్ టీమ్ ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పేర్కొన్నారు. సోమవారం ఉదయం విశాఖపట్నం జిల్లా ఎంవిపి కాలనీలోని సమత డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్ డాక్టర్ సరాబంది అధ్యక్షతన గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ జీవవైవిధ్య పరిరక్షణ కోసం విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అందరూ హరిత సైనికులు గా (గ్రీన్ సోల్జర్స్) గా మారి అడవులు పరిరక్షణకు, సమస్త జీవుల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. అడవుల పరిరక్షణ మానవాళి బాధ్యత అన్నారు. ఏ జీవి అంతరించిన నష్టం మానవాళి కే అనే అంశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి అని వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సరాబంది మాట్లాడుతూ పర్యావరణ, జీవావరణ పరిరక్షణ కోసం నిరంతరం తమ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగుతోంది అన్నారు. మనం పీల్చే గాలి, తాగే నీరు, తినే ఆహారం, మనం జీవిస్తున్న ఈ భూగోళం, సమస్త జీవరాశి ఆరోగ్యంగా ఉండాలంటే మానవాళి కృషి చాలా అవసరం అన్నారు. ఏ జీవి అంతరించినా మానవాళికి మనుగడే నష్టం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శిల్ప, లెక్చరర్ డాక్టర్ శ్రీదేవి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ బి రాజేష్ కుమార్, రామకృష్ణ, గ్రీన్ వాలంటీర్ జె రాజేశ్వరి తదితరులు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆచార్య పీటేటి ప్రేమానందం రచించిన" భారత రాజ్యాంగంలోని నిబంధనలు"పుస్తకం ఆవిష్కరణ



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం రాజనీతి, ప్రభుత్వ పాలన శాస్త్రం విభాగాధిపతి ఆచార్య పీటేటి ప్రేమానందం రచించిన" భారత రాజ్యాంగంలోని నిబంధనలు" పుస్తకాన్ని యోగివేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్ కు ఈరోజు బహుకరించడం జరిగింది. ఈ పుస్తకాలను దేశవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాల గ్రంథాలయాలలో విద్యార్థులకు ఉపయుక్తంగా నిలిచే విధంగా ఆచార్య ప్రేమానందం ఉచితంగా బహుకరిస్తున్నారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత ఆచార్య పేటేటి ప్రేమానందంను యోగివేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి అభినందించారు. విద్యార్థులకు ఉపయుక్తంగా సరళమైన విధానంలో పుస్తకాలను అందుబాటులోకి తీసుకురావడం మంచిపరిణామమన్నారు. భారత రాజ్యాంగాన్ని అందరూ చదువుకోవడం, తెలుసుకోవడం వలన తమ హక్కులను తెలుసుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. ప్రతీ వ్యక్తి స్వేచ్ఛగా జీవించడానికి రాజ్యాంగం గురించి తెలుసుకోవడం ఉపకరిస్తుందన్నారు. పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు సైతం ఇటువంటి పుస్తకాలు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు.

# జీవీఎంసీ పీజీఆర్ఎస్ కు 95 వినతులు

### - జివిఎంసి కమిషనరు కేతన్ గార్గ్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 95 వినతులు వచ్చాయని జివిఎంసి కమిషనరు కేతన్ గార్గ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం పాత సమావేశ మందిరం లో అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, పి.నల్లనయ్య లతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి ముఖ్యంగా భీమిలి జోన్ కు 01, మధురవాడ జోన్ కు 12, ఈస్ట్ జోన్ కు 15, వెస్ట్ జోన్ కు 07, నార్త్ జోనుకు 22, సౌత్ జోన్ కు 10, పెందుర్తి జోన్ కు 02, గాజువాక జోన్ కు 13, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 13 ఫిర్యాదులు అందాయని తెలిపారు. జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ ఢ అకౌంట్సు విభాగమునకు 06, రెవెన్యూ విభాగమునకు 11, ప్రజారోగ్య విభాగమునకు



09, పట్టణ ప్రణాళిక విభాగమునకు 52, ఇంజినీరింగు విభాగమునకు 13, మొక్కల విభాగమునకు 02, యుసిడి విభాగమునకు 02 కలిపి మొత్తంగా 95 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీర్ పి వి సత్యనారాయణ రాజు,వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, సిసిపి ఏ.ప్రభాకర రావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి వాసుదేవ రెడ్డి,డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, ఎడిహెచ్ వాసుకి, స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ.ఎ.రాజు, పర్యవేక్షక ఇంజనీర్లు, డిసీపీ లు, ఏసీపీ లు, కార్యనిర్వాహక ఇంజినీర్లు, యు సి డి ప్రాజెక్ట్ ఆఫీసర్ పి. ప్రసన్న వాణి, డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ శాంతి కుమారి,రీజనల్ ఫైర్ ఆఫీసర్ కృపావరం, ఎస్టేట్ ఆఫీసర్ పి.సన్యాసినాయుడు, బయాలజిస్ట్, తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలకు అవసరమైన పరిశోధనలు విశ్వవిద్యాలయాలు జరపాలి

### ఐడిఎస్పిఎస్ చైర్మన్ డాక్టర్ రావు తుమ్మల

**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** పరిశ్రమలకు అవసరమైన పరిశోధనలు విశ్వవిద్యాలయాలు జరపాలని, తద్వారా దేశ ఆర్థిక అభివృద్ధికి పరిశోధనలను ఉపయుక్తంగా నిలపడం సాధ్యపడుతుందని గ్లోబల్ సమికాన్, ఎక్సపర్ట్, ఇండియన్ డిజైన్, సెమీకండక్టర్, ప్యాకేజింగ్ అండ్ సిస్ట్స్ (ఐడిఎస్పిఎస్) చైర్మన్ డాక్టర్ రావు తుమ్మల అన్నారు. సోమవారం ఆయన ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో ప్రిన్సిపాల్స్, డీన్స్లు ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ, పరిశోధనలలు చేయడంతో పాటు పరిశ్రమలకు ఉపయుక్తంగా నిలచే పరిశోధనలు జరిపి దిశగా విశ్వవిద్యాలయాలు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా పరిశ్రమల వికాసం, ప్రగతి వేగవంతం కావడం, దేశ ఆర్థిక పరిపుష్టికి విశ్వవిద్యాలయాల పరిశోధనలు ఉపయుక్తంగా నిలవడం జరుగుతుందన్నారు. మానుఫాక్చరింగ్ రగంలో భారత్ కంటే చిన్న దేశాలు ముందుంటున్నాయని, వీటికి కారణాలను వివరిస్తూ భవిష్యత్తులో భారత్ సెమీకండక్టర్ రంగంలో మరింత మెరుగైన ప్రగతి చూపడానికి అవకాశాలు వివరించారు. ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి. రాజశేఖర్ మాట్లాడుతూ ఏయూలో పూర్వవిద్యార్థుల సహకారంతో సెమీకండక్టర్ ల్యాబ్, రీసెర్చ్, పీజీ కోర్సులను నిర్వహించడానికి ఇటీవల అవగాహన ఒప్పందం చేసుకోవడం జరిగిందని వివరించారు. ఈ ప్రక్రియలో విలువైన సూచనలు, మార్గదర్శకం అందించాలని కోరారు. విశ్వవిద్యాలయం తరపున సత్కరించారు. 1/2 కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్ ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎం. శశి,



ఆచార్య ఎం.వి.ఆర్ రాజు, ఆచార్య కె.సీతామాణిక్యం, ఆచార్య జి. గిరిజ శంకర్, ఆచార్య ఆర్.పద్మశ్రీ, డీన్లు, విభాగాధిపతులు, ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ రావు తుమ్మల ఏయూ అల్గారిథం భవనం సమావేశ మందిరంలో ఎమర్జెన్స్ ఆఫ్ ఇండియన్ సిమీకండక్టర్ ఇండస్ట్రీ- ది రోల్ ఆఫ్ ఎకడమియా అనే అంశంపై ప్రసంగించారు. డిజైన్ నుంచి ప్రొడక్ట్ తయారీ వరకు పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా కృషిచేస్తున్నామన్నారు. ఇతర దేశాలలో ఒక ఆలోచన కార్యరూపం దాల్చడానికి, వస్తువుగా మార్కెట్లో ప్రవేశించడానికి తక్కువ సమయం పడుతోందని, భారత్లో దీనికి ఎక్కువ సమయం పడుతోందన్నారు. దీనిని నివారించడానికి విభిన్న సంస్థలు, వ్యవస్థలు కలసి పనిచేయాలని సూచించారు. భారత దేశ సామర్థ్యాలు అనంతమని చెప్పాడు. భారతీయ సెమీకండక్టర్ రంగం ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్ లక్ష్యాలు వివరించారు. ఈ రంగంలో యువత, ఆచార్యుల సహకారాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.శశి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఆచార్య వి. వల్లీ కుమారి తదితరులు ప్రసంగించారు.

# రఘు కళాశాలలో 20 రోజుల నైపుణ్య, వ్యాపారాభివృద్ధి శిక్షణా కార్యక్రమం

**భీమిలి, ఫిబ్రవరి 09, మేజర్‌న్యూస్:** రఘు ఇంజినీరింగ్ కళాశాల (స్వయంప్రతిపత్తి) యువత మరియు విద్యార్థులను సాంకేతిక జ్ఞానం మరియు వ్యాపార నైపుణ్యాలతో శక్తివంతం చేయడం లక్ష్యంగా 20 రోజుల ఎంట్రప్రెన్యూర్‌షిప్ మరియు. స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (.ఈ ఎస్ డి పి ) ను నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మరియు కేంద్ర ప్రభుత్వ ర్యాంప్ (. రైసింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎం ఎస్ ఎం ఈ పెర్ఫార్మెన్స్ ్రా) ప్రోగ్రామ్ ఆధ్వర్యంలో, జేఎన్టీయూ గురజాడ విజయనగరం (. జె ఎన్ టు యు జి వి. ) ద్వారా అమలు చేయబడుతోందనీ.ఈ కార్యక్రమం ద్వారా ప్రాక్టికల్ శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం మరియు వ్యాపార దృష్టితో కూడిన అభ్యాసం అందించబడుతుందనీ. ఇది ఈ ప్రోగ్రాం కొరకు రఘు ఇంజనీరింగ్ కాలేజీ నుంచి మాత్రమే విద్యార్థులు ఎంపిక అయ్యారు. వీరికి ఇండస్ట్రీ నుంచి రిసోర్స్ పర్సన్ వచ్చి 20 రోజులు ట్రైనింగ్ జరుగుతుంది. దీని ద్వారాఉద్యోగ అవకాశాలను పెంచడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను అభివృద్ధి చేయడంలో సహాయపడుతుందనీ ఈ కార్యక్రమం ఈ నెల 9 నుండి రఘు ఇంజినీరింగ్ కళాశాల (స్వయంప్రతిపత్తి)



క్యాంపస్‌లో ప్రారంభమవుతుందనీ. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాలను మరియు వ్యాపార ఆలోచనలను అభివృద్ధి చేసుకుని స్కిల్ ఇండియా మేక్ ఇండియా మేడ్ ఇండియా అన్న కార్యక్రమానికి ఎంతో దోహదపడుతుందనీ రఘు ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ విజయ్ కుమార్ తెలియజేశారు ఇందులో భాగంగా ఇండస్ట్రీ తరఫునుంచి దినేష్ కుమార్ హీరావత్ పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు..

## ఆనందపురం గ్రామం 24 కాలనీలో సమస్యలు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దృష్టికి

**ఆనందపురం, ఫిబ్రవరి 9, మేజర్‌న్యూస్:** మండలంలో ఆనందపురం గ్రామంలో 24 కాలనిలో ఉన్నటువంటి సమస్యల పైన భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు గారిని ఆయన యొక్క నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను వివరించారు గత 20 సంవత్సరాలుగా ఆనందపురం గ్రామ పంచాయతీ 24 కాలనీలో సిసి రోడ్లు సైడ్ కాలువలు ప్రధానమైన సమస్యలాగా ఉన్నాయి దాంతోపాటు గతంలో 24 కాలనీ దగ్గర ఒక వాటర్ ట్యాంక్ కి అనుసంధానంగా ఒక బిల్డింగ్ నిర్మించారు ఇప్పుడు ఆ బిల్డింగ్ పురాతనైపోయి బిల్డింగ్ కూలిపోయే పరిస్థితి వచ్చింది ఆ కాలనీలో నివసిస్తున్న వంటి చిన్నపిల్లలు ఆడుకుంటూ ఆ బిల్డింగ్ లోపల వెళ్లడం జరుగుతుంది దానివల్ల ప్రమాదం ఎప్పుడైనా జరగొచ్చని అక్కడ ఉన్న కాలనీ వాసులు భయపడుతున్నారు ఆ భవనం కూల్చివేసి ఆ ప్లేస్ లో కమ్యూనిటీ బిల్డింగ్ ఏర్పాటు చెయ్యాలని కోరారు అదేవిధంగా ఆనందపురం గ్రామంలో గత రెండు సంవత్సరాలుగా చాలా మంది మహిళలు చిన్న వయసు లోనూ భర్తలను కోల్పోయి ఇద్దరు ముగ్గురు పిల్లలతో జీవిస్తు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు వాళ్లకి అంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరుఫున వితంతువ పెన్షన్ మంజూరు చేయాలని



మహిళలందరినీ ఆనందపురం గ్రామ జనసేన పార్టీ కుప్ప రామలక్ష్మి ఎమ్మెల్యే దృష్టికి వెళ్లారు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వెంటనే స్పందించి మీ యొక్క సమస్యలను తొరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుప్ప రామలక్ష్మి. విశాఖ జిల్లా జై యాత యువసేన సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ముడసల శ్రీను జనసేన పార్టీ కార్యకర్తలు కుప్ప అప్పారావు, చుక్క రాజు,కుప్ప ఆనంద్,మరియు మహిళలు పాల్గొన్నారు

## యుఎఫ్ఎస్ సర్వే పై ఎంపీడీవో క్షేత్రస్థాయి పర్యటన



**పద్మనాభం, ఫిబ్రవరి 09, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే రూపేష్ మరియు సచివాలయాల డిప్యూటీ ఎంపీడీవో ఆర్ కె నాయుడు సోమవారం మద్ది పంచాయతీ పరిధిలో యుఎఫ్ఎస్ సర్వేపై క్షేత్రస్థాయి పర్యటన చేశారు , పద్మనాభ మండలం మొత్తం యు ఎఫ్ ఎస్ సర్వే 17,072 కుటుంబాలు ఉండగా 8,992 పూర్తి చేసి ఉన్నారు. ఇంకా మిగిలిన 8080 పూర్తి చేయడానికి ఉన్నవి, యు ఎఫ్ ఎస్ సర్వేలో కృష్ణాపురం గ్రామ పంచాయితీ 100% పూర్తి చేయుటలో ముందస్తులో ఉంది , మిగిలిన గ్రామపంచాయతీలు ఈ సర్వేను త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా ఎంపీడీవో సూచించారు. ఈ యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు యు ఎఫ్ ఎస్ కార్డు ఇవ్వడం జరుగుతుంది. ఇకనుంచి ఈ కార్డు ద్వారానే అనగా ఒకే కార్డులో అన్ని రకముల పథకాలను అప్లై చేసుకునే అవకాశం ఉన్నది, ఏ ప్రభుత్వ పథకమైనా పొందడం జరుగుతుంది , కాబట్టి గ్రామ ప్రజలందరూ ఈ సర్వేను పూర్తి చేసుకోవాల్సిందిగా ఈ అవకాశాన్ని ప్రతి ఒకరు వినియోగించుకోవలసింది అని ఎంపీడీవో రూపేష్ తెలియజేశారు.

# చందనోత్సవానికి ఏర్పాట్లు పై ఈవో సమీక్ష

- లక్షలాది భక్తుల కోసం ముందస్తు ప్రణాళికలు
- దేవస్థానం అభివృద్ధి పనులపై ఉన్నత స్థాయి సమీక్ష
- సామాన్య భక్తులకు పెద్దపీట వేసే విధంగా సమీక్ష లో చర్చ..



**(సింహాచలం, మేజర్ న్యూస్)**

శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారి కొలువైన సింహాచలం దేవస్థానంలో ఏప్రిల్ 20న అత్యంత వైభవంగా నిర్వహించనున్న ప్రతిష్టాత్మక చందనోత్సవం ఏర్పాట్లకు అధికారులు సమరశంఖం పూరించారు. లక్షలాది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని లక్ష్యంగా పెట్టుకొని దేవస్థానం అభివృద్ధి పనులు, ఉత్సవ సన్నాహకాలపై విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఇంజనీరింగ్ అధికారులు, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షణ అధికారులు పాల్గొన్నారు. ముందుగా ఆలయ ప్రాంగణంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై ఇంజనీరింగ్ అధికారులతో ప్రత్యేకంగా చర్చించి, నిర్ణీత గడువులోగా నాణ్యతతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. చందనోత్సవానికి లక్షలాది భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో, దీర్ఘ క్యూ లైన్ల ఏర్పాటు, చలవ పందిళ్లు, తాత్కాలిక షెడ్ల నిర్మాణం, ఎండ--వాన నుంచి భక్తులకు రక్షణ కల్పించే ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. భక్తుల సౌకర్యాలే ప్రధాన లక్ష్యంగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. దర్శనానికి వచ్చే భక్తులకు తాగునీరు, ప్రసాదం పంపిణీ నిరంతరంగా జరగాలని, ఎక్కడా అంతరాయం కలగకుండా పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. పారిశుధ్యం, విద్యుదీకరణ, భద్రత, రవాణా నిర్వహణ అంశాలపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఉత్సవ కాలంలో అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేసి భక్తులకు సేవలందించాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షణ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది సహా ఇతర ఆలయ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రజల సమస్యల పై పరిష్కారం చూపండి

- పోలీసు పీజీఆర్ఎస్ కు 105 ఫిర్యాదులు
- ఫిర్యాదుదారుల సమస్యను శ్రద్ధగా ఆలకించిన సిపి..
- ప్రతి ఫిర్యాదును పరిష్కరించాలి..
- అధికారులకు స్పష్టమైన ఆదేశం

**(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)**

ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, వేగవంతంగా పరిష్కరించడమే లక్ష్యంగా నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నగర వాసుల్లో విశేష స్పందన వస్తుంది. ఈ పీజీఆర్ఎస్ వేదికలో నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి మొత్తం105 ఫిర్యాదులను స్వీకరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను వినిపించారు. భూ వివాదాలు,కుటుంబ తగాదాలు,మోసాలు, ఆన్‌లైన్ మోసాలు, బెదిరింపులు,ట్రాఫిక్ సమస్యలు,పాత కేసుల పురోగతిపై ఫిర్యాదులు వంటి అనేక అంశాలపై ప్రజలు తమ సమస్య ను వ్యక్తం చేశారు. ప్రతి ఫిర్యాదును సీపీ డా. శంఖబ్రతబాగ్చి వ్యక్తిగతంగా పరిశీలించి, ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడారు. సమస్యల స్వభావాన్ని తెలుసుకుని, సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేస్తూ,చట్టపరంగా వేగంగా పరిష్కారం చూపాలని సూచించారు. నిర్లక్ష్యం వహించినట్లయితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజల సమస్యలే పోలీస్ శాఖకు ప్రథమ ప్రాధాన్యం. పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, నేరుగా కమిషనర్ కార్యాలయంలోనే సమస్యలకు పరిష్కారం చూపడమే ఈ వేదిక లక్ష్యం అని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అనేక పాత కేసులు మళ్లీ పరిశీలనకు వచ్చాయని,నిజమైన బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజలు--పోలీసుల మధ్య నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. కార్యక్రమంలో డీసీపీ,ఏడీసీపీలు,ఏసీపీలు, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొని, ఫిర్యాదుల పరిష్కారంపై వెంటనే చర్యలు చేపట్టడానికి సంబత స్టేషన్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.



# తక్షణ స్పందనతో బాధితుడు కు న్యాయం

## - పోలీస్ కమిషనర్‌కు శ్రీకాకుళం వాసి కృతజ్ఞతలు



**ఎంవీపీ, ఫిబ్రవరి 09, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లాకు చెందిన కొమారపు సుందరి నారాయణ అనే వ్యక్తి తన వ్యక్తిగత పనుల నిమిత్తం శ్రీకాకుళం నుంచి విశాఖపట్నానికి ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో ఇసుకతోట సిగ్నల్ పాయింట్ వద్ద అనుకోని ఘటన ఎదురైంది. బస్సు ఆగిన సమయంలో నలుగురు హిజ్రాలు బస్సులోకి ఎక్కి ఆయనను డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయన వద్ద ఉన్న రూ. 10/- ఇచ్చినప్పటికీ,బలవంతంగా మరో రూ. 1,500/- తీసుకుని తిరిగి ఇస్తామని చెప్పి బస్సు దిగి వెళ్లిపోవడంతో బాధితుడు తీవ్ర ఆందోళనకు గుర య్యాడు. ఈ ఘటనను గమనించిన అక్కడి వ్యక్తి సూచన మేరకు, బాధితుడు వెంటనే సిపి డా. శంఖబ్రత బాగ్చి ఈ విషయాన్ని తెలియజేశారు. కమిషనర్ ఆదేశాల మేరకు ఎంవీపీ క్రైమ్ పోలీసులు తక్షణమే స్పందించి విచారణ చేపట్టారు. ఘటనకు పాల్పడిన హిజ్రాలను గుర్తించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించి, వారి వద్ద నుంచి రూ. 1,500/- నగదును స్వాధీనం చేసుకుని బాధితుడికి తిరిగి అప్పగించారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి న్యాయం అందించిన వైజాగ్ పోలీస్ అధికారులకు, ముఖ్యంగా పోలీస్ కమిషనర్ డా. శంఖ బ్రత బాగ్చి గారికి బాధితుడు హృదయపూర్వక కృతజ్ఞ తలు తెలిపారు. ఈ ఘటన మరోసారి విశాఖ నగర పోలీసుల ప్రజా సేవా నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది.

# భార్య వేధింపుల కేసులో భర్త అరెస్ట్

- మల్కాపురం పోలీసుల కేసు నమోదు,నిందితుడు అరెస్టు..

**(పెద గంట్యాడ : మేజర్ న్యూస్)**



విశాఖ మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఒక విషాద ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేశారు. గుల్లాపాలెం, శ్రీహరిపురం ప్రాంతానికి చెందిన వేములపూడి జయ (29) అనే మహిళ మృతి చెందినట్లు సోమవారం అర్ధరాత్రి సుమారు 1.30 గంటలకు మల్కాపురం పోలీసులకు సమాచారం అందింది. మృతురాలు తన భర్త పట్టాలతో కలిసి నివాసం ఉంటున్నట్లు సీఐ గోలాగని అప్పారావు తెలిపారు. ప్రాథమిక విచారణలో మృతురాలి భర్త వృత్తిరీత్యా పెయింటర్‌గా పని చేస్తూ మద్యానికి అలవాటుపడి, తరచూ మద్యం మత్తులో ఇంటికి వచ్చి భార్యపై అనుమానాలు వ్యక్తం చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నట్లు వెల్లడైంది. ఈ నేపథ్యంలో ఇంట్లో స్వల్ప వాగ్వాదం చోటు చేసుకున్నట్లు సమాచారం. అనంతరం ఆమె మృతి చెందినట్లు గుర్తించారు. ఈ ఘటనపై మృతురాలి తండ్రి కనకరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, మల్కాపురం పోలీసులు మృతురాలి భర్త పట్టాలుపై కేసు నమోదు చేశారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. మృతురాలికి ఐదేళ్ల కుమార్తె, మూడేళ్ల కుమారుడు ఉన్నారని తెలిపారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు మల్కాపురం పోలీసులు తెలిపారు.

